సాహితీ గత సంచికల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
PUBLISHED FROM KURNOOL, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 259, పేజీలు : 10+4 వెల : 6.50


**శివకాశిలో భారీ పేలుళ్లు: 10 మంది మృత్యువాత**

**హిజ్బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులు**

5లో



మంగళవారం న్యూఢిల్లీలో జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రాష్ట్రపతి ముర్ము నుంచి అందుకుంటున్న అల్లు అర్జున్, దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకుంటున్న వహీదా రెహ్మాన్

# సినీ శిఖరంపై అర్జున్, వహీదా

జాతీయ ఉత్తనటుడు పురస్కారం అందుకున్న అల్లు అర్జున్
దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారగ్రహీత వహీదా రెహ్మాన్
పలువురు నటీనటులకు జాతీయ చలనచిత్ర పురస్కారాలు అందించిన రాష్ట్రపతి ముర్ము
ఆర్ఆర్ఆర్ చిత్రానికి స్పెషల్ అవార్డు స్వీకరించిన రాజమౌళి
ఉత్తమనటిగా అలియాభట్, ఉత్తమ గేయరచయితగా చంద్రబోస్

**హైదరాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** 69వ జాతీయ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం మంగళవారం అట్టహాసంగా జరిగింది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా సాగిన ఈ వేడుకలలో వివిధ కేటగిరీలలో అవార్డులు పొందిన నటీనటులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్త >>2

# ఆరోగ్యాంధ్ర టార్గెట్

అందుకే 'జగనన్న ఆరోగ్య సురక్ష' అమలు
ఆరోగ్యశ్రీ కింద ప్రతిదీర్ఘకాలిక రోగికి వైద్యం
ఇప్పటిదాకా 6867 'సురక్ష' హెల్త్‌క్యాంప్‌లు
అసాధారణమైన 53 ల్యాబ్ పరీక్షలు: సిఎం జగన్



**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత విజయవంతంగా జరుగుతుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎట్టి పరిస్థితిల్లో ప్రతి దీర్ఘకాలిక రోగికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష శిబిరాలపై సీఎం జగన్ అధికారులతో సమీక్షను నిర్వహించారు. శిబిరాల నిర్వహణ ఎంతమంది వైద్యసేవలు అందాయనే అంశంపై సీఎం జగన్ అప్డేట్ సమాచారం తీసుకున్నారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్యశిబిరాలను విజయ వంతంగా నిర్వహిస్తున్నామన్నారు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, వైద్యసిబ్బంది ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకు వైద్యపరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి 7 కీలక వైద్య పరీక్షలు చేసి అనారోగ్య సమస్య లుంటే వైద్యసహాయానికి సూచనలు ఇస్తున్నారన్నారు. గతనెల 30వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారని వివరించారు. ఇప్పటివరకు నిర్వహించిన మొత్తం శిబిరాలు 6867 అన్నారు. మొత్తం 30లక్షల వరకు ఈ శిబిరాలకు వైద్యపరీక్షలు నిమిత్తం హాజరైనట్లు తెలిపారు. ఉచితంగా వైద్యులను సంప్రదించిన వారు 27లక్షల మందికిపైగా ఉన్నారన్నారు. ఇంటి వద్దకే ఆరోగ్య కార్యకర్తలు వెళ్ళి 5.83కోట్లమందికి రాపిడ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నవారు 3.46 కోట్లుపైగా ఉన్నారని తెలిపారు. సురక్ష శిరాలు అధునాతన ల్యాబ్ పరీక్షలు, ఉచిత మందులతో ఆరోగ్య రక్షణను పునర్నిర్వచించాయి. ఒక విప్లవాత్మకమైన ఆంధ్రప్రదేశ్ యొక్క జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో అసాధారణమైన ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య సంరక్షణలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పాయి. అన్నీ ఉచితంగా అందించబడ్డాయి. ఈ సమగ్ర విధానం కమ్యూనిటీలకు అధికారం ఇవ్వడం జరిగిందన్నారు. ఆరోగ్య సంరక్షణ యాక్సెస్‌లో విప్లవాత్మక మార్పులు చేయడం మరియు ఆరోగ్య సంరక్షణ సేవల కోసం ఒక నమూనాను ఏర్పాటు చేయడం. కోవిడ్-19 మహమ్మారి నీడల నుండి ప్రపంచం బయటపడుతోంది. ప్రాథమిక మరియు ద్వితీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడానికి ప్రపంచ విధాన రూపకర్తలను ప్రేరేపిస్తుంది. విపత్తు వ్యాధులను ముందుగానే గుర్తించడం మరియు వాటి మూలంలో నియంత్రించడంపై ఇప్పుడు దృష్టి సారిస్తోంది. ఈ ప్రయత్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యక్తులను పరీక్షించడానికి మరియు వారి ఆరోగ్య రికార్డులను నిర్వహించడానికి ఒక వినూత్న లక్ష్య వ్యూహాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి ఒక్కరికి సకాలంలో మరియు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే లక్ష్యం. సురక్ష క్యాంపైన్ కింద వ్యాధి స్క్రీనింగ్ నుండి చికిత్స వరకు ఆరోగ్య సంరక్షన కోసం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర బాధ్యత తీసుకుంటోంది. ప్రతి ఇంటికి >>2

## 'కోడికత్తి' కేసు విచారణపై
# 8వారాలు 'స్టే'

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సమయంలో ఆయనపై విశాఖ విమానాశ్రయంలో ఒక యువకుడు కోడి కత్తితో హత్నాయత్నం చేసాడు. విశాఖ ఎన్ఐఏ కోర్టు పరిధిలో విచారణలో ఉన్న ఈ కేసులో మంగళవారం ఏపీ హైకోర్టు కీలకాదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణపై స్టే విధించింది. విచారణను ఎనిమిది వారాల పాటు నిలిపివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసును విజయవాడ ఎన్ఐఏ కోర్టు పరిధి నుంచి విశాఖకు మార్పు చేసారు. ఈకేసులో ఎటువంటి రాజకీయ కుట్రకోణం లేదని ఎన్ఐఏ విచారణ నివేదికను కోర్టు అందజేసింది. ఈ కేసులో లోతైన విచారణ జరపాలన్న పిటిషన్‌ను సీఎం జగన్ విజయవాడ ఎన్ఐఏ కోర్టు పిటిషన్‌ను దాఖలు చేసారు. ఎన్ఐఏ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది, ఈ అంశాన్ని ఉటంకిస్తూ సీఎం జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు, తనపై హత్యాయత్న ఘటనపై లోతైన విచారణ జరపాలని కోరారు, విశాఖ విమానాశ్రయంలో తనపై కోడికత్తితో దాడి ఘటన కేసులో లోతైన దర్యాప్తు కోసం చేసిన అభ్యర్ధనను ఎన్ఐఏ కోర్టు తిరస్కరించడాన్ని సీఎం జగన్ తన పిటిషన్‌లో కీలకంగా ప్రస్తావించారు. కోడికత్తితో తనపై జరిగిన దాడిలో కుట్రకోణం ఉందని, లోతైన దర్యాప్తు జరపాలని విజయవాడలోని ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ వేసారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఎన్ఐఏ అభియోగపత్రం దాఖలు >>2



## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై
# 'సుప్రీం' తీర్పు రిజర్వు

ఎపి ప్రభుత్వం తరపున ముకుల్ రోహాత్గీ, బాబు తరపున హారీష్ సాల్వే సుదీర్ఘ వాదనలు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసును కొట్టివేయాలంటూ ఏపీ విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం,త్రివేదలతో కూడిన ధర్మాసనం ఎదుట చంద్రబాబు,సీఐడీ తరపు న్యాయవాదుల వాదనలు ముగిసాయి. ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ, చంద్రబాబు తరపున హరీష సాల్వే వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వర్చువల్‌గా వాదనలు విన్పిస్తూ చట్టసవరణను ముందు నుంచి వర్తింపచేసే అంశంపై పలు తీర్పులను ఉటంకించారు. 2019 నాటి శాంతి కండెక్టర్స్ కేసు,1964 నాటి రతన్‌లాల్ కేసును ప్రస్తావించారు. ఎన్నికల ముందు రాజకీయ కక్షసాధింపులకు అవకాశం ఉంటుంది. రాజకీయ కక్షసాధింపులను నిరోధించేందుకు 17ఏ ఉంది. ఈ సెక్షన్ లేకపోతే రాజకీయంగా వేధించే అవకాశం ఉంటుంది. ఆధారాల సేకరణ కూడా సరైన పద్ధతిలో జరుగుతుందన్న నమ్మకం లేదన్నారు. రిమాండ్ రిపోర్టు, కౌంటరు అఫిడవిట్లు మొత్తం ఆరోపణలతో నిండి ఉన్నాయి. విపక్ష నేతలను విచారించడం తమ హక్కుగా ప్రభుత్వ భావిస్తోందన్నారు. కోర్టు సెలవుల దృష్ట్యా చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. సీఐడీ తరపు న్యాయవాది రోహత్గి వాదిస్తూ అవినీతి నిరోధక చట్టం కిందకేసులు పెట్టినప్పుడు ఐపీసీ సెక్షన్ ప్రకారం కూడా విచారించే అధికారం ప్రత్యేక కోర్టులకు ఉంటుందన్నారు. అవినీతి కేసులనువిచారించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసారు. అవినీతి నిరోధం కోసం ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు, అందుకే ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసారు. న్యాయ పరిధికి సంబంధించి వివాదం లేదు, ప్రత్యేక కోర్టుకు సంపూర్ణ న్యాయపరిధి ఉందన్నారు. రూ.100ల కోట్లు అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నప్పుడు సెక్షన్ 422 సీఆర్పీసీ కింద ఏలా కేసు క్వాష్ చేయగలమని వాదించారు, ఇరువైపుల వాదనలు విన్న తరువాత ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేస్తున్నట్లు వెల్లడించింది.

**ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబును విచారణ జరిగే వరకు అరెస్ట్ చేయకండి:** ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈకేసును శుక్రవారానికి వాయిదా >>2

**బెయిలు పిటిషన్‌పై హైకోర్టు విచారణ 19కి వాయిదా** 2లో

# 160..దాటి ముందుకు

2024లో మరింతగా పెరగనున్న వైఎస్సార్సీ మెజారిటీ: విజయసాయి

**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** సాంకేతికంగా విడిపోయాక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకు రెండోఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎపిలో వైకాపా మెజారిటీ ఇంకా ఎంత పెరుగుతుందనే అంశంపైనే అందరి దృష్టి ఉందని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలతో విశ్లేషణాత్మక కథనం అందించారు. తెలుగు ప్రాంతం సాంకేతికంగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణగా 2014 జూన్ 2న విడిపోయాక రెండుచోట్లా శాసనసభ ఎన్నికలు 6నెలల తేడాతో నిర్వహించటం ఐదేళ్ల క్రితం మొదలైందన్నారు. తెలంగాణ అసెంబ్లీకి రెండోఎన్నికలు దాని పదవీకాలం ముగియటానికి ఆరు నెలలు ముందు 2018 డిసెంబర్ 7న జరిగాయన్నారు.. పాలకమైన తెలంగాణ రాష్ట్ర సమితి బలం మొత్తం 119 అసెంబ్లీ సీట్లలో 63నుంచి 88 స్థానాలకు పెరిగిందన్నారు. ఓట్ల శాతాన్ని కూడా ఈ ఎన్నికల్లో 46.9శాతంకు పెంచుకోగలిగిందన్నారు. ఆరు నెలల తర్వాత 17వ లోక్‌సభ ఎన్నికలోపాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో ప్రజలు వినూత్న, చరిత్రాత్మక తీర్పు ఇచ్చారన్నారు. 2019 ఏప్రిల్ మే మాసాల్లో జరిగిన ఈ ఎన్నికల్లో ఎపిలో నాటి పాలకపక్షాన్ని తొలగించి, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మునుపెన్నడూ కనీవినీ ఎరుగని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారన్నారు. మొత్తం 175 సీట్లకుగానూ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఈ పార్టీకి 151 సీట్లలో విజయాన్ని



అందించారన్నారు. పాలక టిడిపికి కేవలం 23 సీట్లే ఇచ్చి అసెంబ్లీలో,రాష్ట్రంలో ఓమూలన కూర్చోబెట్టరన్నారు. ఐదేళ్ల అడ్డగోలు పరిపాలనకు తెలుగుదేశం చెల్లించిన మూల్యం ఇది అని పేర్కొన్నారు. నూతన రాజధాని అమరావతి పేరుతో , ఇంకా ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ వంటి పేర్లతో చేసిన కుంభకోణాలపై ఆంధ్రా ప్రజలు ఇలా స్పందించారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పనెండేళ్ల ఉద్యమాల ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రసమితి తన నాలుగున్నరేళ్ల పాలన తర్వాత జరిపించిన 2018 డిసెంబర్ ఎన్నికల్లో తన బలాన్ని 26 సీట్లు పెంచుకుని మరో ఐదు సంవత్సరాలు అధికారంలో ఉందన్నారు.. 2022 అక్టోబర్‌లో భారత రాష్ట్ర సమితిగా (బిఆర్ఎస్) మారిన టిఆర్ఎస్ ఇపుడు మూడోసారి తనకు పరిపాలించే అవకాశం ఇవ్వాలని జనం ముందుకు వెళుతోందన్నారు. తొమ్మిదిన్నరేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్, మరో జాతీయ పార్టీ భాజపా తెలంగాణ ఎన్నికల్లో పాలన ప్రాంతీయపక్షంతో పోటీపడుతున్నాయన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలోని పార్టీకి మూడోసారి పరిపాలించే అవకాశం ఇవ్వాలా? అనేది తెలంగాణ ఓటర్ల ముందున్న ప్రశ్న అని విజయసాయిరెడ్డి విశ్లేషించారు.

**వైకాపా సీటు 151 నుంచి ఎంతవరకు పెరుగాయనేదే ప్రశ్న:** వైఎస్సార్ కా ంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రగతికోసం ప్రజా సంక్షేమంపై అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి దృష్టిపెట్టిందన్నారు. వృద్ధాప్య పెన్షన్లను దశలవారీగా పెంచుతూ పోయే ఫైలుపైనే కొత్త సిఎం జగన్ 2019 మే 30న లక్షలాది మంది ప్రజానీకం ముందు సంతకం చేశారని పేర్కొన్నారు. నవరత్నాలు పేరుతో ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన అన్ని హామీలను నెరవేర్చే >>2



## యశ్వంతపూర్-బీదర్ మధ్య
# కొత్త ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల మీదుగా, (కొత్తగా నిర్మించిన గుల్బర్గా-బీదర్ రైలు మార్గం మీదుగా) యశ్వంతపూర్- బీదర్-యశ్వంతపూర్‌ల మధ్య కొత్తగా రైలు సర్వీసులను నిర్వహించేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16577 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి శనివారంరాత్రి 11:15 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, ధర్మవరం తెల్లవారు జామున 3:55/4:00 వాడి ఉదయం 12:25/30, గుల్బర్గా 11:10/15, బీదర్‌కు ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బీదర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 16578 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి, గుల్బర్గా సాయంత్రం 5:00/05, వాడి 05:50/55, ధర్మవరం అర్థరాత్రి 12:05/10, యశ్వంతపూర్‌కు సోమవారం తెల్లవారుజామున 4:00 గంటలకు చేరుకుంటుంది. అత్యాధునిక జర్మనీ యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో ప్రారంభం కానున్న ఈ రైళ్ల మార్గ మధ్యంలో యలహంక, గౌరీబిదనూరు, హిందూపురం, అనంతపురం,గుం >>2

## సిఎం జగన్ ఆస్తుల కేసు
# విచారణ డిసెంబర్ 11కు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుకు సంబంధించి ఈడీ(ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్) అస్తుల అటాచ్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. విచారణలో భాగంగా న్యాయస్థానం పలు కీలకఅంశాలపై విచారణ జరిపింది. అందులో మొదటగా వాన్‌పిక్ కేసులో జగన్, నిమ్మగడ్డ ప్రసాద్ తదితరుల ఆస్తుల అటాచ్ ఉత్తర్వులను సవరిస్తూ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై అప్పీళ్లపై విచారణ జరిగింది. అనంతరం ఈడీతోపాటు నిమ్మగడ్డ ప్రసాద్ కంపెనీలు వేసిన అప్పీళ్లపై హైకోర్టు విచారణ జరిపింది. ఈ క్రమంలో వాన్‌పిక్ కేసులో ఆస్తి జప్తుపై సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉందని, నవంబర్ 6న సుప్రీంకోర్టులో ఇదే కేసుపై విచారణ ఉందని తెలంగాణ హైకోర్టుకు న్యాయవాదులు తెలిపారు. దీంతో వాన్‌పిక్ కేసులో ఆస్తుల జప్తుపై విచారణను హైకోర్టు డిసెంబర్ 11కు వాయిదా వేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఈలోగా సుప్రీం కోర్టులో తేలితే మెన్షన్ చేయాలని న్యాయ వాదులపై హైకోర్టు సూచించింది. మరోవైపు జగన్‌పై సిబిఐ, ఈడీ కేసుల విచారణ వెంటనే చేపట్టేలా సిబిఐకోర్టును ఆదేశించాలని కోరుతూ హరిరామ జోగయ్య ఇటీవలదాఖలు చేసిన ప్రజాప్రయోజన పిటీషన్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టుకీలకఆదేశాలు జారీ చేసింది. ఏపీ సిఎం జగన్ అక్రమాస్తుల కేసులను అసెంబ్లీ ఎన్నికల్లోగా తేల్చాలన్నపిటీషన్‌నుసవరించి మరిన్ని వివరాలతో మళ్లీ దాఖలుచేయాలని మాజీ ఎంపీ చేగొండి హరిరామజోగయ్యకు హైకోర్టు ఆదేశించింది. పిటీషన్‌లో అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తే పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది.

# 'ములాఖత్‌ల కుదింపు అక్రమం'



మంగళవారం జైళ్లశాఖ డిఐజి రవి కిరణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

జైళ్లశాఖ డిఐజికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టిడిపి నేతల వినతిపత్రం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబర్ 17, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి ఇచ్చే లీగల్ ములాఖత్‌లను కుదించడంపై టిడిపి నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చంద్రబాబు తన కేసుల్లో సరైనవిధంగా న్యాయ పోరాటం చేయకుండా చూడటం కోసమే ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి లీగల్ ములాఖత్‌పై ఆంక్షలు పెట్టింద >>2

## సంక్షుభిత ఇజ్రాయెల్‌కు
# నేడు బైడెన్

**వాషింగ్టన్, అక్టోబరు 17:** హమాస్ దాడులతో దద్దరిల్లిన ఇజ్రాయెల్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పర్యటించనున్నారు. బుధవారం ఆయన ఆ దేశ పర్యటనకు వెళ్లనున్నట్లు శ్వేతసౌధం ప్రకటించింది. అనంతరం ఆయన జోర్డాన్‌కూ వెళ్లనున్నట్లు తెలిపింది. అక్కడ ఈజిప్ట్, పాలస్తీనా, జోర్డాన్ దేశాధినేతలతో సమావేశం కానున్నట్లు తెలిపింది. హమాస్ క్రూరమైన తీవ్రవాద దాడిని ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్‌కు తన బలమైన మద్దతును ప్రదర్శించడమే బైడెన్ పర్యటన ప్రధాన ఉద్దేశమని శ్వేతసౌధం అధికారిక ప్రకటనలో పేర్కొంది. అలాగే తదుపరి చేపట్టాల్సిన చర్యలపైనా ఇజ్రాయెల్‌తో చర్చించనున్నట్లు వెల్లడించింది. అక్కడి నుంచి అధ్యక్షుడు జోర్డాన్ రాజధాని అమ్మన్‌కు వెళతారనితెలిపింది. అక్కడ జోర్డాన్ రాజు అబ్దుల్లా, ఈజిప్ట్ అధ్య క్షుడు అబ్దెల్‌ఫతే అల్-సిసీ, పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో సమావేశమవుతారని వెల్లడించింది. పాలస్తీనా ప్రజల గౌరవం, స్వీయనిర్ణయాధికారాన్ని హమాస్ ప్రతిబింబించదని బైడెన్ ఈ భేటీలో పునరుద్ఘాటించనున్నట్లు తెలిపింది. అలాగే గాజాలోని మానవతా సంక్షోభ నివారణ



గురించీ చర్చిస్తారని పేర్కొంది. అంతకుముందు బైడెన్ ఈజిప్ట్ అధ్యక్షుడితో పాటు ఇరాక్ ప్రధాని మహమ్మద్ శియా అల్-సుడానీతో ఫోన్‌లో మాట్లాడారు. హమాస్ దాడి తర్వాత ఆ ప్రాంతంలో పరిస్థితులపై ఆరా తీశారు. పరిస్థితులు మరింత దిగజారకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయా దేశాధినేతలు వెల్లడించారు. గాజాలో మానవతా సంక్షోభం,దాని నివారణకు ఐక్యరాజ్యసమితి సమన్వయంతో చేపడుతున్న చర్యలపైనా చర్చించారు. మరోవైపు హమాస్ మిలిటెంట్లకు అండగా నిలు స్తున్న ఇరాన్‌కు మాత్రం బైడెన్ పర్యటన తీవ్ర ఆగ్రహం తెప్పించే అంశంగా మారింది. మరోవైపు గాజాలో బందీలను విడిచిపెట్టాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ హమాస్‌కు విజ్ఞప్తి చేశారు.

**8 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు** 2లో



ఎంపి విజయసాయిరెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌తో భేటీ దృశ్యం

# సినీ శిఖరంపై అర్జున్, వహీదా

≫మ నటుడిగా ఎంపికైన అల్లు అర్జున్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. పుష్ప సినిమాకు గాను ఆయన ఈ అవార్డును స్వీకరించారు. తెలుగు సినీ చరిత్రలో ఈ పురస్కారం దక్కించుకున్న తొలి తెలుగు నటుడిగా చరిత్ర సృష్టించారు. అలాగే, ఉప్పెన చిత్రానికి గాను బుచ్చిబాబు, ఉత్తమ సంగీత దర్శకుడుగా పుష్ప సినిమాకు గాను దేవిశ్రీ ప్రసాద్, జీటీఎం విభాగంలో ఆర్ఆర్ఆర్ సినిమాకు గాను నేపథ్య సంగీతానికి కీరవాణి, ఉత్తమ కొరియోగ్రఫీకి ప్రేమ్ రక్షిత్, ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్‌కి ఆర్ఆర్ఆర్ సినిమాకు గాను శ్రీనివాస్ మోహన్, ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్‌గా ఆర్ఆర్ఆర్ సినిమాకు గాను కాలభైరవ, స్టంట్ కొరియోగ్రఫీకి కింగ్ సోలమన్ అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా బెస్ట్ పాపులర్ సినిమా కేటగిరీలో ఎంపికైన ఆర్ఆర్ఆర్ సినిమాకు గాను రాజమౌళి స్పెషల్ అవార్డును అందుకున్నారు. అలాగే, కొండపొలం పాటకు ఉత్తమ గేయ రచయితగా చంద్రబోస్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఉత్తమ విమర్శకుడిగా ఎంపికైన తెలుగు సాహితీవేత్త పురుషోత్తమాచార్యులు కూడా ఇదే వేదికగా అవార్డు అందుకున్నారు. ఇక ఉత్తమ నటి కేటగిరీలో గంగూభాయి సినిమాకు ఆలియా భట్, మిమీ సినిమాకు కృతి సనన్ సంయుక్తంగా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ సహాయ నటి విభాగంలో ద కశ్మీర్ ఫైల్స్ సినిమాకు పల్లవి జోషి, ఉత్తమ సహాయ నటుడిగా మిమి సినిమాకు పంకజ్ త్రిపాఠి, ఉత్తమ దర్శకుడు విభాగంలో గోదావరి సినిమాకు నిఖిల్ మహాజన్ అవార్డులు అందుకున్నారు. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా రాకెట్రీ, దనంభీ, ఉత్తమ పిల్లల చిత్రంగా గాంధీ అండ్ కో, ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్‌గా గంగూబాయి కతియావాడి సినిమాకు గాను ప్రీతిశీల్ సింగ్ డిసౌజా అవార్డులు అందుకున్నారు. అలాగే, బెస్ట్ ఫీమేల్ ప్లేబ్యాక్ సింగర్ విభాగంలో ఇరవిన్ నిహాల్ సినిమాకు గాను శ్రేయా ఘోషల్, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ కేటగిరీలో వీరా కపూర్, ఉత్తమ ఎడిటింగ్ విభాగంలో సంజయ్ లీలా భన్సాలీ అవార్డులు అందుకున్నారు. కాగా, జాతీయ ఉత్తమ నటీనటుల అవార్డును రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అందుకోవడం తనకెంతో గర్వంగా ఉందని అవార్డును స్వీకరించిన అనంతరం అల్లు అర్జున్ పేర్కొన్నారు. అలాగే, జాతీయ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం వేదికగా దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును సీనియర్ నటి వహీదా రెహమాన్ అందుకున్నారు. స్టాండింగ్ ఒవేషన్ నడుమ ఆమెకు రాష్ట్రపతి ఈఅవార్డును అందజేశారు. దీంతో వహీదా భావోద్వేగానికి గురయ్యారు.

# 'కోడికత్తి' కేసు విచారణపై 8వారాలు 'స్టే'

≫చేసిందని పిటిషన్‌లో జగన్ పేర్కొన్నారు. నిందితుడు శ్రీనివాసరావుకు నేర చరిత్ర ఉన్నా ఆ విషయాన్ని పట్టించుకోకుండా క్యాంటిన్ నిర్వాహకుడు విధుల్లోకి తీసుకున్నారన్నారు. కుట్ర కోణం తేల్చేందుకు మరింత లోతైన విచారణజరపాలని కోరారు. ఎన్ఐఏకోర్టు జూలై 25న ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ఆయన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను చేపట్టిందిఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఎన్ఐఏకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణను ఆరువారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

# ఆరోగ్యాంధ్ర టార్గెట్

≫నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం, ప్రతి గ్రామంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. అవసరమైన సంప్రదింపులు మరియు మందులను సంతృప్త ప్రాతిపదికన అందచేస్తారు. కుటుంబ వైద్యులు ఈ మిషన్‌కు కేంద్రంగా ఉన్నారు. వారు గ్రామాన్ని మ్యాప్ చేస్తారు. ప్రజలకు మార్గనిర్దేశం చేసే బాధ్యతను తీసుకుంటారు మరియు శిబిరాల్లో అవసరమైన చికిత్సలను అందిస్తారు. రోగులు ఆరోగ్యవంతమైన స్థితికి చేరుకునే వరకు పౌష్టికాహార సప్లిమెంట్లను అందించే గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులపై ప్రత్యేక దృష్టి సారించి, కాలానుగుణ తనిఖీలు మరియు మందుల సదుపాయం ద్వారా వారు నిరంతర సహాయాన్ని అందిస్తారు. జెఎఎస్ క్యాంపుల్లో ఉచిత క్యాంపుల్లో ఉచిత సేవలు 53 రకాల పరీక్షలు సంప్రదింపులు మరియు 172 మందులు ఆరోగ్య సురక్ష శిబిరాల వద్ద హాజరైనవారు అనేక ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను పొందవచ్చునన్నారు. శిబిరానికి హాజరయ్యే వరు ఏడు ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలతో సహా స్పాట్ హెల్త్ సర్వేలకు లోనవుతారు. ప్రజలకు సమగ్ర ఆరోగ్య ప్రొఫైల్‌ను కలిగి ఉన్నప్రింటెడ్ కేస్ షీట్లను అందుకుంటారు. భవిష్యత్తు ఆరోగ్య సంరక్షణ ప్రణాళికకు పునాదిగా ఉపయోగపడుతుంది. రినల్ ఫంక్షన్ టెస్ట్‌లు, లివర్ ఫంక్షన్ టెస్ట్‌లు, లిపిడ్ ప్రొఫైల్‌లు మరియు సీరం ఎలక్ట్రోలైట్ మూల్యాంకనాలు వంటి క్లిష్టమైన మదింపులను కలిగివున్న విశేషమైన 53రకాల ల్యాబ్ పరీక్షలు ప్రత్యేకమైన లక్షణం. సేకరించిన నమూనాలు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ద్వారా ఖచ్చితమైన ఫాలోఅప్ కోసం సహాయక నర్స్ మిడ్‌వైఫ్‌తో భాగస్వామ్యం చేయబడతాయి. ఇంకా శిబిరాలు దృశ్య ఆరోగ్యాన్ని అంచనా వేయ. ఈ జీవితాన్ని మార్చే విధానాలను ఉచితంగా అందుకుంటారు. ప్రజా ఆరోగ్యవైద్యరంగంలో అనేక మౌలిక సంస్కరణలు చేపట్టామన్నారు. ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేసిన పరిస్థితుల్లో తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీలో పలు మార్పులు తెచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు. పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఒక అడుగు ముందుకు వేసి, దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్లకు వెళ్లిన రోగులకు రూ.ఐదువేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో విలేజ్/వార్డు క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఈ క్లినిక్కుల్లో నిరంతరం వైద్యసేవలు అందుబాటులో వుంటాయన్నారు. 24గంటల పాటు ఇక్కడ ఒక ఎఎన్ఎం అందుబాటులో ఉంటారన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల పర్యవేక్షణలో ఉండే ఈ క్లినిక్‌లో 56రకాల మందులు అందుబాటులో ఉండేవిధంగా కాకుండా, ఇవి రిఫరల్ ఆస్పత్రులుగాను వ్యవహరిస్తాయన్నారు. రాష్ట్రంలో టెలిమెడిసిన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. దీని ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే మందులు అందుబాటులోకి వస్తాయన్నారు. చిన్న మిస్డ్‌కాల్ టెలిమెడిసిన్ సెంటరు నెంబరు 14410కి ఇస్తే చాలు తిరిగి అక్కడ వైద్యబృందం ఫోన్ చేసి అవసరమైన వైద్య సలహాలు ఇస్తారన్నారు. 24గంటల లోపుగా అవసరమైన మందులను అందజేస్తారన్నారు.

# 160..దాటి ముందుకు

≫పనిని రాష్ట్ర సర్కారు కృతనిశ్చయంతో మొదలుపెట్టిం దన్నారు. పేద, దిగువ మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి రూపొందించిన అనేక నగదు బదిలీ పథకాలను వైకాపా ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా పకడ్బందీగా అమలు చేస్తోందని తెలిపారు. మతం, కులం, పార్టీ బేధం లేకుండా ఆంధ్రా ప్రజలంతా రాష్ట్ర సర్కారు పనితీరుపై పూర్తి సంతృప్తితో ఉన్నారన్నారు. ప్రధాన ప్రతిపక్షం టిడిపి మాత్రం తన అనుకూల మీడియా సాయంతో పాలక పక్షంపై దుష్ప్రచారం చేసే కార్యక్రమాన్ని 2019 వేసవి నుంచి నిరాటంకంగా కొనసాగిస్తోందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ చివరల్లో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ అవినీతి కుంభకోణంలో తెలుగు దేశం అగ్రనేత చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పటి నుంచి ఓ పక్క కోర్టుల్లో న్యాయవిచారణ ప్రక్రియ కొనసాగుతోం దన్నారు. మరో పక్క టిడిపి నేతలు చంద్రబాబు కుటుంబ సభ్యులు అబద్ధాలు, అర్ధసత్యాలతో చంద్రబాబు అరెస్టు అన్యాయమంటూ.. గావుకేకలు పెడుతూ, రోడ్లెక్కుతున్నారని పేర్కొన్నారు. ఏపిలో జనం నుంచి తమ నాయకుడి అరెస్టుపై సానుభూతి వర్షం కురవకపోవటంతో టిడిపి కొత్త వ్యూహానికి తెర తీసిందన్నారు.



మంగళవారం మిజోరం పర్యటనలో రాహుల్‌గాంధీ ఓ బైక్‌పై ఎక్కి ప్రయాణించిన దృశ్యం

# 'సుప్రీం' తీర్పు రిజర్వు

≫వేసింది. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న చంద్రబాబును విచారణ జరిగే వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది, గతంలో చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. తాజా ఈ కేసు వాయిదా పడేసందున చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని ఆయన తరుపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనాన్ని అభ్యర్థించారు. అందుకు అంగీకరించిన సుప్రీం కోర్టు చంద్రబాబు అభ్యర్థనను అంగీకరించాలని సీఐడీకి సూచించింది.

# బెయిలు పిటిషన్‌పై హైకోర్టు విచారణ 19కి వాయిదా

**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ఈ నెల19 గురువారానికి వాయిదా వేసింది. ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొద్దని సీఐడీ తరపు న్యాయవాదులు మంగళవారం విచారణ సందర్భంలో వాదించారు. అయితే నేటి విచారణ సందర్భంలో చంద్రబాబు తరపు న్యాయవాదులు రాజమండ్రి కేంద్ర కారాగారం రిమాండ్‌లో అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఆయనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. అయితే చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆరోగ్య బులిటెన్ విడుదలవుతుందని తెలిపారు. ఆయనకు చల్లని వాతావరణం ఉండాలంటే ఆ దిశలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అంశంలో చంద్రబాబు తరపు న్యాయవాదుల నుంచి హైకోర్టు స్పష్టతను కోరింది. ఈ సందర్భంగా సీఐడీ న్యాయ సంబంధించిన అంశాలపైన, ఇతరకాలపై చంద్రబాబు న్యాయవాదుల అభ్యర్థన మేరకు ఏపీ హైకోర్టు కేసు విచారణను గురువారానికి వాయిదా వేసింది. చంద్రబాబు స్కిల్ స్కామ్ కేసులో గత నెల9న అరెస్ట్ అయ్యారు. అదే రోజున ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌కు ఆదేశించింది. అప్పటి నుంచి ఆయన రిమాండ్‌లో ఉన్నారు. ఆయన బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టి వేసింది. ఈ క్రమంలో ఆయన హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. ప్రస్తుతం ఈ బెయిల్ పిటిషన్ హైకోర్టు విచారణ పరిధిలో ఉంది.

**ఆవుల మునిశంకర్ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ముగింపు**

అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్ కేసులో మాజీ మంత్రి నారాయణ బావమరిది ఆవుల మునిశంకర్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీఐడీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. పిటిషనర్‌ను అరెస్ట్ చేయబోమని ఏపీ హైకోర్టుకు తెలిపారు. నిందితుని విషయంలో 41ఏ సెక్షన్ నిబంధనలను అనుసరిస్తామని కోర్టుకు వివరించారు. దీంతో మునిశంకర్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్లు హైకోర్టు వెల్లడించింది.

# యశ్వంతపూర్-బీదర్ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్

≫తకల్లు, మంత్రాలయం రోడ్, రాయచూరు, యాద్గీర్, షాబాద్, కమలాపుర్, మస్నాబాద్ రైల్వే స్టేషన్ల లో నిలుస్తాయి. ఇదిలా ఉండగా రైల్వే బోర్డు ఆమోదించిన ఈ రైళ్లను ఎప్పటి నుంచి, ఎక్కడి నుంచి ఎవరితో ప్రారంభించాలనే తదితర విషయాలపై రైల్వే శాఖ ప్రోటోకాల్ విభాగం సమాలోచనలు, చర్చలు జరుగుతున్నట్లు రైల్వే మార్గాల సమాచారం.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:17/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 358474
2nd Prize Rs.7000/- 35991
3rd Prize Rs.3500/-
00567 08952 12505 29651 37594
42581 51558 61010 78924 95642
4th Prize Rs.200/-
0328 0363 0622 1847 3858 3913 4036
5903 8231 9400
5th Prize Rs.100/-
0796 1211 3197 5104 5280 6523 7160
7608 7733 7965
6th Prize Rs.50/-
0049 1821 3424 4256 6572 8580 9520
0244 1832 3536 4505 6980 8591 9661
0398 2023 3542 4738 7003 8702 9665
0470 2071 3553 4801 7105 8878 9704
0550 2133 3568 4840 7242 8955 9715
0591 2255 3726 4869 7463 8966 9806
0836 2483 3830 5029 7720 9041 9816
0916 2550 3930 5048 7832 9057 9946
1064 2729 3941 5366 8100 9072 9959
1101 2986 3946 5450 8220 9145 9973
1293 3074 3981 5575 8241 9247
1352 3112 3990 5698 8249 9248
1557 3170 4004 6212 8296 9326
1632 3189 4052 6342 8319 9459
1780 3410 4236 6352 8436 9500

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 426980
2nd Prize Rs.7000/- 44402
3rd Prize Rs.3500/-
05468 16079 21482 24379 27851
32853 41037 74026 87091 92461
4th Prize Rs.200/-
2516 2791 5069 5222 5471 5586 5752
7147 7727 8603
5th Prize Rs.100/-
0197 0933 2000 2258 3497 6113 6230
7309 7493 8783
6th Prize Rs.50/-
0041 1322 2729 4375 5991 7215 9078
0118 1377 2797 4592 6007 7253 9149
0131 1390 2877 4699 6035 7726 9459
0368 1524 2994 4709 6051 7868 9541
0434 1616 3094 4762 6190 7902 9716
0503 1677 3305 4765 6211 8025 9744
0574 1710 3644 4807 6274 8038 9768
0586 1827 3714 5118 6367 8058 9835
0774 1912 3728 5170 6447 8256 9917
0929 2126 3850 5486 6464 8388 9935
1002 2183 4016 5497 6577 8403
1007 2211 4154 5599 6631 8471
1129 2455 4182 5634 6671 8742
1154 2502 4201 5748 6830 8878
1176 2520 4281 5848 6831 9073

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:17/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 164242
2nd Prize Rs.7000/- 53456
3rd Prize Rs.3500/-
07517 13631 23202 41630 44505
46538 56917 58148 81672 89115
4th Prize Rs.200/-
0744 0864 1663 1808 2495 2669 3338
3926 8308 8440
5th Prize Rs.100/-
0971 2502 2524 4086 5419 5664 6876
7222 7798 9931
6th Prize Rs.50/-
0037 1537 2999 4061 5750 7212 8641
0073 1713 3043 4101 5766 7274 8642
0251 1758 3048 4185 5791 7357 8745
0288 1869 3171 4241 5845 7388 8851
0335 1944 3178 4273 5850 7750 8972
0400 1957 3218 4277 5983 7873 9098
0433 2026 3224 4781 6015 7941 9163
0483 2251 3384 4902 6056 7984 9335
0503 2285 3505 4942 6137 8000 9904
0509 2548 3695 4999 6262 8034 9928
0692 2695 3843 5136 6629 8087
0725 2697 3846 5269 6641 8128
0922 2794 3946 5301 6864 8142
1137 2909 4040 5626 6946 8396
1425 2997 4056 5677 6971 8454

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 683935
2nd Prize Rs.7000/- 24627
3rd Prize Rs.3500/-
01134 06839 09490 46099 55197
77413 90660 93183 93317 95933
4th Prize Rs.200/-
0109 1256 2195 2431 5670 5694 5865
7457 9732 9793
5th Prize Rs.100/-
1868 2210 2299 2939 7723 8065 8494
9256 9272 9519
6th Prize Rs.50/-
0164 1714 3155 4811 5518 7157 8393
0178 1938 3175 4826 5597 7222 8458
0280 1976 3193 4926 5655 7248 8685
0437 1977 3506 4944 5665 7280 8763
0457 2152 3513 4990 5682 7304 8897
0566 2322 3606 5040 5997 7575 9267
0577 2358 3688 5119 6219 7662 9361
0725 2366 3712 5135 6341 7751 9453
0872 2606 3845 5185 6428 7781 9667
0948 2614 3903 5282 6488 7878 9846
0985 2618 4011 5345 6544 8101
1070 2640 4036 5392 6782 8327
1179 3035 4363 5417 7014 8332
1212 3046 4690 5441 7081 8348
1217 3149 4696 5458 7085 8381

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:17/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 464100
2nd Prize Rs.7000/- 14978
3rd Prize Rs.3500/-
05305 30336 35364 37534 56703
86449 87228 88095 90708 93946
4th Prize Rs.200/-
0968 3112 4244 4349 6262 7535 7592
8195 9151 9301
5th Prize Rs.100/-
0159 2858 2877 4009 4299 4965 5074
5823 6477 9517
6th Prize Rs.50/-
0033 1315 2725 4445 5831 7506 9180
0107 1323 3030 4519 5857 8160 9232
0167 1417 3041 4552 5901 8183 9283
0341 1453 3196 4602 5910 8197 9326
0445 1561 3480 4686 5969 8266 9395
0542 1648 3522 4778 6150 8268 9407
0766 1672 3655 4848 6157 8380 9486
0927 1938 3746 4968 6243 8395 9616
0932 2052 3917 5006 6906 8621 9922
0940 2146 4030 5138 7035 8763 9990
0980 2270 4089 5265 7204 8792
1069 2360 4092 5331 7226 8928
1100 2411 4215 5602 7283 8952
1286 2472 4352 5640 7396 9066
1303 2689 4390 5649 7499 9128

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 527421
2nd Prize Rs.7000/- 30305
3rd Prize Rs.3500/-
08591 21303 24969 34116 37724
63687 76471 84636 95474 98834
4th Prize Rs.200/-
1662 2897 2902 4415 5985 6945 7649
7742 7964 8813
5th Prize Rs.100/-
0228 0323 1930 2079 3086 3550 6027
7246 7429 9737
6th Prize Rs.50/-
0095 1624 2828 4028 5359 7215 9061
0172 1637 2895 4097 5457 7239 9208
0331 1778 2947 4241 5554 7278 9286
0412 2299 2950 4313 5613 7382 9466
0529 2354 3002 4384 5758 7423 9488
0599 2357 3062 4460 5994 7444 9568
0645 2370 3254 4508 6095 7548 9615
0648 2434 3335 4518 6149 7707 9677
0728 2454 3359 4523 6259 7814 9793
0841 2471 3502 4666 6262 8141 9890
0925 2479 3553 4974 6356 8195
1070 2639 3609 5011 6542 8274
1319 2670 3645 5013 6565 8497
1426 2703 3656 5028 6652 8605
1474 2806 3900 5159 6894 8971

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:17/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 813814
2nd Prize Rs.7000/- 99081
3rd Prize Rs.3500/-
02975 13654 14952 24144 36902
45070 63361 63371 68313 73792
4th Prize Rs.200/-
1463 1956 2518 3750 5281 5611 5780
6122 8252 9168
5th Prize Rs.100/-
1567 2188 2799 3815 4081 4286 6441
7051 7939 8054
6th Prize Rs.50/-
0021 2044 4195 5273 6056 7373 9182
0209 2121 4210 5286 6072 7463 9229
0318 2222 4335 5362 6294 7527 9230
0502 2280 4336 5475 6351 7585 9391
0503 2700 4455 5505 6504 7661 9425
0964 2701 4563 5566 6736 7763 9484
1015 2715 4622 5574 6868 7800 9605
1025 2868 4638 5586 6901 7969 9711
1070 3184 4753 5626 6937 8247 9770
1494 3392 4823 5638 6941 8307 9778
1644 3431 4831 5800 6944 8426
1677 3443 4879 5859 7009 8697
1731 3976 4960 5865 7072 8703
1740 4066 5231 5886 7119 8894
1903 4097 5265 6042 7237 9066

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 351386
2nd Prize Rs.7000/- 42592
3rd Prize Rs.3500/-
01098 21249 28480 36770 62394
65772 72869 84373 88338 89113
4th Prize Rs.200/-
0497 0888 3820 6512 6537 6627 7146
7798 8145 9257
5th Prize Rs.100/-
1226 1489 1928 2798 3680 3911 4464
6122 7457 8816
6th Prize Rs.50/-
0006 1635 3269 4721 6576 7763 8970
0085 1883 3401 4757 6588 7866 9064
0184 1915 3489 4936 6591 8080 9242
0376 2047 3539 4951 6826 8112 9268
0377 2150 3715 4992 6892 8162 9341
0444 2242 3879 5077 7004 8165 9541
0583 2405 3929 5461 7052 8168 9671
0746 2610 4106 5485 7101 8416 9713
0884 2629 4122 5522 7148 8430 9815
1082 2753 4142 6138 7249 8522 9874
1229 2763 4331 6170 7260 8624
1303 2777 4376 6201 7276 8667
1354 2814 4387 6401 7288 8722
1411 2892 4621 6531 7521 8743
1466 3003 4688 6572 7533 8820

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:17/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 746900
2nd Prize Rs.7000/- 34166
3rd Prize Rs.3500/-
05488 21391 48859 49288 57395
58934 63232 72631 75476 80871
4th Prize Rs.200/-
0422 0433 1301 2053 2412 3741 4073
5168 7304 8770
5th Prize Rs.100/-
1295 1885 3436 3889 4224 4769 5288
5696 8077 8779
6th Prize Rs.50/-
0052 1139 2514 3936 5613 7225 8338
0132 1217 2641 4046 5875 7235 8586
0400 1289 2685 4082 5911 7275 8649
0426 1327 2812 4321 5972 7356 8753
0568 1387 2859 4365 6121 7497 8972
0695 1546 2990 4430 6199 7646 9097
0701 1554 3004 4519 6228 7862 9193
0773 1617 3092 4775 6332 7910 9483
0810 1684 3196 4800 6359 8036 9677
0830 2176 3225 4802 6412 8106 9714
0854 2206 3313 4999 6553 8112
0922 2279 3360 5091 6771 8124
0931 2470 3573 5100 6802 8178
0959 2484 3793 5402 7003 8258
0988 2505 3883 5609 7146 8335

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 538216
2nd Prize Rs.7000/- 63917
3rd Prize Rs.3500/-
03000 10936 28953 33821 34125
35390 44233 59012 69479 90602
4th Prize Rs.200/-
0110 1354 2153 4964 5269 5605 5702
8300 9208 9916
5th Prize Rs.100/-
0049 0184 0330 1798 2356 2409 2837
3213 6006 6915
6th Prize Rs.50/-
0040 1851 2858 4356 5623 7577 9243
0081 1989 2950 4357 5643 7627 9295
0295 2032 3016 4372 5845 7897 9353
0566 2069 3278 4565 5857 7966 9364
0638 2110 3306 4634 6231 8100 9449
0806 2117 3697 4744 6297 8343 9545
1044 2218 3862 4837 6310 8401 9868
1201 2263 3894 4901 6582 8484 9904
1427 2275 3938 5123 6695 8722 9923
1453 2424 4028 5158 6784 8929 9934
1468 2579 4083 5252 6880 8935
1586 2598 4110 5325 7057 8939
1675 2733 4162 5460 7172 9050
1748 2764 4281 5518 7208 9078
1785 2783 4282 5617 7231 9161

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:17/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 241918
2nd Prize Rs.7000/- 85530
3rd Prize Rs.3500/-
17306 17644 39459 41435 52690
52916 63689 74499 96327 96636
4th Prize Rs.200/-
1654 2046 2477 4426 4843 5392 5486
6749 8278 8925
5th Prize Rs.100/-
1148 1436 2059 2277 4874 5154 7398
7957 8349 9707
6th Prize Rs.50/-
0005 1736 2831 4670 5890 7715 9206
0140 1898 3165 4861 6407 7720 9235
0174 1990 3355 4953 6468 7866 9396
0284 1992 3431 4991 6511 7894 9464
0301 1993 3457 5047 6596 7998 9654
0357 2051 3466 5052 6608 8276 9798
0362 2125 3480 5064 6630 8332 9821
0445 2130 3529 5291 6734 8379 9896
0463 2143 3540 5561 6810 8390 9914
0597 2303 3730 5609 7046 8500 9941
0690 2404 3836 5638 7060 8511
0797 2465 3901 5790 7150 8791
0967 2555 4006 5812 7169 8984
1629 2670 4265 5868 7202 9047
1635 2783 4270 5888 7692 9167

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 449130
2nd Prize Rs.7000/- 95411
3rd Prize Rs.3500/-
16741 27240 27483 38695 49569
49784 51623 62532 73923 84777
4th Prize Rs.200/-
1643 2017 3591 4339 5497 7295 7462
7847 8242 9518
5th Prize Rs.100/-
0070 0158 1382 2116 2472 3154 4090
4512 7289 8286
6th Prize Rs.50/-
0115 2096 3720 5180 6467 7583 8903
0317 2098 3821 5207 6469 7817 9041
0409 2130 3837 5307 6563 7826 9208
0597 2306 3892 5441 6639 7830 9429
0717 2580 3898 5490 6676 7924 9554
0746 2590 4073 5629 6693 8316 9590
1017 2787 4098 5798 6790 8404 9722
1282 2873 4188 5833 6820 8523 9793
1302 2998 4375 5990 6927 8600 9879
1329 3156 4449 6018 7205 8604 9976
1338 3162 4612 6116 7283 8651
1475 3239 4676 6119 7356 8662
1800 3240 4815 6250 7454 8694
1869 3639 4821 6389 7468 8722
1938 3651 4858 6452 7493 8846

# 8 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## ఆరు ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం





ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి చూపుతున్న పోలీసులు

**తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** కడప జిల్లా ప్రొద్దుటూరు పరిధిలో ఆరు ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకుని, 8 మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డిఎస్పి లు మురళీధర్, చెంచుబాబు ఆధ్వర్యంలో ఆర్ఐ చిరంజీవులకు చెందిన మురళీధర్ రెడ్డి టీమ్ సోమవారం పొద్దుటూరు, ఖాజీ పేట సెక్షన్‌లో కూంబింగ్ చేపట్టింది. పత్తూరు ఫారెస్ట్ బీటు పరిధిలో పత్తూరు సమాధులు దగ్గర కొంతమంది వ్యక్తులు కారులోకి ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టి అక్కడ ఉన్న ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లను తమిళనాడు తిరువన్నామలై జిల్లా పోలూరు తాలూకాకు చెందిన శక్తివేల్ చిన్నస్వామి (33), రాజేంద్రన్ (28), జమునామత్తూరు తాలూకాలోని భాస్కర్ (22), అజిత్ కుమార్ (25), ప్రవీణ్ కుమార్ (23), వేల్లియన్ (41), ఆనైకట్టు తాలూకాలోని రాజామణి ముత్తు (36), శేఖర్ చిన్న స్వామి (24)లుగా గుర్తించారు. వీరిని తిరుపతి టాస్క్‌పోర్స్ పోలీసు స్టేషన్‌కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారిస్తున్న ఎస్ఐ రఫి రిమాండుకు తరలించారు.

# 'ములాఖత్‌ల కుదింపు అక్రమం'

≫ని పార్టీ నేతలు ఆరోపించారు. 39 రోజులుగా జైల్లో ఉన్న చంద్రబాబును రోజూ రెండు సార్లు తన అడ్వకేట్లు కలుస్తున్నారని, నిన్నటి నుంచి రోజుకు ఒక్కసారి మాత్రమే ములాఖత్ ఉంటుందని అధికారులు తేల్చి చెప్పారని ఉద్యోగులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై కేసుల మీద కేసులు పెడుతున్నారని వీటిపై పోరాటం కోసం ఆయన నిత్యం న్యాయ వాదులతో సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని నేతలు చెప్పారు. ప్రభుత్వం లీగల్ ములాఖత్‌లను తగ్గించడం ద్వారా లీగల్ ఫైట్‌లో చంద్రబాబు ముందుకు వెళ్లకుండా చూడాలన్న కుట్రతో వైఎస్ఆర్ ప్రభుత్వం ఈ విధంగా చేసిందని నేతలు ఆరోపించారు. లీగల్ ములాఖత్‌ల సమయంలో ఆంక్షలు తొలగించి రోజుకు రెండుసార్లు ములాఖత్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన టిడిపి ముఖ్య నేతలు, ఇంచార్జ్‌లు మంగళవారం జైళ్లశాఖ డిఐజి రవి కిరణ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. చంద్రబాబు భద్రత, కుటుంబ సభ్యులకు మెడికల్ నివేదిక ఇవ్వకపోవడం వంటి అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని డిఐజి కోరారు. డిఐజిని కలిసిన వారిలో పార్టీ నేతలు నిమ్మకాయల చినరాజప్ప, కెఎస్ జవహర్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బూరుగుపల్లి శేషారావు, ఎస్వి ఎస్ఎన్ వర్మ, బొడ్డు వెంకటరమణ చౌదరి, మద్దిపాటి వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రూ.130 కోట్ల ఎన్నికల నగదు జప్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్16:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం, ఆభరణాలు, కానుకలు, మాదక ద్రవ్యాల విలువ మొత్తం రూ.130 కోట్ల మార్కును దాటింది. అక్టోబర్ 9 నుంచి 17వ తేదీ వరకు మొత్తం 130 కోట్ల 26లక్షల 91వేల 531 నగదును ఎన్నికల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 16వ తేదీ ఉదయం నుంచి 17వ తేదీ ఉదయం వరకు 12,58,59,177 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.71,55,58,094 నగదు, 52,091 లీటర్ల మద్యం, 1280 కిలోల నల్లబెల్లం, 530 కిలోల ఆలం స్వాధీనం చేసుకోగా వాటి విలువ మొత్తం రూ. 7,55,79,917. ఇప్పటి వరకు రూ.45,84,720 విలువైన 1694కేజీల గంజాయి పట్టుబడింది. ఇప్పటివరకు 72 కిలోలకు పైగా బంగారం, 429కిలోలకు పైగా వెండి, 42 క్యారెట్ల వజ్రాలు స్వాధీనం చేసుకోగా... వాటి విలువ మొత్తం రూ.40,08,44,300లుగా ఉంది. స్వాధీనం చేసుకున్న ల్యాప్‌టాప్‌లు, వాహనాలు, కుక్కర్లు, చీరలు, క్రీడా సామిగ్రి మొదలైన కానుకల విలువ రూ.6,29,04,500లుగా ఉందని అధికారులు వెల్లడించారు. ఎన్నికల నిబంధలను పురస్కరిం చుకుని చేబట్టిన తనిఖీల్లో గత నాలుగైదు రోజుల్లో 55 కోట్ల 99 లక్షల 26 వేల 994 రూపాయల నగదు, 38 కోట్ల 45 లక్షల 44 వేల 526 రూపాయల బంగారు, వెండి నగలు, రెండు కోట్ల 60 లక్షల 57 వేల రూపాయ ల అక్రమ మద్యం, మూడు కోట్ల 42 లక్షల 84 వేల 275 రూపాయల గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, 70 లక్షల నాలుగున్నర వేల రూపాయల ఇతర వస్తువులు జప్తు చేసినట్లు డిజిపి అంజనీ కుమార్ తెలిపారు. ఈ మేరకు మం గళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 18-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
చవితి రా.1.12, అనూరాధ రా.9.00,
వ.రా.2.37-4.13,
దు.ఉ.11.29-12.16, చిత్త కార్తె
శుభసమయం ఉ.6.00-6.50
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహన యోగం.

**వృషభం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మిథునం :** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. వివాదాలకు కోపతాపాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**సింహం :** శ్రమపడ్డా ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో జాగ్రత్త అవసరం. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ఆర్థికంగా అనుకూలంగా వుండును.

**వృశ్చికం :** పరిచయాలు పెరుగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**మకరం :** ఉద్యోగులకు కొత్త హోదాలు దక్కుతాయి. ఉద్యోగాలలో స్థానచలనాలు.

**కుంభం :** చేపట్టిన వ్యవహారాలలో పురోగతి పొందుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం :** వృత్తి వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# సనాతన ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాల వ్యాధులు నయం: డాక్టర్ రేణుదీక్షిత్

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన వైద్యవిధానమైన ఆయుర్వేదానికి టిటిడి ఊతమిస్తోందని, పంచకర్మద్వారా దీర్ఘకాల రోగాలను శాశ్వతంగా నయం చేయవచ్చని తిరుపతి ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్ తెలిపారు. శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన ఆయుర్వేద వైద్యం అందిస్తున్నామని చెప్పారు. తిరుమలలోని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆయుర్వేద వైద్యసేవలను మీడియాసెంటర్లో వివరించారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అందిస్తున్న ఆయుర్వేద వైద్యసేవలకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఆయుర్వేద ప్రదర్శన ఆకట్టుకుంటోందన్నారు. తిరుమలలో ప్రత్యేక వైద్యశిబిరాల వద్ద రోజుకు 1000మంది వరకు భక్తులకు వైద్యసేవలందిస్తున్నామన్నారు. ఎస్వీ ఆయుర్వేద ఫార్మశీలో మొత్తం 314 రకాల ఫార్ములాలకు ఆయుష్‌శాఖ నుండి అనుమతి లభించిందన్నారు. వీటిలో 60రకాల మందులు మొదటి దశలో ఉత్పత్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కోవిడ్ అనంతరం పరిణామాల నేపథ్యంలో ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందన్నారు. అలాగే పంచకర్మ చికిత్స విధానం ద్వారా 5రకాల మలినాలను శరీరం నుండి తొలగించేలా వైద్యసేవలందిస్తున్నామని డాక్టర్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏపిఆర్ఓ నీలిమ పాల్గొన్నారు.



# సింహవాహనసేవలో ఆధ్యాత్మిక పుస్తకాలు ఆవిష్కరణ


**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంతెరచినప్పటినుండి జరిగే సేవలలో సుప్రభాతసేవ భక్తలోకంలో ఎంతో విశిష్టత సంతరించుకుంది. సుప్రభాతంలో తొలిశ్లోకం రామాయణంలోనిది, రెండవ శ్లోకం విష్ణుపురాణంలోనిది. పరమాత్మను సుప్రభాతంతో మేల్కొలపడం ఒక అద్భుత ఫలితానిచ్చే వైదిక కర్మ. తిరుమలలో ధనుర్మాసంలో తప్పించి ప్రతిరోజూ పఠింపబడే సుప్రభాతాన్ని నేటి బాలబాలికలకు ,యువకులకు అర్థమయ్యే రీతిలో ఆకర్షణీయమైన తైలవర్ణచిత్రాలతో తాత్పర్యసహితంగా టిటిడి అందిస్తోంది. ఇదివరలో తెలుగు,కన్నడ భాషలలో అందించిన శ్రీవేంకటేశ్వర సుప్రభాతాన్ని ప్రస్తుతం తమిళభాషలో భక్తుల సౌకర్యార్థం టిటిడి అందిస్తున్నది. అలాగే ఎన్.తారకరామారావు రచించిన నిత్యప్రార్థనాశ్లోకాలు, కోదండపాణినాటకం గ్రంథాలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్మన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సింహవాహనసేవలో ఆవిష్కరించారు.



# భక్తులకు అందుబాటులో టిటిడి 2024 సంవత్సర క్యాలెండర్లు, డైరీలు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించి భక్తులకు ఆంగ్ల నూతన సంవత్సరకానుకగా విక్రయించే పలు రకాల క్యాలండర్లు, డైరీలు అందుబాటులో ఉంచింది. ఇప్పటికే గతనెలలో సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆవిష్కరించిన ఈ క్యాలండర్లు, డైరీలు, పంచాంగం తిరుమల,తిరుపతిలో భక్తులకు విక్రయాలు జరుగుతున్నాయి. ఇప్పుడు దేశవిదేశాల్లోని భక్తులకు అందుబాటులో ఉంచింది. వీటిని ఆన్‌లైన్‌లో కూడా భక్తులు బుక్ చేసుకుంటే పలు రకాలుగా టిటిడి సరఫరా చేస్తుంది. టిటిడికి చెందిన 2024 సంవత్సరం 12పేజీల వివిధ రంగుల క్యాలండర్ 130రూపాయలు, పెద్ద డీలక్స్‌డైరీ 150రూపాయలు, చిన్నడైరీ 120రూపాయలు, టేబుల్‌టాప్ క్యాలండర్ 75రూపాయలు, ఆరుషీట్ల రంగుల క్యాలండర్ 450రూపాయలు, శ్రీవేంకటేశ్వరస్వామి పెద్దక్యాలండర్ 20రూపాయలు, స్వామి,పద్మావతిఅమ్మవార్లు ఉన్న క్యాలండర్ 15రూపాయలు, పద్మావతిఅమ్మవారి పెద్దక్యాలండర్ 20 రూపాయలు, తెలుగు పంచాంగం క్యాలండర్ 30రూపాయలుగా ధర నిర్ణయించారు. ఇవన్నీ కూడా తెలుగురాష్ట్రాల్లోని టిటిడిసమాచార కేంద్రాలతోబాటు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, విజయావాడ, విశాఖపట్నం, ముంబై, న్యూఢిల్లీ నగరాల్లోని సమాచార కేంద్రాలు, తమిళనాడు వేలూరు,నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలు, కాంచీపురంలోని టిటిడి కల్యాణమండపాల్లో ఇవి అందుబాటులో ఉన్నాయి.

# ఈ ప్రభుత్వానికి ఆ హక్కు ఎక్కడిది?: భువనేశ్వరి ట్వీట్



**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** తన భర్త చంద్రబాబుకు మద్దతుగా రాజమండ్రిలో ఉన్న తనను కలిసి నాకు మనోధైర్యాన్ని ఇవ్వటానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘీభావయాత్ర చేపడితే అందులో తప్పేముంది? అని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం ట్వీట్ చేశారు. పార్టీ కార్యకర్తలు, మా బిడ్డల్లాంటి వారని, బాధలో ఉన్న అమ్మను కలిస్తే చర్యలు తీసు కుంటామని పోలీసులు నోటీసులు ఇవ్వటం ఏంటి? అని పేర్కొన్నారు. ప్రజలు, మద్దతుదారులు నన్ను కలవకూడదని చెప్పటానికి ఈ ప్రభుత్వానికి హక్కెక్కడిది? అని భువనేశ్వరి ట్వీట్‌లో పేర్కొన్నారు.

# చంద్రబాబు ఆరోగ్య సమాచారాన్ని తక్షణమే బహిర్గతం చేయాలి

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావు



**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబును మానసికంగా, భౌతికంగా దెబ్బతీయాలన్నదే తాడేపల్లి ప్యాలెస్ కుట్ర అని టిడిపి అధినేత ఆరోగ్య సమాచారాన్ని ప్రభుత్వం తక్షణమే బహిర్గతం చేయాలని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు కిమిడి కళావెంకట్రావు డిమాండ్ చేశారు. చంద్రబాబుకు వైద్య పరీక్షలు చేసిన వెంటనే, వాటికి సంబంధించిన నివేదికలను జైలు అధికారులు ఎందుకు బయటపెట్టలేదని అన్నారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల ప్రకారమే చంద్రబాబు ఆరోగ్య సమస్యల్ని జైలు సిబ్బంది తొక్కిపెడుతున్నారని అన్నారు.. చంద్రబాబు ఆరోగ్య సమాచారం కోసం ఆయన కుటుంబం కోర్టుల్ని ఆశ్రయించాలా? అని ప్రశ్నించారు.. జగన్‌మోహన్‌రెడ్డి పాకిస్థాన్‌లోకూడ లేని ఆంక్షలను ఎపిలో అమలు చేస్తున్నారన్నారు.సిఎం, ప్రభుత్వం ఎన్నిక ఆం క్షలు పెట్టినా ప్రజలు భువనేశ్వరిని కలవటం, ఆమె వారితో మాట్లాడటం ఖాయం అన్నారు.. జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి, చంద్రబాబును తక్షణమే ఆయన వ్యక్తిగత వైద్యులతో వైద్యసేవలు అందించాలన్నారు. మాజీ సిఎంకి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు ప్రభుత్వమే అందించాలన్నారు. చంద్రబాబుకు జైలులో అక్టోబర్ 14వ తేదీన వైద్యపరీక్షలు నిర్వహించినవారు నేటికీ ఈ పరీక్షల వివరాలను ఎందుకు బయట్టపెట్టలేదని ప్రశ్నించారు. చర్మ సంబంధిత సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి వైద్యపరీక్షలు నిర్వహిస్తే, వాటికి సంబంధించిన రిపోర్టులు బయటపెట్టక పోవటాన్ని కుట్ర అనక ఏమనాలని ప్రశ్నించారు. సిఎం తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని కుట్రలకు నాంది పలుకు తుంటే, సకలశాఖల మంత్రేమో వాటిని అమలు చేయటంపై దృష్టిపెడు తున్నారని అన్నారు. వారిద్దరి మాటలు, చేతలు చూస్తుంటే వారు పూర్తిగా తాము ఉన్న స్థానాలు,వాటి తాలూకా బాధ్యతల్ని పూర్తిగా విస్మరించారని అర్థం అవుతోందన్నారు. తమ కుట్రల కోసం రాజ్యాంగ వ్యవస్థలనే విని యోగించుకునే స్థాయికి వారు దిగజారారని అన్నారు. కోర్టు చెప్పకముందు చంద్రబాబుని పరీక్షించిన వైద్యులు చెప్పిన అంశాలను జైలు అధికారులు ఎందుకు పెడచెవినపెట్టారని ప్రశ్నించారు. చంద్రబాబు బరువు తగ్గటంపై వైద్యులు ఏం చెప్పారు. జైలు అధికారులు ఆ సమాచారం ఎందుకు దాచారు అనిఅన్నారు. చంద్రబాబునాయుడు గురించి సిగ్గులేకుండా మాట్లాడేవా రంతా ఆత్మపరిశీలన చేసుకోవాలని కళావెంకట్రావు హితవు పలికారు.

# మరో మూడేళ్లలో శేషాచలంలో పులుల ఉనికి

## 570 హెక్టార్లలో అరుదైన వృక్షజాతులు: టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాస్



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** దట్టమైన అటవీప్రాంతంగా 6 హెక్టార్లలో విస్తరించి ఉన్న శేషాచలం అడవిలో 2,635 హెక్టార్లు దట్టమైన అడవి అని, ఇందులో ఇప్పుడున్న పరిస్థితుల్లో పెద్దపులులకు ఆవాసంగా అనుకూలంగా ఉందని టిటిడి డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్ తెలిపారు. రానున్న రెండు మూడేళ్ళలో శేషాచలంలో తిరుపతి- తిరుమల,కడపజిల్లాల మధ్య పెద్దపులులు సంచారం ఉండే అవకాశం ఉం దన్నారు. ఇప్పటికే పులుల కారిడార్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. శేషాచలంలో జీవవైవిధ్య పరిరక్షణతోబాటు స్వదేశీ అటవీవృక్షసంపదను ఏర్పాటుచేసి, తిరుమలను హరితశోభితంగా తీర్చిదిద్దే పనులు చేపడుతు న్నామన్నారు. శాఖాహార జంతువుల సంతతి పెరుగుతున్న నేపథ్యంలో మాంసాహార జంతువులు కూడా సంచారం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం తిరుమల,తిరుపతి అటవీప్రాంతంలో చిరుతపులులు, ఎలుగుబంట్లు సంచారం ఎక్కువగా ఉందన్నారు. దీనివల్ల ఇటీవల రెండుమూడునెలల కాలంలో కాలినడక మార్గాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువ నడకమార్గాన తిరుమలకు వచ్చే భక్తులకు ఆందోళన కలిగించేలా మారిందన్నారు. ఏకంగా ఓ బాలుడిపై దాడిచేయడం, మరో బాలికపై దాడిచేసి చంపి తినడం వంటి విషాద ఘటనలు జరిగాయన్నారు. ఆ తరువాత శేషాచలంలో అలిపిరి నడక మార్గంలో, శ్రీవారిమెట్టు నడక మా ర్గంలో 330 సిసికెమెరా లు నిరంతరం నిఘా ఉండేలా ఏర్పాటుచేశా మన్నారు. అడవిలో ట్రాఫ్ కెమెరాల ద్వారా ఆరు చిరుత పులులు పట్టి బంధించామని, అందులో ఒకటిని వదలిపెట్టామన్నారు. ఆ చిరుతపులి దంతాలు కూడా రాలిపోయాయన్నారు. ఇక ఐదింటిలో మూడు మగచిరుతలు, రెండు ఆడవి అన్నారు. ఇవన్నీ కూడా ఎస్వీజైలో ఉం చామన్నారు. అయితే చిన్నారి రక్షితపై దాడిచేసిన చిరుతను గుర్తించేందుకు నమూనాల పలితాలు రావాల్సి ఉందన్నారు. పెద్దపులులకు ఆవాసంగా శేషా చలం మారిందన్నారు. 570 ఎకరాలో ఉన్న ఆకేషియా చెట్లను తొలగించి ఆ స్థానంలో ఔషదమొక్కలు, అరుదైన అటవీ సంపద అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అకేషియా చెట్ల తొలగింపు కూడా టన్ను 3,036 రూపాయలు విక్రయించగా ,అరుదైన వృక్షజాతులు, ఔషద మొక్కలు ఎకరాకు ఇంకా తక్కువ ధరకే నాటడం జరుగుతుందన్నారు. దేవుని నిత్యకైంకర్యాలకు అవసరమైన శ్రీగంధం వనాలు కూడా వంద హెక్టార్లలలో అభివృద్ధిచేయడం జరిగిందన్నారు. ఇప్పటికే టిటిడి వద్ద 13టన్నులు శ్రీగంధం నిల్వలు ఉన్నాయని డిప్యూటీ సిఎఫ్ తెలిపారు. 10 ఎకరాల విస్తీర్ణంలో పూలమొక్కలు పెంపకం జరుగుతోందన్నారు. శేషాచలంలో అరుదైన 50రకాల వృక్షజాతులు ఉన్నాయన్నారు. ఈ మీడియా సమావేశంలో ఏపిఆర్ఓ నీలిమ పాల్గొన్నారు.

# గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇష్టానుసారంగా పోలింగ్‌బూత్‌ల మార్పిడి

**రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి శ్రేణుల ఫిర్యాదు**

**కొత్త ఓటర్ల జాబితా రాగానే అభ్యంతరాలపై పునరాలోచన చేస్తామని హామీనిచ్చారని వెల్లడి**

**అధికార పార్టీకి నచ్చినట్టు ఎన్నికలు జరిపిస్తామంటే చూస్తూ ఊరుకోం**

**మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి**



**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార పార్టీ ఇష్టానుసారం పోలింగ్ బూత్‌లు మార్చేసి తమకు నచ్చినట్టు ఎన్నికలు జరిపిస్తామంటే చూస్తూ ఊరుకోమని టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతంలో పోలింగ్ బూత్‌లు మార్చి, అధికార పార్టీ నేతలు తమకు నచ్చినట్టు పోలింగ్ చేసుకోవాలనుకునే ప్రయత్నానిన కచ్చితంగా అడ్డుకుంటామన్నారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గురజాల నియోజకవర్గంలో ప్రతిపక్షపార్టీలను సంప్రదించకుండా, ఓటర్లకు తెలియకుండా స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు ఏకపక్షంగా పోలింగ్ బూత్‌లను మార్చేశారన్నారు. ఈ సమస్యను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి దృష్టికి తీసుకెళ్లామన్నారు. కొత్త ఓటర్ల జాబితా వచ్చాక సమస్యను పరిష్కరిస్తామని వారు చెప్పారన్నారు. గురజాల నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల మార్పుపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఆ నియోజకవర్గంలో ఫ్యాక్షన్ ప్రభావం అధికమని, ఇప్పటికే ఆ ప్రాంతంలో ఫ్యాక్షన్ ప్రభావంతో ఊళ్లకు ఊళ్లే ఖాళీ అయ్యాయన్నారు.. అలాంటి నియోజకవర్గంలో ఇష్టానుసారంగా పోలింగ్ బూత్‌లు మారిస్తే, ఎన్నికల వేళ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని అన్నారు. 2021 అక్టోబర్‌లో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తన నియోజకవర్గం లోని మూడు పోలింగ్ బూత్‌లను మార్చాలని అప్పటి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారని, సదరు లేఖను కలెక్టర్ ఆర్డీఓకు పంపితే, ఆర్డీఓ ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి, స్థానికంగా ఉన్న పార్టీలతో సంప్రదించాకే నిర్ణయం తీసుకోవాలని, కానీ అవేమీ చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులు, పోలింగ్ బూత్‌లను మార్చేశారన్నారు.. అధికారులు చేసిన దానిపై స్థానిక టిడిపి నాయకత్వం కూడ అభ్యంతరం వ్యక్తం చేసిందని, ఈ సమస్యను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే 2023 సెప్టెంబర్‌లో గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లిటౌన్‌తోపాటు, మరో రెండు చోట్ల పోలింగ్ బూత్‌లను మార్చేశారన్నారు. దీనిపై తాము ఫిర్యాదు చేయటం జరిగిందని, మరలా కొత్త ఓటర్ల జాబితా వచ్చాక వచ్చిన అభ్యంత రాలపై పునరాలోచిస్తామని అపుడు కేంద్ర ఎన్నికల సంఘంతో సంప్రదించి లేవనెత్తిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి చెప్పారని అశోక్ బాబు తెలిపారు. ఈనెల 27,28 తేదీల నాటికి ఓటర్ల జాబితా వస్తుంది కాబట్టి, అపుడు కొత్త ఓటర్ల జాబితా ప్రకారం మా అభ్యంతరాలను మరలా ఎన్నికల కమిషన్ ముందు ఉంచుతామన్నారు. గురజాల ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి బూత్‌లు ఎక్కడ పెట్టినా, ఎన్నికలు ఆయన అనుకున్నట్టు జరవగవని అన్నారు. ఈవిషయంపై అవసరమైతే కేంద్రఎన్నికలసంఘాన్ని కూడా సంప్రదిస్తామన్నారు. పోలింగ్‌బూత్‌లను ఇష్టానుసారంగా మార్చేసి,తమకు అనుకూలంగా ఓటింగ్ సరళిని మార్చుకుందామని అధికారపార్టీ ఆలోచిస్తే చూస్తూఊరుకోమన్నారు. మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాట మాడుతున్న సర్కార్

## ప్రతిపక్షాలను ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొనలేకే కుట్రలు: మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంతో జగన్ సర్కార్ చెలగాట మాడుతోందని, ఆయనకు ఎద్దైనా జరిగితే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక సారి ఊహించుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం బాబు కోసం మేముసైతం కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియజోకవర్గంలోని ఓడిసి మండలం అల్లాపల్లి పంచాయతీ పగడాలవారిపల్లి గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించి స్థానిక, నాయకులు, కార్యకర్తలతో కలసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ,చిన్న పిల్లాడి నుండి పండు ముసలి వరకు చంద్రబాబు అరెస్ట్‌ను ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని, అయినా ఈ గుడ్డి ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై రోజుకో మాట చెబుతూ, టిడిపి కార్యకర్తలను ఆందోళనలకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు అన్ని చోట్ల చంద్ర బాబు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేస్తున్నారని, చంద్ర బాబును అరెస్ట్ చేసి ఇప్పటికే 39రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్కఆధారం కూడా చూపలేకపోయారన్నారు. ఏదో ఒక అడ్డంకి వేసి చంద్రబాబు బయటకు రాకుండా చూడాలన్నదే జగన్ సర్కాల్ లక్ష్యమని, వారి ఆగడాలు ఎక్కువ కాలం సాగవన్నారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు

## సింహ వాహనంపై 'యోగ' నరసింహుడు



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్త ప్రతినిధి:** 'యోగ నరసింహస్వామి' రూపంలో అనంతతేజోమూర్తి శ్రీమలయప్పస్వామి మంగళవారం ఉదయం వేళ సింహ వాహనాన్ని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. ఏడు కొండల్లో కన్నుల పండువగా జరుగుతున్న నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో మూడవరోజు మంగళవారం ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత శ్రీమలయప్పస్వామి యోగ నరసింహుడు అలంకారంలో భక్తులను బ్రోవడానికి వాహనంపై వేంచేపుచేశారు. ఆలయం నుంచి వాహన మండపం చేరుకున్న మలయప్పను ఉదయం 8గంటలకు అర్చకులు కర్పూర హారతులిచ్చి ఆలయ నాలుగు మాఢ వీధుల్లో ఊరేగించారు. తనకోసం వేచివున్న భక్తుల నుంచి పూజలందుకున్నారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహవాహనంపై కూర్చుని ఊరేగారు. తిరుమల ఆలయంలో యోగ నరసింహుడు యోగముద్రలో ఉన్నాడు. తిరుమల దారిలో లక్ష్మీనరసింహుడై కొలువు దీరాడు. ఉదయం వాహనసేవలో జీయ్యంగార్ల ఘోష్ఠిగా స్వామివారిని కీర్తించారు. సింహ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మా రెడ్డి దంపతులు, బోర్డు సభ్యులు జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివి ఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.



# ముత్యపుపందిరిపై మలయప్ప

**తిరుమల,అక్టోబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు మంగళవారం రాత్రి మలయప్పస్వామి విశేషఅలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగి భక్తులను కటాక్షించారు. స్వామిచల్లనిదేవుడు.భక్తులపాలిట కొంగుబంగారంగా విరాజిల్లు తున్నాడు. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద ముత్యపుపందిరిపై వేంచేపు చేశారు. స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహా రిస్తూ భక్తులను కటాక్షించారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మా రెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.




# సింహవాహనసేవలో ఆకట్టుకున్న తమిళనాడు కళాబృందాల ప్రదర్శనలు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో జరుగుతున్న వేంకటేశ్వరుని నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం సింహవాహనంసేవ ముందు తమిళనాడుకు చెందిన కళాకారుల బృందాలు అద్భుతంగా ప్రదర్శనలిచ్చారు. దేవదేవుని అనుగ్రహంతో ఆలయ మాఢవీధుల్లో ప్రదర్శనలిచ్చామని కళాకారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తమిళనాడు శ్రీరంగానికి చెందిన రాజీబృందం మొయిళ్ళాట్టం నృత్యాన్ని ప్రదర్శించారు. చెన్నైకి చెందిన పుష్కల బృందం శ్రీనివాస పద్మావతిఅమ్మవారి నృత్యంతో కనువిందు చేశారు. ఈరోడ్డుకు చెందిన చిత్రాశివకుమార్ నేతృత్వంలో భరతనాట్యాన్ని ప్రదర్శించారు. చెన్నైకి చెందిన లత బృందం మీనాక్షి అమ్మవారి నృత్యంతో అలరించారు. సేలానికి చెందిన రాజా బృందం గోపికీ నృత్యాలతో అలరించారు. పాండిచ్చేరికి చెందిన విచిత్ర బృందం భరతనాట్యంతో ఆకట్టుకున్నారు. బెంగుళూరుకు చెందిన అభిరామి బృందం ఆధ్వర్యంలో చంద్రచూడా నృత్యంతో కనువిందు చేశారు. విజయవాడ, విశాఖపట్నంకు చెందిన కళాకారులు పరమేశ్వర బృందం కోలాటలతో ఆడిపాడి అభినయించారు. శ్రీవారి అనుగ్రహంతో ఆలయమాఢవీధుల్లో వాహనసేవలో అద్భుత నృత్య ప్రదర్శనలిచ్చామని కళాకారులు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం కల్చరల్ ఇన్‌ఛార్జి పూర్ణపుష్కల మాట్లాడుతూ సింహవాహనసేవలో స్వామివారి అనుగ్రహంతో తమ పూర్వజన్మసుకృతంగా మాఢవీదుల్లో ప్రదర్శనివ్వగలిగామన్నారు. చెన్నై, సేల,తిరుచ్చి, శ్రీరంగం, ఈరోడ్డులకు చెందిన 6 కళాబృందాలు 150మంది కళాకారులు ఈ రోజు ప్రదర్శనలో పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో 10నుండి 30సంవత్సరాల వయస్సుగల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, డాక్టర్లు, న్యాయవాదులు ఉన్నట్లు చెప్పారు. టిటిడి చక్కటి వసతి, భోజన ఏర్పాట్లుచేసిందని కళాకారులు తెలిపారు.

# ఎన్‌డిడిబి సహకారంతో రూ.46కోట్లతో ఎస్వీ గోశాలలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** దేశవాళీ గోజాతుల అభివృద్ధికి, జన్యుపర మైన సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో తిరుపతిలోని ఎస్వీగోసంరక్షణశాలలో జాతీయ డెయిరీ డెవపల్‌మెంట్ బోర్డు, టిటిడి సంయుక్తంగా సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటుచేస్తోందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. మత్స్య పశుసంవర్ధక శాఖలు గోవుల జన్యు పరిరక్షణకు 46కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసింద న్నారు. ప్రతిరోజూ శ్రీవేంకటేశ్వర స్వామి అన్ని సేవలకు 60నుండి వందకిలోల నెయ్యి, 3వేలలీటర్ల పాలు దేశవాళీ గోజాతుల నుండి ఉత్పత్తి చేయడానికి దేశవాళీ గోవులను అభివృద్ధిచేయడమే లక్ష్యంగా టిటిడి పనిచేస్తున్నట్లు తెలిపారు. మంగళ వారం సాయంత్రం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశపు హాలులో శ్రీజ మిల్క్‌ప్రొడ్యూసర్ ఛైర్‌పర్సన్ శ్రీదేవి, ఎన్‌డిడిబి ఎండి డాక్టర్ దేవానంద్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, ఎస్వీపశువైద్య విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ సర్జన్‌రావు, డాక్టర్ వెంకటనాయుడు పాల్గొన్న ఈ సమావేశంలో జన్యుమార్పిడి ప్రక్రియ వేగవంతం చేసేందుకు, కృత్రిమ గర్భధారణ, పిండ బదిలీ వంటి అధునాతన పునరుత్పత్తి సాంకేతికతలపై కేంద్రం దృష్టి సారిస్తోందన్నారు. జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు, డెయిరీసర్వీసెస్, రాష్ట్రీయ గోకుల్ మిషన్ క్రింద ఎన్‌డిడిబి విడుదల చేసి నిధుల ద్వారా ఈ ప్రాజెక్టు అమలు చేయబడుతుందన్నారు. దేశవాళీ గోవుల పెంపకం, అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

# వైఎస్సార్సీలో మొదలైన భయం

**డిప్యూటీ సిఎం హోదాలో నారాయణస్వామి అనరాని మాటలా?, రాష్ట్రంలో మంటగలుస్తున్న మానవత్వం**

**సిఎం, మంత్రులు, వైకాపా నేతలకు బుద్ధిచెప్పటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు: మీడియా సమావేశంలో నన్నపనేని రాజకుమారి**

**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** డిప్యూటీ సిఎం స్థానంలో ఉండి నారాయణస్వామి బుద్ధి, జ్ఞానం లేకుండా మతిలేనివ్యక్తిలా మాట్లాడారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి ఆరోపించారు. దివంగత ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు కుటుంబాలను ఉద్దేశించి అనరాని మాటలు అనేవారు అసలు మనుషులేనా?అన్న సందేహం కలుగుతోందని పేర్కొన్నారు. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో రాజకుమారి మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ మరణించింది 1996లో అయితే, చంద్రబాబు, భువనేశ్వరిల వివాహం 1981లో జరిగిందన్నారు. ఇంత చిన్న విషయం తెలియకుండానే నారాయణస్వామి మతిలేకుండా మాట్లాడారా? అని ప్రశ్నించారు. పవిత్రమైన దేవాదాయశాఖ మంత్రిగా ఉన్న కొట్టు సత్యనారాయణ అసభ్యంగా మాట్లాడి అపవిత్రుడయ్యారన్నారు. చంద్రబాబుకు మద్దతుగా భువనేశ్వరి, బ్రాహ్మణి చేపట్టిన నిరసన కార్యక్రమాలన్నీ విజయవంతం కావడంతో పాలకుల్లో భయం మొదలైందన్నారు. చంద్రబాబుకు మద్దతుగా, గళం విన్పిస్తున్న వారికి, ఆయన సతీమణి భువనేశ్వరికి,కుటుంబ సభ్యులకు అండగానిలుస్తూ, ధైర్యం చెప్పేవారికి చేతులెత్తి నమస్కరిస్తున్నానని అన్నారు. చంద్రబాబు త్వరగా జైలు నుంచి బయటకు రావాలని, ఆరోగ్యంగా ఉండాలని దైవాన్ని ప్రార్థిస్తున్నవారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఎప్పటికైనా కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని,కానీ రాష్ట్రంలో మానవత్వం రోజురోజుకీ మంటగలిసిపోతోందనే బాధకలుగుతోందని రాజకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎంగా ఉన్న నారాయణస్వామి ఇంగితంలేకుండా మాట్లాడతారని అసలు ఊహించలేదన్నారు.



ఆయన తనస్థాయిని మరిచి, విజ్ఞత కోల్పోయి మాట్లాడారని అన్నారు. ఆయన తనకు తానే మాట్లాడారా? లేక ఎవరైనా ఆయనతోమాట్లా డించారా? అర్థం తెలిసే ఆయన మాట్లాడారా? అని అన్నారు. ఎన్టీఆర్ కుటుంబం, చంద్రబాబు ఎప్పటి నుంచి ఉన్నారు. తండ్రిని చంపిన వ్యక్తిని భువనేశ్వరి పెళ్లిచేసుకుందని, తన భర్తను చంపటానికి ఆమే ఆహారంలో ఏదో కలుపుతోంది అని అనటానికి నారాయణస్వామికి నోరెలా వచ్చిందన్నారు. ఎన్టీఆర్ మరణానికి కారకులెవరో? వారిని తమ పార్టీలో చేర్చుకుని ఎన్టీఆర్ కుటుంబాన్ని, చంద్రబాబు కుటుంబాన్ని ఎవరు తిట్టిస్తున్నారో నారాయణస్వామికి తెలియదా? అని నిలదీశారు.భువనేశ్వరిని కలవటానికి వెళ్లేవారిని అడ్డుకోవటం పాలకుల భయానికి నిదర్శనమని అన్నారు. భువనేశ్వరి వ్యక్తిత్వం, మనస్థత్వం తెలిసిన వారు ఎవరూ ఆమెను తప్పుపట్టరని అన్నారు. భువనేశ్వరిని కలవటానికి వెళ్లేవారిపై ఈ ప్రభుత్వం ఎందుకు అంత కర్కశంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్రను అన్యాయంగా అరెస్టు పేరుతో నిర్బంధిస్తారా? అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డిలా జైలులో రాజభోగాలు కావాలని చంద్రబాబు అడిగారా? కనీస సౌకర్యాలు కల్పించమని కోరటం కూడ తప్పేనా? అని అన్నారు. సభ్యత , సంస్కారం, బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్న సిఎం, మంత్రులు, వైకాపా నేతలకు బుద్ధిచెప్పటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

వార్త


నిజమైన సహాయకుడు సుఖ దుఃఖాలలో సమానంగా ఆదుకుంటాడు.

-చాణక్యుడు

# అవయవాల వ్యాపారం!


ఆశ జీవితాన్ని ఆటపట్టిస్తుంది. ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. కానీ సమాజంలో ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఆశ దురాశగా రూపాంతరం చెందుతున్నది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశ చేయరాని, చేయకూడని పనులు చేయిస్తున్నది. ఈడబ్బు సంపాదనలో మంచి చెడులు పట్టించుకోవడం లేదు. ఏమి చేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. మానవ అవయవాల వ్యాపారం అంతకంతకు విస్తరిస్తున్నది. దీనిద్వారా డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలు అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి వ్యక్తులను హతమార్చి డబ్బుకాజేసే కార్యక్రమం గతంలో వెలుగుచూసినప్పుడు పలువురు ప్రజాస్వామ్యవాదులే విస్తుపోయారు. అమాయక నిరుపేదలను మాయ మాటలతో నమ్మించి లక్షలాది రూపాయలకు బీమా (ఇన్సూరెన్స్) చేయించి ఆ తర్వాత కొన్నాళ్లకు ఒకవ్యూహం ప్రకారం వారిని హత్య చేసి అది ప్రమాదంగా సృష్టించి ఇన్సూరెన్స్ డబ్బును దిగ మింగుతున్న వైనం గతంలో నిజామాబాద్ జిల్లాలో వెలుగు చూసింది. రోజువారీ కూలి చేసుకొనే ఒక వ్యక్తికి లక్షలాది రూపాయల ఇన్సూరెన్స్ చేయించారు. ఆ తర్వాత ఆయన ప్రమాదంలో చనిపోయినట్లు రికార్డులు సృష్టించారు. ఇన్సూరెన్స్ డబ్బు భోం చేసేందుకు రంగంసిద్ధం చేసుకున్నారు. ఇన్సూరెన్స్ అధికారులకు అనుమానం రాలేదు. రోజువారీ కూలీతో బతికే వ్యక్తి అలా ఏకంగా లక్షలాది రూపాయల ఇన్సూరెన్స్ ఎలా చేయగలి గాడు? ఎవరు చేయించారు? తదితర ప్రశ్నలు పట్టించు కోలేదు. పోలీసులకు సమాచారం అందడంతో కూపీలాగారు. అది సహజమరణం కాదని, ప్రమాదం కూడా కాదని వెల్లడి కావడంతో పోలీసులు దర్యాప్తులోతుగా చేయడంతో వాస్తవాలు బయటకు వచ్చాయి. ఇదొక్కటే కాదు దేశంలో ఇలాంటి సంఘటనలు అనేకం జరుగుతు న్నట్లు వార్తలు అందుతున్నాయి. మనుషుల ప్రాణాలను అత్యంత కిరాతకంగా తీసి దాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే దుర్మార్గం మరొకటిలేదు. ఇక మానవ అవయవాల వ్యాపారంకూడా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కూడా క్రమేపీ విస్తరిస్తున్నది. కొన్ని మృతదేహాలను మెడికల్ కాలేజీలకు గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకుంటున్నారు. గతంలో ఆరోపణలు వచ్చాయి. అందుకు తగ్గట్టుగా ఒక రోడ్డుప్రమాదంలో మృతదేహాలను తీసుకువెళ్తున్న వాహనం ప్రమాదానికి గురై శవాలు బయటపడడంతో భాగోతం వెలుగుచూసింది. ఇదంతా ఒక ఎత్తైతే కిడ్నీల అమ్మకాలు కూడా వెలుగు చూశాయి. గతంలో శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ కిడ్నీ రాకెట్ కొనసాగు తున్న విషయం బయటపడింది. కిడ్నీలు ఇస్తే లక్షలాది రూపాయలు ఇస్తామని ఆశచూపి యువకుల జీవితాలతో ఆటలాడుకుంటున్న ముఠాలు ఒక్క హైదరాబాద్‌లోనే కాదు అటు బెంగళూరులోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ విశాఖపట్నం, విజయవాడ, పొరుగున్న తమిళనాడు తదితరప్రాంతాల్లో ఈ కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అవసరాన్ని బట్టి ఒక్కొక్క కిడ్నీకి పదిలక్షల నుంచి ఇరవై లక్షల వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. కిడ్నీల మార్పిడికి భారతదేశంలో కొన్ని నిర్దిష్టమైన కఠినమైన నిబంధనలు ఉన్నాయి. అందుకే ఏజెంట్లు కొందరు శ్రీలంకలోని కొలంబో కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. గతంలోహైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు కొలంబోలో మృతి చెందడంతో ఈవ్యాపారం గుర్చిబయటపడింది. పట్టభద్రులైన ఆ యువకుడు ఉద్యోగ అన్వేషణలో విశాఖపట్నం వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులతోచెప్పి ఇంటినుంచిబయలుదేరి వెళ్లాడు. ఆ మరుసటిరోజే తాను కొలంబోలో ఉన్నట్లు తనతోపాటు మరికొందరు వ్యక్తులున్నట్లు కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలిపాడు. ఉద్యోగం కోసం అక్కడికి వెళ్లినట్లు మరో రెండు, మూడు రోజుల్లో తిరిగివస్తున్నట్లు సమాచారం అందించాడు. కానీ మరో మూడు రోజుల తర్వాత కొలంబోలోని ఒక ఆస్పత్రి నుంచి ఆ యువకుడు మరణించినట్టు ఫోన్‌రావడంతో కుటుంబమంతా దిగ్భ్రాంతికి గురైంది. ఏం చేయాలో పాలుపోక కుటుంబసభ్యులు భారత్ హైకమిషన్ అధికారులను ఆశ్రయించారు. వారు సానుకూలంగా స్పందించి మృతదేహాన్నితెప్పించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు అనుమానాలు వచ్చాయి. వైజాగ్ వెళ్తున్నట్లుచెప్పి కొలంబో ఎందుకువెళ్లినట్లు? ఎలావెళ్లాడు? ఎవరు తీసుకువెళ్లారు? తదితర ప్రశ్నలు తలెత్తడంతో ఆ యువకుడికి సంబంధించి ఈమెయిల్స్ చెక్ చేయడంతో కిడ్నీలు కొనుగోలుచేసే ఏజెంట్లతో సంప్రదింపులు జరిపినట్లు వారి దృష్టికివచ్చింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసు కేసునమోదు చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో కిడ్నీలు కొనుగోలు వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా కరవు కాటకాలు సంభవించి ఆర్థిక ఇబ్బందులు శృతిమించినప్పుడు గత్యంతరం లేకకొందరు అన్నదాతలు కూడా ఈ కిడ్నీలు అమ్ముకుంటున్నారు. కిడ్నీలకు డిమాండ్ కూడా పెరుగుతున్నది. కొన్ని సందర్భాల్లో కిడ్నీలు యాభైలక్షల రూపాయలకుపైగా చెల్లించిన సంఘటనలు కూడా ఉన్నాయంటున్నారు. కిడ్నీ వ్యాధులబారిన పడి రోజురోజుకు కృంగికృశిస్తూ నరకయాతన అనుభవి స్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీచేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబాలుపడుతున్న వేదన అంతాఇంతాకాదు. ఆ పరిస్థితుల్లో తలతాకట్టుపెట్టిఅయినా కిడ్నీలు కొనేందుకు కొందరు ముందుకురావడంతో ఈవ్యాపారులు వారి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని దగాచేస్తున్నారు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధతీసుకొని ఈ అవయవాల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

> తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

> కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు కాని, నటించే మిత్రుడు శత్రువు కన్నా ప్రమాదకరం.



జాన్‌గే

## ప్రజావాక్కు

### ఎవరి కోసం ఆసరా?

టిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన ఆసరా పథకంప్రజలకోసం కాకుండా ప్రభుత్వానికే ఆసరాగా మారిందనిపిస్తోంది. తాజాగా బిఆర్‌ఎస్ ప్రకటించినమేనిఫెస్టోలో ఆసరా పెన్షన్‌ని ఐదేళ్లలో 5016 రూపాయలు, వికలాంగులకు 6016 వరకు పెంచుతామని ప్రకటించడం ఆశ్చర్యం కలిగింది. ఇప్పటికే ఆసరాపథకంలో లక్షల సంఖ్యలో అనర్హులు లబ్ధిపొందడం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పయింది. ఒక్క ఆసరా పథకం వల్లే ధనికరాష్ట్రం కాస్త దివాలా తీసిందనడంలో ఆశ్చర్యమేమి లేదు. రోజురోజుకి డబ్బులు పెంచుకుంటూపోతున్న ఆసరా పథకం ప్రజలకి మాత్రం ఆసరాగా ఉంటుందో లేదో కానీ ప్రభుత్వానికి మాత్రం రోజురోజుకి ఓటు బ్యాంకు పెంచుకుంటూ ఆసరాగా నిలుస్తోందని చెప్పొచ్చు. ప్రభుత్వానికి ఆసరాగా మారిన ఆసరా పథకంలోని లబ్ధిదారుల్ని, పెన్షన్ డబ్బుల్ని ఇప్పటికైనా కుదించి అనర్హుల్ని వెలియవేయకపోతే అతిత్వరలో రాష్ట్రం దివాలా తీయక తప్పదు అనిపిస్తుంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### యుద్ధం వల్ల శాంతికి విఘాతం

యుద్ధాల వల్ల ప్రపంచ మానవాళి జీవితాలు అతలాకుతలం, చిన్నాభిన్నం, అస్తవ్యస్తంఅవుతున్నాయి. యుద్ధాల వల్ల ఆకలికేకలు, మృత్యుఘోష తప్పదు. అయినా మారని మానవత్వం బొత్తిగా మరచిన ఆయా దేశాల నియంతల మూలాన ప్రపంచ మానవాళికి పెనుముప్పు. యుద్ధం అనేది ఆధిపత్య ధోరణికి, అహంకారానికి రాజ్యాధికారానికి ఓ పరాకాష్ఠగా నిలుస్తున్న దయనీయ పరిస్థితి. అర్థం, పర్థం లేని మత చాంధసవాదాన్ని అడ్డంపెట్టుకొని ఒక సిద్ధాంతంఅంటూ లేకుండా టెర్రరిస్ట్ సంస్థలు అనుసరిస్తున్న దుర్మార్గపు ఆగడాలు, కిరాతక ఎత్తుగడలు ప్రపంచ మానవాళికి పెనుశాపంగా మారిన వైనం. ఇలా గతంలో జపాన్, ఇరాన్, అఫ్గానిస్థాన్, పాలస్తీనా, పాకిస్థాన్ ఈ మధ్య కాలంలో ఉక్రెయిన్, గాజా, హమాస్ వంటి పలు దేశాలు ఈ యుద్ధోన్మాదానికి బలిఅయినవే.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### గీతకార్మికులను ఆదుకోవాలి

పల్లెల్లో గీత కార్మికులు ఈ వృత్తిని నమ్ముకుని ఎక్కువగా ఉన్నారు. పూర్వం ఈ వృత్తికి గౌరవ మర్యాదలు మెండుగా ఉండేవి. నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్ని కాపాడలేకపోవటమే కాక గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. నేటి గీతకార్మికుల స్థితిగతులు ఛిద్రమై, అస్తవ్యస్తంగా ఉన్నాయి.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సేంద్రియ సాగును చేపట్టాలి

దేశంలో ప్రస్తుతం వ్యవసాయరంగం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. దీనికితోడు తెలంగాణలో రసాయనఎరువుల వాడకంవిపరీతంగా పెరిగింది. దేశంలో అత్యధికంగా క్రిమిసంహారక మందులను వినియోగించే రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచిందని ఇటీవల పలు సర్వేలు వెల్లడించాయి. దీనికి కారణం సేంద్రియ సాగువల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకుఅవగాహన లేకపోవడం, ఇలాంటి సాగును అవలంభిస్తున్న కర్షకులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలు అందకపోవడం మరో కారణం. తెలంగాణ ఏర్పడ్డాక సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. అలాగే పంటలను పండించడానికి రసాయన ఎరువుల వాడకం కూడా అధిక మొత్తంలో ఉంది. విషపూరిత క్రిమిసంహారక పురుగు మందులను ఉపయోగించడం వల్ల ప్రాణాలకే ప్రమాదముంది. కావునా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సేంద్రియ సాగును చేపట్టి రైతులను ఆదుకోవాలి.

-కూరపాటి శ్రావణ్, జనగామ జిల్లా

### నేటి భారతంలో బాగోతం

అక్షరాస్యతతో విజ్ఞానస్పృహ పెరిగినప్పుడే సత్పౌరులుగా మారినప్పుడేఅవినీతిని అంతంచేయవచ్చు. మూఢనమ్మకాలను తరిమి కొట్టవచ్చు. ఓటు ఆయుధాన్ని సరైన రీతిలో వాడుకోకుంటే తోడేలును గొర్రెల మందలకు కాపలా పెట్టినట్లే ఉంటుంది. చట్టాలు చుట్టాలైనప్పుడు ఆచరణలోఅసలే లేనప్పుడు రాష్ట్రపతి ఆమోద ముద్రఎన్నింటికివేస్తే మాత్రం ఏమిలాభం. ఆదాయానికి మించి ఖర్చుపెట్టి ఖజానా ఖాళీ చేసి అడ్డగోలుగా అప్పులు చేయడం కాదు. పన్నులమీద పన్నులువేసి ప్రజల నడ్డి విరచడం సరైంది కాదు. ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడమే ఆర్థిక మాంద్యానికి కారణం. సంక్షేమ కార్యక్రమాల పేరుతో ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడం బాగాతెలుసు. దారిద్ర్య దిగువరేఖలో ఉన్న వారందరికీ సంక్షేమ ఫలాలు అందని ద్రాక్ష పళ్లు అయ్యాయి. లక్షల కోట్లకు లెక్కలు లేవు. ఆడిట్ అంతకన్నా లేదు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### సభ్యసమాజానికే మాయని మచ్చ

ఈమధ్యకాలంలో కొందరు నాయకులు వాడుతున్న అనారోగ్యకర, వికృత పదజాలం, వ్యక్తిగత దూషణలు శృతిమించిపోతున్నాయి. ముఖ్యంగా మహిళలను కించపరిచేలా, వారి హోదాకు, కీర్తి, ప్రతిష్ఠలకు భంగం కలిగేలా కొందరు నాయకులు చేస్తున్న వెకిలి చేష్టలు అసభ్యకరమైన విమర్శలు, తిట్ల పురాణాలు యావత్తు మహిళా లోకానికి ఒక మాయని మచ్చ వంటివి.

-బి.మధుపాళి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

# అన్ని పార్టీలకు రైతే ప్రధాన అజెండా!

*గతంలో కంటే తెలంగాణ వ్యవసాయ రంగంలో కొంత మార్పు వచ్చిన మాట వాస్తవం. పెట్టుబడి సహాయం కింద నేరుగా రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు చొప్పున నగదును అందిస్తున్న పథకం. దాదాపు సంవత్సరానికి 1500 కోట్ల రూపాయలు సుమారు కోటి 40 లక్షల ఎకరాలకు రైతు బంధువు అందిస్తుంది. కానీ రైతుబంధుకు పరిమితి లేకపోవడంతో భూమి ఎంత ఉన్నా, సాగు చేసినా, చేయకున్నా ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడంతో సంవత్సరానికి సుమారు 700 కోట్ల రూపాయలు సాగుచేయని భూములకు, ఆర్థికంగా అభివృద్ధి చెందిన పట్టాదారులకు ఇస్తున్నట్లు అంచనా. కేవలం 10 ఎకరాలలోపు సాగు చేసిన భూములకు మాత్రమే వర్తింపచేయాలి.*

పులిరాజు

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. నవంబర్ 30వ తేదీన రాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు అడిగే పనిలోపడ్డాయి. ఓట్లను ఆకర్షించే వివిధ రకాల పథకాలను ప్రకటిస్తున్నాయి. అది ఆచరణ సాధ్యమా? కాదా? అని కూడా చూడడం లేదు. అన్ని పార్టీలకు అధికారమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నాయి. దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ నూటికి 70శాతం మంది వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు. ఈ డబ్బైశాతం మంది ఓట్లు ప్రధానమైనవి. రాష్ట్రంలో సుమారు 70లక్షల మంది పట్టా రైతులు ఉన్నారు. సుమారు 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కాబట్టి 90 లక్షల కుటుంబాల ఓట్లు ప్రభుత్వ ఏర్పాటుకు కీలకం కానున్నాయి. కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు పోటాపోటీగా హామీలు ఆకర్షణీయమైన పథకాలతో రైతులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా వ్యవసాయ రంగం పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడ ఉంది. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా 1995 నుండి 2021 వరకు 3,86,250 మంది రైతులు, తెలంగాణ వ్యాప్తంగా 1995 నుంచి 2021 వరకు 32,460 మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. కానీ 2022 సంవత్సరం రైతు ఆత్మహత్య వివరాలు ఇప్పటివరకు వెల్లడించలేదు. ప్రతిరోజు దాదాపుగా రెండువేల మంది వ్యవసాయరంగాన్ని వదిలిపెట్టి ఇతర రంగాలకు వలసపోతున్నారు. మిగతావారు కూడా ఇతర మార్గాలు లేక వ్యవసాయం కొనసాగిస్తున్నారు. ఇతర రంగాల్లో పనిచేసే వారందరూ వారి పిల్లలు అదే రంగంలో కొనసాగాలని కోరుకుంటారు. కానీ వ్యవసాయదారులు మాత్రం వారి పిల్లలు వ్యవసాయంలో కొనసాగవద్దని కోరుకుంటారు. రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల ముందు 'రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు' అని తూతూ మంత్రంగా ఆయా పార్టీలు వ్యవసాయ రంగ సమస్యలన్నీ మా ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని వారి వారి మేనిఫెస్టోలో పెడుతూ ఉపన్యాసాలు ఇస్తూ ఎన్నికల ముందు వాగ్దానాలు చేస్తూ తర్వాత మేనిఫెస్టోలోని అంశాలను, ఎన్నికల వాగ్దానాలను, ఉపన్యాసాలు మరిచి పార్టీ ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ రైతులను, రైతులకు ఇచ్చిన హామీలను మర్చిపోతుండడం సహజంగా మనకు ప్రతిసారి కనబడుతున్న దృశ్యం. దేశంలోగాని, రాష్ట్రంలో గాని ఇప్పటివరకు వ్యవసాయ విధానం లేకపోవడం చాలా బాధాకరం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా అదేవిధంగా దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన స్వామినాథన్ కమిషన్ లాంటి కమిషన్ సిఫారసులు అమలు చేయకపోవడం దురదృష్టకరం. తెలంగాణ నూతన రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సమితి ప్రస్తుతం (భారత రాష్ట్ర సమితి) వ్యవసాయ రంగంలో కొన్ని పథకాలు ప్రవేశపెట్టింది. ఉదాహరణకు రైతుబీమా, రైతుబంధు, 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంట కొనుగోలు కేంద్రాలు, రైతు రుణమాఫీ లాంటి పథకాలు ప్రవేశపెట్టడంతో గతంలో కంటే తెలంగాణ వ్యవసాయ రంగంలో కొంత మార్పు వచ్చిన మాట వాస్తవం. పెట్టుబడి సహాయం కింద నేరుగా రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు చొప్పున నగదును అందిస్తున్న పథకం. దాదాపు సంవత్సరానికి 1500 కోట్ల రూపాయలు



సుమారు కోటి 40 లక్షల ఎకరాలకు రైతు బంధువు అందిస్తుంది. కానీ రైతుబంధుకు పరిమితి లేకపోవడంతో భూమి ఎంత ఉన్నా, సాగు చేసినా, చేయకున్నా ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడంతో సంవత్సరానికి సుమారు 700 కోట్ల రూపాయలు సాగు చేయని భూములకు, ఆర్థికంగా అభివృద్ధి చెందిన పట్టాదారులకు ఇస్తున్నట్లు అంచనా. కేవలం 10 ఎకరాలలోపు సాగు చేసిన భూములకు మాత్రమే వర్తింపచేయాలి. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు పట్టా పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు ఏ కారణం చేతనైనా చనిపోతే ఐదులక్షల రూపాయలు బీమా సంస్థలు చెల్లిస్తున్నాయి. కానీ తెలంగాణ జిల్లాలో చిన్నసన్నకారు రైతుల భూములు కుటుంబ పెద్ద అయినా తండ్రి లేదా తల్లి పేరు మీదనే భూముల పట్టాలు ఉంటాయి. వాళ్ల కొడుకులు వ్యవసాయం చేస్తూ అప్పుల బాధతో ఆత్మహత్యలు, వివిధ కారణాల చేత చనిపోయిన వీరికి బీమా వర్తించదు. కాబట్టి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొని కుటుంబంలో అర్హులైన ప్రతి వ్యవసాయదారునికి రైతు బీమాను వర్తింపచేయాలి. బీమా వయస్సు 18 నుంచి 75 సంవత్సరాలకు పెంచాలి. బ్యాంకులలో వ్యవసాయ కోసం చేసిన పంట రుణాలను ప్రభుత్వాలు ఏకకాలంలో మాఫీ చేయకపోవడంతో చాలా మంది రైతులు డిఫాల్టర్‌గా మిగలడంతో ఇవాళ బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడానికి ససేమిరా అంటున్నాయి. ఏ ప్రభుత్వమైనా పంట రుణాలను ఏకకాలంలో మాఫీచేసి వడ్డీలేని రుణాలనుఇవ్వాలి. దేశవ్యాప్తంగా సుమారు 600 రకాల పంటలు పండిస్తున్నా కేవలం 22 రకాల పంటలకు మాత్రమే నామమాత్రంగా మద్దతు ధరను ప్రకటిస్తున్నాయి. ఈ మద్దతు ధరతో కనీసం పెట్టుబడులు కూడా రాకపోవడంతో అప్పులపాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంగతి మనం నిత్యం పత్రికలలో చూస్తూనే ఉన్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధరకు, రాష్ట్రప్రభుత్వంబోనస్ రూపంలో ఇచ్చే అవకాశం మన రాజ్యాంగం కల్పించింది. అన్ని పంటలకు మద్దతు ధరతోపాటు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు వెయ్యి రూపాయల చొప్పున బోనస్ రూపంలో ఇస్తే రైతులకు లాభం జరుగుతుంది. వాస్తవ సాగుదారులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ప్రతి వస్తువుకు బీమాపథకం ఉన్న మనదేశంలో ఎండనక, వాననక, కుటుంబం అంతా ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయినప్పుడు ఆ రైతును ఆదుకునే బీమా వ్యవస్థ లేకపోవడంతో రైతులు ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో పంట నష్టపోయిన ఒక నెలలోపు ఆ పంట నష్టాన్ని అంచనా వేసి రైతు యూనిట్‌గా నష్టపరిహారం చెల్లించే ఒక సమగ్రమైన వ్యవస్థను రూపొందించాలి. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సుమారు20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వీరు వాస్తవ సాగుదారులు. వీరిని రైతులుగా గుర్తించి అన్ని రకాల ప్రభుత్వ స్కీములను వర్తింపచేయాలి. కౌలు రేటును నియంత్రించాలి. టిఆర్‌ఎస్ మాత్రం రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్రరైతులందరు తమ వైపే ఉన్నారని ధీమాతో ఉంది. కానీ రైతుబంధు దశలవారీగా 16వేల రూపాయలకు పెంచుతామని, రైతుబీమా తరహాలో అర్హులైన పేదలకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని, గతంలో కొనసాగించిన పథకాలను యథావిధిగా కొనసాగిస్తామని వారి మేనిఫెస్టోలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 10 ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉంది. ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని పట్టుదలతో రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని, రైతుభరోసా కిందయేడాదికి 15వేలరూపాయలు చెల్లిస్తామని అలాగే కౌలు రైతులకు కూడా ఈ భరోసా పథకాన్ని వర్తింపచేస్తామని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని, 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, పంటల బీమా పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. బిజెపి పార్టీ మాత్రం ఇప్పటివరకు మేనిఫెస్టో విడుదల చేయలేదు. అన్ని రాజకీయ పార్టీలు ఎవరికి వారే మేమే అధికారంలోకి వస్తామంటూ రైతుల ఓట్లమీద భరోసాతోఉన్నాయి. రైతులకు అత్యధికంగా ఉపయోగపడే పథకాలు ఆ పథకాలను నెరవేర్చగలిగే పార్టీలకే ఓట్లువేస్తామని రాష్ట్రరైతాంగం ఆలోచనలో ఉన్నారు. రాష్ట్ర రైతాంగం ఏపార్టీకిపట్టం కట్టనుందో వేచిచూడాలి. ●

# లద్దాక్ ఎన్నికలు బిజెపిపై ప్రతికూల ప్రభావం?

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మొన్న జరిగిన 'లద్దాక్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్నికల్లో బిజెపి చిత్తుగా ఓడిపోయింది. నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి విజయదుందుభి మోగించింది. మొత్తం 30 స్థానాల్లో నాలుగు నామినేటెడ్ స్థానాలు పోగా మిగిలిన26 సీట్లలో బిజెపి కేవలం రెండుస్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. మిగతా 22స్థానాలను కాంగ్రెస్ కూటమి గెలుచుకొని విజయబావుటా ఎగరవేసింది. ఇది రానున్న ఎన్నికలకు శుభసూచకం కానుందని విపక్షాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇప్పటికే ఈప్రాంతంలో బిజెపికి ఒక యంపి కూడా ఉన్నారు. అయినా ఏ మాత్రం ఎన్నిక ఫలితాలపై ప్రభావం చూపించలేకపోవడం విచిత్రం. లేదా బిజెపిమాటలను స్థానికులు విశ్వసించలేదని అనుకోవచ్చా? బిజెపి ప్రభుత్వం 2019లో జమ్మూకాశ్మీర్‌కు ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా పార్లమెంటులో తనకున్న తిరుగులేని మెజార్టీతో బిజెపి విడదీసింది. ఇప్పటికే నాలుగేళ్ల గడిచిపోయింది. అయినా బిజెపి స్థానికప్రజల్లో విశ్వాసాన్ని పొందలేకపోయింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వెలువడిన ఫలితాలను బట్టి చూస్తే స్థానికులకు బిజెపిపై ఇంకా ఆగ్రహం చల్లారలేదని స్పష్టంగా అర్థమవుతుంది. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాతే లద్దాక్‌లో అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని అని బిజెపి ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం కూడా చేసింది. కానీ స్థానిక ప్రజలు ఆర్టికల్ 370 రద్దుచేయడంతో తమకు న్యాయబద్ధంగా దక్కాల్సిన సహజ వనరులు, ఉద్యోగాల మీద తమహక్కులను అయిష్టంగా, బలవంతంగా వదులుకోవాల్సివచ్చిందని ఆవేదన చెందారు. ఇదే విషయాన్ని నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి విస్తృతంగా ప్రచారం చేసింది కూడా. ప్రజలు ఈ వాదానికే ఎక్కువ విలువనిచ్చినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. బిజెపి ఈ ఎన్నికల్లో గెలుపుకోసం అనేకమంది కేంద్రమంత్రులను ప్రచారంలోకి దించింది. గెలుపుకోసం అనేక వాగ్దానాలను చేసింది. కనీసం 10 స్థానాలైనా దక్కకపోతాయా అని బిజెపి అంచనా వేసింది. కానీ ఈ ఫలితాలు బిజెపిని తీవ్ర నిరాశకు గురిచేసింది. ఒకవేళ ఈ ఎన్నికల్లో బిజెపి గెలిచి ఉంటే ముస్లిం మెజార్టీ ఉన్న కార్గిల్ ప్రాంతంలోకి బిజెపి చొచ్చుకుని వచ్చి విజయ ఢంకా మోగించిన ఘనత దక్కించుకొనేది. ముస్లిం జనాభా అధికంగా ఉన్న కార్గిల్ ప్రాంతంతోపాటు బౌద్ధులు అధికంగాఉన్న ఇతరజిల్లాలతోకూడిన లద్దాఖ్‌లలో ఈ ఓటమి బిజెపికి పెద్ద ఎదురుదెబ్బే తగిలింది. ఇండియా కూటమి విజయం భవిష్యత్తు ఎన్నికలకు పునాదులు పడ్డట్టేనని విమర్శకులు భావిస్తున్నారు. ఈ ఎన్నికల కోసం దేశంలో వివిధ ప్రాంతాలలో బతకడానికి వలసపోయిన స్థానికులు సైతం తిరిగివచ్చి తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. తమ ప్రజాభిష్టాన్ని ఓట్లద్వారా స్పష్టంగా వ్యక్తంచేశారు. ఓటింగ్ 78 శాతం నమోదు కావడం స్థానికులు ఈ ఎన్నికలను ఎంత సవాల్‌గా తీసుకున్నారో అర్థమవుతుంది. ఇక్కడ జరిగిన ఓటింగ్ శాతం, అలాగే ఓటింగ్ సరళిని పరిశీలిస్తే ఈ ప్రాంతంలో ఎంతో కాలంగా స్థిరనివాసంగా ఉంటున్న ముస్లింలు, బౌద్ధులు, షియా మతస్తులు, సున్ని మతస్తులు ఎటువంటి జాతి విభేదాలు లేకుండా ఐక్యంగా తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు ఉమ్మడిగా ఒక్కటే బలంగా కోరుతున్నారు. తమభూములు స్థానికులకు మాత్రమే దక్కాలి. అలాగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు స్థానికులకే దక్కాలి. తమదైన విలక్షణ సంస్కృతిని, పర్యావరణాన్ని పరిరక్షించాలి. అందుకు అవసరమైన రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చెప్పినట్లుగా తమకు ప్రత్యేక ప్రతిపత్తిని ఇవ్వాలని గత నాలుగేళ్లుగా బౌద్ధులు, ముస్లింలు, కలిసి ఇక్కడ ఐక్యంగా ఉద్యమాలు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం వారి ఆకాంక్షలను పట్టించుకోవడం లేదు. తిరిగి తమను జమ్మూకాశ్మీర్‌లోకలపాలి. లద్దాకు పూర్తిస్థాయిలో రాష్ట్రహోదా కల్పించాలని వారు ఎడతెగకుండా ఉద్యమాలు చేస్తున్నారు. ఈ స్థానిక అవసరాలు, ఆకాంక్షలతోపాటు అనేక ఇతరఅంశాలు ఎన్నికల ముందు ఓటర్ల ప్రవర్తనా తీరులపై విభిన్నంగా పనిచేసిఉండవచ్చు. బిజెపి ఏలుబడిలో గతనాలుగేళ్లలో శాంతిభద్రతల పరిస్థితులలో పెద్దగా మార్పులు రాలేదని స్థానికులు అంటున్నారు. ఇటీవల జమ్మూకాశ్మీర్‌లో చోటుచేసుకున్న అతిపెద్ద ఉగ్రవాద చర్యలతో సహా అన్ని సంఘటనలు శాంతిభద్రతలు సజావుగా లేవని స్పష్టంగా చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల చొరబాట్లు కూడా పూర్తిగా ఆగలేదు. ఇంటర్‌నెట్‌ను నెలల తరబడి నిలిపివేయడం, సైనికుల భారీ బందోబస్తుతో అడుగడుగునా కంచెల నిర్మాణాలతో పాక్షిక, దీర్ఘకాల కర్ఫ్యూలతో ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని చెప్పలేం. దేశ, విదేశీ జర్నలిస్టులపై అనేక ఆంక్షలు ఇప్పటికే కొనసాగుతున్నాయి. సాధారణ పరిస్థితుల్లో స్థానిక ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా సంచరించగలిగే వాతావరణం, అవకాశాలు ఉన్నప్పుడు మాత్రమే శాంతి నెలకొనినట్లుగా భావించాలి. గత ఐదేళ్లుగా కేంద్రపాలనలో ఉన్న జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం లేదు. ఈ అంశంలో ఎప్పుడు ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్ణయం తీసుకుంటారో తెలియదు. ఇప్పటికే డీలిమిటేషన్ ప్రక్రియ ముగిసింది. రెండుసార్లు ఓటర్ల జాబితాలు సవరణలు చేసినప్పటికీ అసెంబ్లీని పునరుద్ధరించే విషయంలో కేంద్రం ఎందుకు జాప్యం చేస్తున్నదో అర్థం కావడం లేదు. ●

# విద్యావ్యవస్థను వెంటాడుతున్న నిధుల కొరత

డా.ముచ్చుకోట సురేష్ బాబు

విద్య అనేది దేశం అభివృద్ధిలో కీలకమైన అంశం. భారతదేశం వివిధ ఆర్థిక విధానాల ద్వారా దాని విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి కృషిచేస్తోంది. భారత ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్‌లో గణనీయమైన భాగాన్ని విద్యకు కేటాయిస్తుంది. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యకు సంబంధించిన కేటాయింపులు ఉన్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయుల వేతనాలు, ఇతర విద్యా కార్యక్రమాలకు నిధుల కోసం ఈ కేటాయింపులు అవసరం. దేశంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 12,94,793 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో 1,18,128 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. భారతదేశం మొత్తం 9,30,531 మంది బడి బయట పిల్లలున్నారు. విద్యపై మొత్తం ప్రభుత్వ వ్యయం సరిపోదు. వనరుల నిబద్ధత కంటే చాలా వెనుకబడి ఉంది. విద్యాకమిషన్ సిఫార్సు తర్వాత కొన్ని విధాన పత్రాలలో విద్యపైమొత్తం ప్రభుత్వ వ్యయం జిడిపిలో ఆరుశాతం నిబంధనను పునరుద్ఘాటించారు. విద్యపై కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తుతం శాతం 2.5, అలాగే విద్యపై జిడిపి శాతం 0.37కంటే తక్కువగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విద్యారంగానికి బడ్జెట్‌లో యేడాదికి కోత విధిస్తున్నాయి. ఆర్టీఈ సరిగా అమలు చేయకపోవడానికి ఇదే ప్రధాన కారణం. సర్వశిక్షా అభియాన్ అనేది నాణ్యమైన ప్రాథమిక విద్యకు సార్వత్రిక ప్రాప్యతను అందించడానికి ఉద్దేశించిన ఒక ప్రధాన కార్యక్రమం. పాఠశాలల నిర్మాణం, ఉపాధ్యాయుల నియామకంతోసహా ప్రాథమిక విద్యలో ఎస్ఎస్ఏ గణనీయమైన మెరుగుదలకు దారితీసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలునిధులు సమకూర్చి మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమం, పాఠశాల విద్యార్థులకు సక్రమంగా హాజరుకావడానికి పోషకాహారాన్ని మెరుగుపరచడానికి ఉచిత భోజనాన్ని అందిస్తుంది. మధ్యాహ్న భోజన పథకం డ్రాప్ అవుట్ రేట్లు తగ్గించడంలో, విద్యార్థుల ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ అనేది సెకండరీ విద్య నాణ్యత పెంపొందించడంపై దృష్టి సారించే కేంద్ర ప్రాయోజిత పథకం. ఇది మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయ శిక్షణ, పాఠ్యాంశాల మెరుగుదల కోసం నిధులను అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర సహకారంతో కేంద్ర ప్రాయోజిత పథకం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన జాతీయ కార్యక్రమం అమలు చేయబడుతోంది. సమగ్ర శిక్ష కింద మద్దతు పొందిన ప్రాథమిక తరగతుల్లో చదువుతున్న ప్రతి చిన్నారికి, ప్రతిపాఠశాల రోజు సూచించిన శక్తి ప్రోటీన్‌లతో కూడిన వేడిగా వండిన మధ్యాహ్న భోజనం అందించబడుతుంది.



1 నుంచి 8వ తరగతి వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఉచితంగా ఆహారధాన్యాలను అందచేస్తుంది. వంటఖర్చు, వంటసిబ్బందికి గౌరవవేతనం చెల్లింపు, కేంద్రం, రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో పంచుకుంటాయి. డిఈవోలు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు రేషన్ పంపిణీకి సంబంధించిన సమయపాలన, అర్హతలను నిర్ధారించడానికి ఉన్న మార్గదర్శకాలను పాటించలేదని కాగ్ రిపోర్టు చెబుతుంది. ఇది మహమ్మారి కాలంలో అర్హులైన విద్యార్థులందరికీ పొడి రేషన్ సరఫరా, పంపిణీలో జాప్యానికి దారితీసింది. సరఫరా చేయబడిన పొడి రేషన్ నాణ్యతను నిర్ధారించడానికి నాణ్యత నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయబడలేదు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారాన్ని ఆలస్యం చేసింది. విద్యావ్యవస్థ అంతటా ఖాళీలు ఉన్నాయి. సామర్థ్యం, ప్రేరణ కలిగిన అధ్యాపకులు లేకుండా ఉపాధ్యాయ విద్య శిక్షణ మెరుగుపడుతుందని ఆశించలేం. నిర్ణయాధికారాన్ని, వికేంద్రీకరించడానికి నిధుల పంపిణీ, నిజమైన నిర్ణయాధికారం అవసరమని ప్రపంచ బ్యాంకు విస్మరించింది. ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీని అధికంగా ఉపయోగించడం, సాంకేతి కత పాలనసవాళ్లను పరిష్కరించలేదు. కానీ అది వాటిని దాట వేసింది. ప్రామాణిక మదింపుల ద్వారా కొలతపై అతిగా ఆధార పడటం, సమయం వనరులను వృధా చేసే ప్రామాణిక అంచనాల కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని పరీక్షించడానికి ప్రోగ్రామ్ డబ్బును ఖర్చు చేస్తుంది. యూజిసి, ఎఐసిటిఈతోసహా వివిధ కార్యక్రమాల ద్వారా భారత ప్రభుత్వం ఉన్నత విద్యకు మద్దతు ఇస్తుంది. స్కాలర్‌షిప్ లు, గ్రాంట్లు, పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమాలు వివిధ ఉద్యోగ వర్గాల కోసం వ్యక్తులకు శిక్షణ అవగాహన కల్పించడానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తాయి. భారత దేశంలో ఆర్థిక విధానాలలో విద్య ప్రైవేట్‌రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కూడా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వాములు విద్యలో మౌలిక సదుపాయాలు, సామర్థ్యాన్ని పెంచడానికి ఉపయోగించబడతాయి. ఎస్సీ, ఎస్టీ, ఓబిసి వారితోసహా ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల విద్యార్థులకు మద్దతుగా ప్రభుత్వం వివిధ స్కాలర్‌షిప్‌లు ఆర్థిక సహాయ కార్యక్రమాలను అందిస్తుంది. పాఠశాలలు, కళాశాలలకు ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించడం వంటి సాంకేతిక మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టడంద్వారా ప్రభుత్వం డిజిటల్ విద్యను ప్రోత్సహించింది. విద్యారం గంలో పరిశోధన, అభివృద్ధిలో పెట్టుబడి కూడా ఆర్థికవిధానంలో ఒకభాగం. పరిశోధన ప్రాజెక్టులు, ఆవిష్కరణలు, కొత్త విద్యాసాంకేతికతల అభివృద్ధికోసం నిధులు కేటాయించబడతాయి. పరిశోధన, అభివృద్ధి కోసం స్పష్టమైన జాతీయ దృష్టి ఏర్పర్చుకోవడం, స్థిరమైన నిధులు, విధానాలు మద్దతుతో భారత దేశం వివిధ రంగాల్లో పురోగతి సాధించడంలో సహాయపడుతుంది. జిడిపిలో 2.7శాతం ఖర్చుచేస్తున్న యూఎస్‌తో పోలిస్తే భారత దేశం పరిశోధనపై ప్రభుత్వవ్యయం జిడిపిలో చాలా 0.9శాతం తక్కువ. అత్యాధునిక పరిశోధనా ఫలితాల్లో భారతదేశం చాలా వెనుకబడి ఉండడంలో ఆశ్చర్యం లేదు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com





# పరువునష్టం కేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించిన రాహుల్‌గాంధీ

**ముంబయి, అక్టోబరు 17:** ప్రముఖ సామాజికవేత్త, సీనియర్ పాత్రికేయురాలు గౌరీలంకేష్ హత్యకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంస్థకు సంబంధం ఉందంటూ చేసిన వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బాంబే హైకోర్టు తలుపు తట్టారు. గౌరీలంకేష్ హత్య నేపథ్యంలో 2017లో తనపై దాఖలైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ వేశారు. ఈ మేరకు 2019లో బోరివలి మెజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. సిపిఐ కార్యదర్శి సీతారాం ఏచూరితోపాటు తనను తప్పుగా ఈ కేసులో నిందితుడిగా చేర్చారని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా గౌరీలంకేష్ హత్య తర్వాత సీతారాం ఏచూరి వేరే చోట, వేరే సమయంలో ప్రకటన చేశారనే విషయాన్ని ప్రస్తావించారు. కాగా, గౌరీలంకేష్ 2017 సెప్టెంబర్ 5న బెంగళూరులోని తన ఇంటి ముందే దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. మతపరమైన విమర్శలు చేస్తున్నారనే భావనతో గౌరీలంకేష్‌ను హిందూ అతివాద భావజాలం ఉన్న కొందరు కాల్చి చంపారు. ఈ హత్యలు జరిగిన 24 గంటల్లోనే రాహుల్ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడే వారెవరిపై ఒత్తిడి చేస్తారని దాడులు జరిపి చంపేస్తారని ఆరోపించారు. మరోవైపు ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం ఉన్న వ్యక్తులే జర్నలిస్టును హత్య చేశారని ఏచూరి ఆరోపించారు. గౌరీ లంకేష్ హత్యను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో ముడిపెట్టారని ఆరోపిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త, న్యాయవాది ధృతిమాన్ జోషి రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, సీతారాం ఏచూరిపై ఐపిసి సెక్షన్ 499, 500 ప్రకారం ఫిర్యాదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి ప్రకటనలు చేయడం ద్వారా ప్రజల దృష్టిలో ఆర్‌ఎస్‌ఎస్ పరువును తగ్గించడమే అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా 2019 ఫిబ్రవరి 18న మజ్‌గావ్ జిల్లా కోర్టు గాంధీతోపాటు ఏచూరికి సమన్లు జారీ చేసింది. వీరిద్దరూ 2019 జులై 4న కోర్టుకు హాజరై బెయిల్ కోసం ప్రయత్నించారు. మరుసటి రోజే సీతారాం ఏచూరి వేర్వేరు ప్రదేశాలు, సమయాల్లో చేసిన వ్యాఖ్యలని చెబుతూ, దీనిపై ఉమ్మడి విచారణ జరగడం సరికాదని అన్నారు. తనపై నమోదైన ఫిర్యాదును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. అయితే నవంబర్ 23, 2019న మెజిస్ట్రేట్ రాహుల్, ఏచూరి పిటిషన్లను తోసిపుచ్చింది. వ్యక్తులు వేరైనా చేసిన ప్రకటనలు ఒకటేనని, నిందితుల ఉద్దేశం ఆర్‌ఎస్‌ఎస్‌ను కించపరచడమేనని కోర్టు పేర్కొంది. ఈ తీర్పును సవాల్ చేస్తూనే నేడు కాంగ్రెస్ నేత బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

# శివకాశిలో భారీ పేలుళ్లు.. 10 మంది మృత్యువాత

**చెన్నై, అక్టోబరు 17:** విరుదునగర్ జిల్లా శివకాశీలోని రెండు బాణాసంచా తయారీ కేంద్రాల్లో వరుస భారీ పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 9 మంది పరిస్థితి విషమంగా ఉంది. గ్రామ శివార్లలో ఉన్న ఒక బాణాసంచా తయారీకేంద్రం, దానికి ఆనుకుని ఉన్న బాణాసంచా విక్రయ కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం ఈ అగ్నిప్రమాదం జరిగింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శివకాశీ సమీపంలోని రెంగపాలయంలో ఒక బాణాసంచా తయారీ కేంద్రం నడుస్తోంది. ఆ



కేంద్రానికి ముందువైపు ఉన్న షాపులో బాణాసంచా అమ్మకాలు జరుతాయి. దీపావళి పండుగ దగ్గర పడుతుండడంతో భారతీ బాణాసంచాను నిల్వ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఆ షాపులో బాణాసంచా కొనుగోలు చేసిన కొందరు ఆ షాపు ముందు వాటిని కాల్చడంతో ఒక క్రాకర్ మండుతూ ఆ షాపులోకి దూసుకెళ్లింది. దీంతో మంటలు వ్యాపించి బారీ పేలుళ్లు సంభవించాయి.

# 2040 నాటికి చంద్రుడిపైకి తొలి భారతీయుడు
## శాస్త్రవేత్తలకు మోడీ సూచన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17:** మరో 17 ఏళ్లలో ఓ భారతీయుడు చంద్రుడిపై కాలుమోపేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రధాని మోడీ శాస్త్రవేత్తలకు సూచించారు. ఇక సొంతంగా భారత అంతరిక్ష కేంద్రాన్ని కూడా నిర్దేశించుకోవాలన్నారు. ప్రతిష్ఠాత్మక లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ శాస్త్రవేత్తలను సూచించారు. మరో పదేళ్లలో భారత్ అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, 2023 నాటికి చంద్రుడి తొలి భారతీయుడు అడుగు పెట్టాలన్న లక్ష్యం పెట్టుకోవాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా మొట్టమొదటి వెహికల్ డెవలప్‌మెంట్ ఫ్లైట్(టీవీ-డీ1) క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ను అక్టోబరు 21న పరీక్షించనున్నారు. ఆ కార్యక్రమ సన్నద్ధత, ప్రయోగ ఏర్పాట్లపై ప్రధాని మోడీ నేతృత్వంలో మంగళవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భవిష్యత్ అంతరిక్ష పరిశోధనా ప్రయోగాల దిశగా శాస్త్రవేత్తలు కృషి చేయాలన్నారు. చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్1 విజయాలు అందించిన ఉత్సాహంతో భారత్ అంతరిక్ష కేంద్రం ఏర్పాట,2024 నాటికి చంద్రుడిపైకి తొలి భారతీయుడిని పంపిచే విధంగా ప్రయోగాలు చేపట్టాల్సి అని మోడీ శాస్త్రవేత్తలకు సూచించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. 2025 నాటికి గగయాన్‌లో మిషన్‌ను ప్రయోగించేందుకు జరుగుతున్నాయి. ఇందుకోసం 20 ప్రధాన పరీక్షలను నిర్వహించనున్నారు. మొట్టమొదటి క్రూ ఎస్కేప్ సిస్టమ్ పరీక్షను అక్టోబరు 21న చేపట్టనున్నారు. పరీక్షలో భాగంగా మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి పంపడం, దానిని సముద్రంలో పడేలా చేయడం అనంతరం మాడ్యూల్‌ను స్వాధీనం చేసుకుని పునర్వినియోగానికి సిద్ధం చేయడం వంటివి చేపట్టనున్నారు. నౌకదళం ఇప్పటికే మాడ్యూల్‌ను తిరిగి పొందేందుకు అవసరమైన మాక్ ఆపరేషన్లను చేపట్టంది. అంతరిక్షంలో వ్యోమనౌక సమస్యను ఎదుర్కొంటూసిబ్బందిని తిరిగి భూమికి తీసుకురావడంలో ఈ టెస్టు సాయపడనుంది. ఈ గగన్‌యాన్ మిషన్ విజయవంతమైతే.. భారత్ చేపట్టే మొదటి మానవసహిత అంతరిక్షయాత్ర ఇదే కానుంది. ఈ మిషన్‌తో ముగ్గురు వ్యోమగాములను అంతరిక్షంలో పంపి .. ఏడు రోజుల తర్వాత వారిని తిరిగి భూమికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో భారత్ తొలి వ్యోమగామి రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లినప్పటికీ రష్యాలోని రాకెట్ లాంచింగ్ సెంటర్ నుంచి ఆయన వెళ్లడం గమనార్హం.



# స్వలింగ జంటలపై వివక్ష వద్దు: సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** స్వలింగ సంపర్కుల వివాహాల చట్టబద్ధత విషయంలో దాఖలైన పిటిషన్లపై దేశ సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్



నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం, ఈ పిటిషన్లపై నాలుగు వేర్వేరు తీర్పులు ఇచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. స్వలింగ సంపర్కం అనేది కేవలం పట్టణాలు లేదా సమాజంలో ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమైనదే అభిప్రాయాన్ని వీడాలని కోర్టు తెలిపింది. లైంగిక ధోరణి ఆధారంగా వ్యక్తుల పట్ల వివక్ష చూపకూడదని న్యాయస్థానం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఈ కేసులో మొత్తం నాలుగు తీర్పులను ఇవ్వనున్నట్లు దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తెలిపారు. కోర్టులు చట్టాలను రూపొందించవని, కానీ వాటిని అర్థం చేసుకుని అమలు చేస్తాయని సిజెఐ చెప్పారు. ఇక వివాహ వ్యవస్థ అనేది 'స్థిరమైనదని, దాన్ని మార్చలేమని' అనుకోవడం సరికాదన్నారు. స్వలింగ సంపర్కుల కోసం ప్రత్యేక వివాహ చట్టాన్ని తీసుకురాకపోతే, మనం మళ్లీ స్వాతంత్ర్యానికి పూర్వపు స్థితికి వెళ్లినట్లేనని అన్నారు. అయితే ప్రత్యేక వివాహ చట్టం అవసరమా లేదా అనేది పార్లమెంట్ నిర్ణయిస్తుందని, దీని చట్టపరిధిలోకి కోర్టు వెళ్లాలనుకోవట్లేదని చెప్పారు. లైంగిక ధోరణి కారణంగా ఆ వ్యక్తులు బంధంలోకి వెళ్లే హక్కును నియంత్రించకూడదని కోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఇలాంటి బంధాలపై వివక్ష చూపకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇక వివాహేతర జంటలతో పాటు స్వలింగ జంటలు కూడా బిడ్డలను దత్తత తీసుకోవచ్చని సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. భిన్న లింగాల జంటలే మంచి తల్లిదండ్రులుగా ఉంటారని చట్టం భావించట్లేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్లపై ఇంకా తుది తీర్పు వెలువడలేదు. ప్రస్తుతం రాజ్యాంగ ధర్మాసనంలోని మిగిలిన న్యాయమూర్తులు తమ తీర్పులను వెల్లడిస్తున్నారు. ఈ అంశంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 10 రోజులు పాటు సుదీర్ఘ విచారణ చేపట్టి, మే 11న తన తీర్పును రిజర్వ్ చేసింది.

# హెజ్‌బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులు
## హమాస్‌కు మద్దతు ఇవ్వడంతో లెబనాన్‌పై విరుచుకుపడుతున్న సైనం

**జెరూసలెం, అక్టోబరు 17:** లెబనాన్‌లోని హెజ్‌బొల్లాకు చెందిన కీలక లక్ష్యాలపై ఇజ్రాయెల్ వైమానిక దళం మంగళవారం దాడులు చేపట్టింది. ఈ విషయాన్ని ఐడిఎఫ్ ఎక్స్ ఖాతాలో కూడా ధ్రువీకరించింది. లెబనాన్ నుంచి గత కొన్నాళ్లుగా తరచూ దాడులు జరుగుతుండడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. లెబనాన్‌లో హెజ్‌బొల్లా, రాజకీయ, సైనిక, సామాజిక కార్యక్రమాల్లో చాలా బలంగా ఉంది. ఇప్పటికే ఇజ్రాయెల్‌లోని అమాయక ప్రజలపై దాడి చేసిన హమాస్‌కు ఇది మద్దతు ప్రకటించింది. కొన్నాళ్లుగా ఇజ్రాయెల్ సైనిక పోస్టులపై, ట్యాంక్‌లపై దాడులకు పాల్పడుతోంది. హమాస్ సైనిక లక్ష్యాలపై తమ దాడులు జరిగినట్లు ఇజ్రాయెల్ వాయుసేన ట్వీట్ చేసింది. దీంతోపాటు సరిహద్దుల్లో హెజ్‌బొల్లా చేపట్టిన శతఘ్ని దాడులను ఇజ్రాయెల్ బలగాలు తిప్పికొడుతున్నారు. మరోవైపు హమాస్‌పై కూడా ఇజ్రాయెల్ ఎడతెగని విధంగా దాడులు చేస్తోంది. సోమవారం రాత్రి గాజా పట్టీలోని 200 హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకొంది. ఈ దాడుల్లో హమాస్ హెడ్‌క్వార్టర్, ఆ సంస్థ ఉపయోగించే బ్యాంకు ఉన్నాయి. తమ నౌకాదళం కూడా హమాస్‌పై దాడులు మొదలుపెట్టిందని ఇజ్రాయెల్ వెల్లడించింది. ముఖ్యంగా హమాస్ కమాండ్ సెంటర్, ఆయుధాగారాలను లక్ష్యంగా చేసుకొందని పేర్కొంది. ఈ దాడుల్లో హమాస్ సురా కౌన్సిల్ అధిపతి ఒసామా మజిని మరణించినట్లు ఐడిఎఫ్ పేర్కొంది.



### 'నన్ను విడిపించండి ప్లీజ్' హమాస్ చెరలో బందీ వీడియో బయటకు!

హమాస్ చెరలో బందీగా ఉన్న ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులకు సంబంధించి ఓ వీడియో బయటికొచ్చింది. అందులో ఓ మహిళ చేతికి తీవ్రగాయంతో బాధపడుతూ కనిపించింది. ప్రస్తుతానికి తాను బాగానే ఉన్నానని చెప్పిన ఆ యువతి, వీలైనంత త్వరగా తనను ఇక్కడి నుంచి విడిపించాలని ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని వేడుకుంది. ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచేందుకు హమాస్ మిలిటరీ విభాగమైన ఇజ్ అద్-దిన్ అల్-కస్సామ్ బ్రిగేడ్స్ ఈ వీడియోను టెలిగ్రామ్‌లో విడుదల చేసింది. అందులో 21యేళ్ల ఫ్రాన్స్-ఇజ్రాయెల్ మహిళ మియా షెమ్ చేతికి సర్జరీ జరగ్గా, ఓ వ్యక్తి ఆమెకు కట్టు కడుతున్నారు. ఆ తర్వాత మియా మాట్లాడింది.' నా పేరు మియా. మాది గాజా సరిహద్దులోని షోహమ్ అనే ప్రాంతం. ప్రస్తుతం నేను గాజాలో ఉన్నాను. ఆ రోజు నేను రీమ్ కిబుట్జ్‌లో జరిగిన సూపర్‌నోవా మ్యూజిక్ పార్టీకి వెళ్లా. నా చేతికి తీవ్ర గాయమైంది. గాజాలో నాకు మూడు గంటల పాటు సర్జరీ జరిగింది. వాళ్లు నన్ను బాగానే చూసుకుంటున్నారు. మందులు ఇస్తున్నారు. నేను అడుగుతున్నది ఒక్కటే, వీలైనంత త్వరగా నన్ను ఇక్కడి నుంచి విడిపించండి. మా అమ్మనాన్నల దగ్గరకు తీసుకెళ్లండి' అని మియా ఆ వీడియోలో అభ్యర్థించింది. అయితే ఆమె ఎలా గాయపడిందో మాత్రం మియా ఆ వీడియోలో వివరించకపోవడం విశేషం. ఈ వీడియోను హమాస్ మిలిటెంట్లు తమ సొంత టెలిగ్రామ్‌లో విడుదల చేయగా, ఆ తర్వాత ఆ సంస్థ మద్దతుదారులు కొందరు ఇతర సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. దీంతో ఈ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా, మియా కిడ్నాప్‌ను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ధ్రువీకరించింది. మియా కుటుంబాన్ని సంప్రదించి, ఆమె హమాస్ చెరలో ఉన్నట్లు చెప్పామని తెలిపింది. 'తమను తాము మానవత్వం ఉన్న మనుషులుగా చిత్రీకరించుకునేందుకే హమాస్ ఈ వీడియోను విడుదల చేసింది. కానీ అది ఓ భయంకరమైన ఉగ్రవాద సంస్థ. అనేక మంది పసిబిడ్డలు, చిన్నారులు, మహిళలు, వృద్ధులను అపహరించారు. పలువురిని హత్య చేశారు. మియాతో పాటు హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారందరినీ విడిపించేందుకు మేం అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాం' అని ఐడిఎఫ్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చింది. కాగా ఇటీవల బందీల పిల్లలను ఆడిస్తున్న వీడియోను కూడా హమాస్ విడుదల చేసిన విషయం విదితమే. ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ మిలిటెంట్లు పాల్పడిన మారణహోమంతో వారిపై వ్యతిరేకత పెరుగుతున్న వేళ, ఈ వీడియోలు బయటకు రావడం చర్చనీయాంశంగా మారుతోంది. ఇదిలా ఉండగా, హమాస్ చెరలో దాదాపు 200 మంది బందీలుగా ఉన్నట్లు ఐడిఎఫ్ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. హమాస్ నెట్‌వర్క్‌ను ఛేదించి, బందీలను విడిపించేందుకు గాజాలో గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమైంది.

### ఇజ్రాయెల్‌పై దాడిలో నిఘా వైఫల్యానికి మాదే బాధ్యత: షిన్‌బెట్ ప్రకటన!

అక్టోబరు 7వ తేదీన హమాస్ జరిపిన పాశవిక దాడుల్లో నిఘా వైఫల్యానికి పూర్తి బాధ్యత తమదేనని ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా సంస్థ షిన్‌బెట్ అంగీక రించింది. ఈ దాడుల్లో 1,300 మంది ఇజ్రాయెల్ వాసులు సహా విదేశీయులు కూడా ప్రాణాలు కోల్పో యారు. షిన్‌బెట్ అధిపతి బార్ తొలిసారిగా ఈ దాడులపై స్పందించారు. ఈ మెరుపు దాడిపై ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో తాము విఫలమయ్యా మని పేర్కొన్నారు.' చాలా చర్యలు తీసుకొన్నప్పటికీ అక్టోబరు 7వ తేదీ దాడిని ముందుగానే గ్రహించ లేకపోయాం. ఈ నేపథ్యంలో సంస్థ అధ్యక్షుడిగా ఈ వైఫల్యానికి పూర్తి బాధ్యత నాది' అని బార్ వెల్లడిం చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు





చురుగ్గా జరుగుతోంది. ఈ దాడులు జరిగిన మర్నాడే తాము ఐడిఎఫ్‌తో సమన్వయం చేసు కోవడానికి వీలుగా ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని బార్ పేర్కొన్నారు. అపహరణకు గురైనయ వారిని గురినతంచి రక్షించేందుకు వీలుగా దీనిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దేశ దక్షిణ భాగంలో తమ సభ్యులు ఉగ్రవాదులతో ధైర్యంగా పోరాడారని చెప్పారు. ఈ క్రమంలో పదిమంది సభ్యులను కూడా కోల్పోయామన్నారు. అంతేకాకుండా పట్టుబడిన హమాస్ సభ్యుల నుంచి కీలక సమాచారం రాబట్టినట్లు వెల్లడించారు. తాము యుద్ధంలో ఉన్నామని, కేవలం పరిస్థితి మార్పు వల్ల ఒక నిర్ణయంతోనే యుద్ధం ముగుస్తుందని చెప్పారు. దీనికి ఎటువంటి కాలవ్యవధి లేదన్నారు.

### హమాస్ దాడుల్లో కూతురు మాయం అమెరికా వ్యాపారి కన్నీటి గాథ

ఇజ్రాయెల్‌లో నోవా వేడుకపై హమాషన పాశవిక దాడి ఎందరో జీవితాలోలన చీకట్లు నింపింది. అయినవారిని పోగొట్టుకున్న బంధువుల ఆర్తనాదాలు ఆకాశాన్నంటుతున్నాయి. తమవారు ఎమయ్యారో..? చనిపోతే మృతదేహాలు ఎక్కడున్నాయో..? తెలియక ఆయోమయం కన్నీరు పెడుతున్నారు. ఈ క్రమంలో కూతురుని పోగొట్టుకున్న ఓ అమెరికా వ్యాపారి ధీనగాథ సదరు పాఠకుల హృదయాలను కలిచి వేస్తోంది. వాల్డ్‌మాన్ ఇజ్రాయెల్ ఆధారిత అమెరికా వ్యాపారి. కంప్యూటర్ నెట్‌వర్క్ బహుళజాతి సరఫరా సంస్థ మెల్లనాక్స్ వ్యవయస్థాపకుడు వాల్డ్‌మెన్. ఆయన కూతురు డేనియల్(24), ఆమె ప్రియుడు నోమ్‌షాయ్‌తో కలసి అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో జరిగిన నోవా వేడుకకు హాజరైంది. ఈ క్రమంలోనే హమాస్ దళాలు దాడులు జరిపాయి. తన కూతురు హమాస్ దళాలు బందీగా పట్టుకెళ్లి ఉంటాయని భావించిన వాల్డ్‌మెస్.. చనిపోయినవారి జాబితాలో తన కూతురు కూడా ఉందని తెలుసుకుని కుంగిపోయారు. తన వద్ద ఉన్న ఆపిల్ వాచ్‌తో కూతురు ఫోన్ ట్రాక్ చేయగా.. అక్టోబర్11న దిగ్భ్రాంతికర విషయాలు దర్శనమిచ్చాయి. అక్కడ తన కూతురు, ఆమె ప్రియున్ని హమాస్ దళాలు చంపినతీరు అతి క్రూరంగా ఉందని ఆయన వెల్లడించారు. కనీసం ఐదుగురు ఉగ్రవాదులుతన కూతురు ఉన్న కారును చుట్టు ముట్టి దాడి చేశారని వెల్లడించారు. కారులో తప్పించుకునే ప్రయత్నంలో ఈ దాడి జరిగిందని వెల్లడించారు. డేనియల్, ఆమె ప్రియుడు నోమ్ షాయ్ త్వరలో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారని కన్నీరు పెట్టుకున్నారు. ఇటీవలే ఇద్దరూ తమ కుక్కతో కలసి కొత్త ఫ్లాట్‌లోకి మారారని చెప్పారు. హమాస్ దాడులను ఖండించిన ఆయన.. డేనియల్, నోమ్ షాయ్‌కి ఒకే దగ్గర అంత్యక్రియలు జరిగినట్లు తెలిపారు.

### శరణు కోరుతున్న వేళ.. దక్షిణ గాజాలో భారీ షెల్లింగ్!

ఖాన్ యూనిస్‌తోపాటు రఫా పట్టణాలకు లక్షల సంఖ్యలో గాజా పౌరులు చేరుకున్న సమయంలో ఈ రెండు పట్టణాలపై ఇజ్రాయెల్ సైన్యం భారీ షెల్లింగ్ జరిపినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. గాజాపై ఇజ్రాయెల్ దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. ఉత్తర గాజాలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాన్నా ఇజ్రాయెల్ బలగాల హెచ్చరికలతో దక్షిణ ప్రాంతంతో పాటు పొరుగు దేశాల శరణుకోరుతూ వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఖాన్ యూనిస్‌తోపాటు రఫా పట్టణాలకు లక్షల సంఖ్యలో గాజాపౌరులు చేరుకున్నారు. ఇదే సమయంలో ఈ రెండు పట్టణాలపై భారీ దాడులు జరిగినట్లు స్థానిక అధికారులు పెర్కొన్నారు. ఇపనపటి వరకు 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వస్తున్నప్పటికీ కచ్చితమైన సమాచారం తెలియరాలేదు. ఖాన్ యూనిస్‌తోటు రఫా పశ్చిమప్రాంతంపై ఇజ్రాయెల్ సైన్యం భారీస్థాయిలో దాడులు జరిపినట్లు గాజా అంతర్గత వ్యవహారాల శాఖ వెల్లడించింది. రాత్రి జరిపిన ఈ దాడుల్లో 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. దీంతో నేక భవనాలు నేలమట్టమ య్యాయని.. వాటికింద చిక్కుకుపోయిన వారిని రక్షించే చర్యలు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. గాజా నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తోన్న లక్షల మంది నిస్సహాయులు రఫా సరిహద్దుకు చేరుకుంటున్న సమయంలో ఈ పరిణామం చోటు చేసుకుంది.

# ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థులు రాహుల్‌గాంధీ, ఖర్గే: శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రధానిగా ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే లేదా, ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని నామినేట్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలోని అధికార ఎన్డీఎ కూటమికి వ్యతిరేకంగా దేశంలోని 28 ప్రతిపక్ష పార్టీలు



కూటమిగా ఏర్పడి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆయా పార్టీలన్నీ ఇండియా పేరుతో కూటమిని ఏర్పాటు చేశాయి. ఇందులో కాంగ్రెస్‌తో పాటుజనతాదళ్, ఆర్జేడీ, టిఎంసి, ఎస్పీపి, ఎస్పీ సహా పలు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే, సర్కార్‌ను ఎలాగైనా గద్దె దించాలని కంకణం కట్టుకున్నాయి. ఈ నేపథ్యంలోనే వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయేని మట్టికరిపించి కేంద్రంలో విపక్షాల కూటమి ఇండియా అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని శశిథరూర్ అన్నారు. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక పార్టీ కాతు. అందుకని ఫలితం వెలువడిన తర్వాత కూటమిలోని అన్ని పార్టీల నాయకులు కలిసి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థిగా కూటమిలోని అన్ని పార్టీలకు ఆమోదయోగ్యమైన అభ్యర్థిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. కాబట్టి కాంగ్రెస్ అధిష్టానం మల్లిఖార్జునఖర్గే లేదా, రాహుల్ గాంధీలో ఎవరో ఒకరిని ప్రధాని అభ్యర్థిగా ఎంపిక చేస్తుందని నేను భావిస్తున్నాను అని థరూర్ వివరించారు. ఇక ప్రధానిగా ఖర్గేకి అవకాశం ఇస్తే దేశానికి తొలి దళిత ప్రధానిగా ఆయన రికార్డు సృష్టిస్తారని అన్నారు. ఖర్గే వైపు మొగ్గుచూపడానికి ఇది ప్రధాన కారణంగా నిలుస్తుందని చెప్పారు. అయితే, కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ కావడంతో రాహుల్ గాంధీని ప్రధానిని చేసే అవకాశం లేకపోలేదని శశథరూర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పాలస్తీనా ప్రజలకు జీవనాధారంగా మారిన రఫా బార్డర్ క్రాసింగ్

**టెల్‌అవీవ్, అక్టోబరు 17:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఈ నెల 7న మొదలైన భీకర యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. హమాస్ మెరుపు దాడులు చేయడంతోపాటు తమ దేశ పౌరులను అపహరించడంతో.. ఇజ్రాయెల్ ప్రతీకారం తీర్చుకుంటోంది. హమాస్‌ను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేయాలన్న లక్ష్యంతో ఇజ్రాయెల్ సైన్యం ముందుకు దూసుకెళ్తోంది. గాజాస్ట్రిప్‌లో దూరి మరీ తలదాచుకున్న హమాస్ ఉగ్రవాదులను, వారి రహస్య స్థావరాలను ఖతం చేస్తోంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా.. గాజాస్ట్రిప్‌లో ఎన్నో ఆంక్షలు విధించింది. ఇంధన, ఆహార, విద్యుత్ సరఫరాలపై పూర్తిగా నిషేధం విధించింది. అంతేకాదు.. మానవతా సహాయం అందించేందుకు కూడా ఇజ్రాయెల్ నిరాకరించింది. దీంతో.. సామాన్యులు గాజాస్ట్రిప్ నుంచి సురక్షితంగా బయటపడేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో.. పాలస్తీనా ప్రజలకు 'రఫా సరిహద్దు క్రాసింగ్' ఒక జీవనాధారంగా మారింది. సరిహద్దు దాటి ఈజిప్టులో ప్రవేశించేందుకు గాను.. ఆ ప్రాంతంలో ప్రజలు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. ఇది గాజాస్ట్రిప్‌కు దక్షిణాన ఉన్న సరిహద్దు క్రాసింగ్. ఇది గాజాస్ట్రిప్, ఈజిప్టులోని సినాయ్ ఎడారి ప్రాంతాన్ని కులుపుతుంది. గాజాస్ట్రిప్ ప్రాంతంలో ఎరేజ్, కెరెమ్ షాలోమ్ అనే ఇతర సరహిద్దు పాయింట్లు కూడా ఉన్నాయి. అయితే.. అవి ఇజ్రాయెల్‌తో అనుసంధానించబడి, ఇజ్రాయెల్ నియంత్రణలో ఉన్నాయి. తన వాణిజ్య కార్యకలాపాల కోసం మాత్రమే ఇజ్రాయెల్ ఆ రెండింటిని తెరుస్తుంది. ఇప్పుడు హమాస్‌తో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో.. ఈ నెల 7వ తేదీ నుంచి ఈ రెండు సరిహద్దులను ఇజ్రాయెల్ పూర్తిగా మూసేసింది. ఇలాంటి పరిస్థితుల్లో గాజా పౌరులకు రఫా సరిహద్దు ఒక్కటే ఏకైక జీవనాధారంగా మిగిలింది. దీని ద్వారానే వాళ్లు గాజాస్ట్రిప్ లోపలికి, బయటకు రావొచ్చు. గాజాస్ట్రిప్‌కు మానవతా సహాయం అందించడంలో నిమగ్నమైన అంతర్జాతీయ ఏజెన్సీలు.. తమ ట్రక్కులను ఈ సరిహద్దు నుంచి గాజాస్ట్రిప్‌కు తీసుకెళ్లే అవకాశం ఉండి. సహాయ సామాగ్రి, పెట్రోల్, డీజిల్‌తో నిండిన



దజన్లకొద్దీ ట్రక్కులు.. రఫా సరిహద్దు క్రాసింగ్ వద్ద ఆగి ఉన్నాయి. సరహిద్దు తెరవగానే.. అవి లోనికి ప్రవేశించేందుకు సిద్ధంగా ఉన్నాయి. గాజా పౌరులకు జీవనాధారంగా మారిన ఈ రఫా సరిహద్దు క్రాసింగ్‌ను ప్రస్తుతానికి మూసేశారు. హమాస్ ఉగ్రవాదులు గాజా నుంచి తప్పించు కోవడానికి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని ఇజ్రాయెల్ కోరుతోంది. మరోవైపు.. ఈ రఫా సరిహద్దుపై నియంత్రణ కలిగిన ఈజిప్ట్ సైతం దీన్ని తెరిచేందుకు ఇష్టపడట్లేదు. పాలస్తీనా పౌరులు గాజాస్ట్రిప్ నుంచి సినాయ్ ఎడారిలో వచ్చి స్థిరపడతారేమోనని ఈజిప్ట్ చింతిస్తోంది. ఇదే సమయంలో. ఇస్లామిక్ తీవ్రవాదులు కూడా తమ దేశంలోకి వస్తారని ఈజిప్ట్ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది.

# చైనాలో అడుగుపెట్టిన పుతిన్.. నేడు జిన్‌పింగ్‌తో భేటీ

**బీజింగ్, అక్టోబరు 17:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చైనాలో అడుగుపెట్టారు. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ పథకం (బిఆర్ఐ) ప్రారంభించి పదేళ్లయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ శిఖరాగ్ర ఇటీవల తన 'ప్రియ మిత్రుడు' పుతిన్‌కు ఆహ్వానం పంపిన విషయం విదితమే. ఈ క్రమం లోనే మంగళవారం ఆయన బీజింగ్‌కు చేరుకున్నారు. పుతిన్ బుధవారం జిన్‌పింగ్‌తో భేటీ కానున్నారు. కాగా ఈ యేడాది మార్చిలో పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీచేసిన తర్వాత నుంచి ఆయన పర్యటించిన తొలి సోవియటేతర దేశం ఇదే కావడం విశేషం. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభిం చినప్పటి నుంచి పుతిన్ చాలా అరుదుగా దేశా న్ని వీడి బయటకు వస్తున్నా రు. ఇప్పటి వరకు గత సోవియట్ యూనియన్ దేశాలు, ఇరాన్ మినహా మరే దేశానికి ఆయన వెళ్లలేదు. ఈ యేడాది తొలి విదేశీ పర్యటనలో భాగంగా ఇటీవల కిర్గిస్థాన్‌లో పర్యటిం చప్పటికీ, అది కూడా గతంలో సోవియట్ యూనియన్‌లో భాగమే. ఈ యేడాది మార్చిలో పుతిన్‌పై ఐసిసి అరెస్టు వారెంట్ జారీచేసింది. అంటే ఐసిసిలో సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కనిపిస్తే అరెస్టు చేయా ల్సిన బాధ్యత ఆయా దేశాలపై ఉం టుంది. ఈక్రమంలోనే ఆయ న ఇటీవల దక్షిణా ఫ్రికా జరిగిన బ్రిక్స్ సదస్సు కు, భారత్‌లో జరిగిన జి20 శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాలేదు. కాగా ఐసిసి లో చైనా సభ్య దేశంగా లేదు. అందువల్ల అరెస్టయ్యే ముప్పు లేదు పుతిన్ బీజింగ్ పర్యటనకు సమ్మతించినట్లు తెలుస్తోంది.



# 21న ఉదయం 8 గంటలకు క్రూ మాడ్యూల్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 17 ప్రభాతవార** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి గగన్‌యాన్ ముందస్తు పరీక్షలలో కీలక ప్రయోగానికి అంతా సిద్ధమైంది. ఈ నెల 21న ఉదయం 8 గంటలకు షార్ మొదటి ప్రయోగ వేదిక నుంచి టెస్ట్ వెహికల్ డిపార్ట్‌మెంట్ ఫ్లైట్ (టివిడి1)ను ప్రయోగిస్తున్నారు. మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగానికి ముందస్తుగా ఇటువంటి ప్రయోగాలను ఇస్రో చేపట్టింది. భూమి నుంచి 11 కిలోమీటర్ల దూరం దాకా ఈ ఒక్క దశ మాత్రమే కలిగిన రాకెట్ అంతరిక్ష యానం చేస్తుంది. ఆ తర్వాత ఇందులో ప్రవేశపెట్టిన క్రూ మాడ్యూల్ క్షేమంగా సముద్రంలో పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇస్రో ఉపయోగించే పారాచూట్లు, ఇతర సాంకేతిక పరికరాల వల్ల క్రూ మాడ్యూల్ క్షేమంగా సముద్రంలో పడితే, అనంతరం నావిగేషన్ సిస్టం ద్వారా దాన్ని గుర్తించి షిప్‌లలో వెళ్లి భూప్రాంతానికి చేరవేస్తారు. గతంలోనూ క్రూ మాడ్యూల్ తరహా పరీక్షను షార్ నుంచి విజయవంతంగా ప్రయోగించి ఉన్నారు. అయితే ప్రస్తుతం గగన్‌యాన్ ప్రయోగం చేపట్టడానికి ఇస్రో అత్యంత ప్రతిష్ఠాత్మక ముందస్తు పరిశోధనలు చేస్తోంది. దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాలతో పాటు కేంద్రప్రభుత్వం కూడా గగన్‌యాన్‌పై ఆసక్తి పెంచుకుంది. ఈ నేపథ్యంలో ఈ క్రూ మాడ్యూల్ ప్రయోగం విజయవంతం కావాలని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దీన్ని తిలకించడానికి షార్ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది.

# ఆస్తుల వివాదాల చెర వీడేదెప్పుడు?

## కోర్టుల్లో అనుకూల తీర్పు వచ్చినా పట్టించుకోని ట్రిబ్యునల్- శివయ్య ఆస్తుల దుస్థితి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరునికి పూర్వం పరిపాలించిన రాజులు ఎన్నో ఆస్తులు అందించారు.భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరగణాలు అందించారు. ఇక ఈ ప్రాంతాలకు వచ్చేభక్తుల సదుపాయం కోసం ధర్మసత్రాలు, జనాన్ని విద్యావంతుల్ని చేయుటకు సంస్కృతపాఠశాలలు నిర్మించారు. అయితే దేవాదాయశాఖ పర్యవేక్షణ లేకపోవటంతో అవి పరాధీనమయ్యాయి. ఈ నేపథ్యంలో నేడు కోట్లు విలువ చేసే శివయ్య ఆస్తులు పట్టణ నడిబొడ్డులో ఉన్నా


నెహ్రూవీధిలో శిధిలావస్థలో ఉన్న రాణిపేట సత్రం

ఉపయోగించుకోలేని దుస్థితి చోటు చేసుకుంది. కొన్ని ఆస్తుల వివాదాలు దేవాదాయశాఖకు సంబంధించి ట్రిబ్యునల్‌లో ఫైళ్ళు కునుకు తీస్తుండగా మరి కొన్ని ఆస్తులకు సంబంధించిన వివాదాలు సుప్రీం కోర్టు స్టేటస్‌కోలో శిధిలావస్థకు చేరుకుంది. అయితే ఇక్కడ పని చేసే అధికారులు మాత్రం రాహుకేతుదోష నివారణ పూజలు ఆదాయాలు, బ్యాంకు డిపాజిట్లు తమ పబ్బం గడుపుకుంటున్నారు.ఆర్‌జెసిలు వివాదాలు పరిష్కరించాల్సి ఉండగా ఇప్పటికి నలుగురు ఆర్‌జెసిలు శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓలుగా వచ్చారు.కానీ ఏ ఒక్కరు కూడా తమ పరిధిలోని సమస్య జోలికి వెళ్ళక పోవటంలో అంతర్యమేమిటన్నది డాలర్లప్రశ్నగా మారింది.ఈ కోట్ల విలువ చేసే ఆస్తులకు సంబంధించి పట్టించుకుంటున్న పాపాన పోలేదు. దాంతో ఈ ఆస్తుల కథ కోర్డు గడపల్లో నలుగుతుంది.

**ట్రిబ్యునల్ పరిధిలో సంస్కృతపాఠశాల,నాళ్వార్ మఠం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సదుపాయాలకు కొందరు దాతలు రాజులు ఏర్పాట్లు చేశారు.అయితే ఈ భూములకు సంబంధించి 1995లో అప్పటి దేవాదాయశాఖ శ్రీకాళహస్తిలోని దేవాదాయశాఖ ఆస్తులకు సంబంధించి విచారణ జరిపారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలో సుమారు 12 సత్రాల్ని దేవాదాయశాఖ పరిధిలో ఉన్నట్లు ధృవీకరించారు. అయితే కొన్ని ట్రస్టులు తమ లెక్కల్ని చూపి ట్రస్టుల్ని నిర్వహిస్తున్నట్లు తమ పరిధిలోనే ఉంచుకున్నారు.అయితే దేవాదాయశాఖ నిబంధనల ప్రకారం సత్రాలు అనేది భక్తుల సదుపాయాలకు కల్పించబడినవి కాబట్టి అవి దేవాదాయశాఖకు చెందినవిగా చట్టం చెబుతుందన్నారు. అయితే ఇక్కడి రూ.కోట్లు విలువ చేసే సత్రాల్ని కొందరు ఆక్రమించుకున్నారు. మరి కొందరు నిర్వాహాకులు విచ్చల విడిగా అమ్ముకున్నారు.ఈ నేపథ్యంలో పట్టణ నడిబొడ్డులోని సంస్కృతపాఠశాలను చొక్కలింగం అనే కుటుంబీకులు విక్రయించుకున్నారు. వీటిని ఇద్దరు ప్రముఖులు కొన్నారు.అయితే సత్రాలు అమ్మటం చెల్లదంటూ దేవాదాయశాఖ వదించింది.ఈ నేపథ్యంలో వివాదాలు మొదట కోర్టు మెట్లు ఎక్కింది. తరువాత రాష్ట్ర సమోన్నత న్యాయస్థానంకు వెళ్ళింది అక్కడ కూడా దేవాదాయశాఖకు అనుకూలమ వటంతో సమస్య సుప్రీం కోర్టుకు వెళ్ళింది అక్కడ వాదోపవాదాలు జరిగిన తరువాత సుప్రీం కోర్టు తీర్పు ఇస్తూ ఈ సమస్యలు ట్రిబ్యునల్‌కు సంబంధించినది కాబట్టి అక్కడ పరిష్కరించు కోవాలని తీర్పు చెప్పారు. దాంతో సంస్కృత పాఠశాలకు సంబంధించి'న ఫైలు దేవాదాయశాఖ ట్రిబ్యునల్ పరిధిలో వచ్చింది.

**ప్రభుత్వం నిర్లక్ష్యం:** శ్రీకాళహస్తీశ్వరునికి సంబంధించి సంస్కృత పాఠశాల, నాళ్వార్ మఠం ఆస్తుల వివాదాలు దేవాదాయశాఖ ట్రిబ్యూనల్‌లో నలుగుతుంది. ఇక్కడ సమస్య పరిష్కారమైతే భక్తుల సదుపాయాలకు కనీసం పట్టణ నడిబొడ్డులో వందల గదుల సత్రాలు వస్తాయి. గతంలో ఒక సారి ట్రిబ్యూనల్ దేవాదాయశాఖకు అనుకూలంగా తీరు ్ప ఇచ్చింది. దీనిపై కొనుగోలు చేసిన వారు కోర్టును ఆశ్రయించారు. సుమారు పాతికేళ్ళుగా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోవటం లేదు. ప్రభుత్వం స్పందించి ట్రిబ్యునల్‌కు జడ్జిని నియమిస్తే కోట్ల ఆస్తుల పరిరక్షణ సాధ్యమౌతుంది. ఎందుకో ఏళ్ళ తరబడి ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంది.చాలా కాలం తరువాత జడ్జిని నియమించారు.కానీ ఇంకా కేసులకు సంబంధించి పరిశీలిస్తే పరిష్కారమౌతాయి.

**నాళ్వార్ మఠం కథ:** శ్రీకాళహస్తిలోని దేవాలయానికి సమీపంలోని టూరిస్టుబస్టాండు కు సమీపంలో నాళ్వార్ మఠం ఉ ంది.' రికార్డుల ప్రకారం ఇది 1.14 ఎకరాలుండాలి. అయితే నేడు అతి ఆక్రమణలకు గురై 75 సెంట్లకు తగ్గింది.ఇది కూడా ప్రస్తుతం ట్రిబ్యునల్‌లో ఉంది.దానిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది. ఇక్కడి అధికారులు కూడా ఆ ఫైళ్ళను తాకటం లేదు.కారణం ఏమైనా కావచ్చు. కానీ శివయ్య ఆస్తులకుభద్రత కరువైంది. కోట్ల విలువ చేసే ఆస్తులున్నా అనుభవించలేని దుస్థితిలో శ్రీకాళహస్తీశ్వరాలయం ఉంది. సంస్కృత పాఠశాలలోని వినాయక విగ్రహాన్ని లోబావి వెళ్ళు దారిలో దేవాలయం కట్టారు.

**రాణిపేట సత్రం కథ:** పట్టణంలోని నెహ్రూవీధిలో రాణిపేట సత్రం ఉంది. అయితే దీనిని కొందరు తమ ఆధీనంలో ఉందని అమ్మారు. అయితే ఈ వివాదాలు కూడా కోర్టుకు కెక్కాయి. కింది కోర్టు నుంచి రాష్ట్ర కోర్టుకు అక్కడ నుంచి సుప్రీం కోర్టుకు వెళ్ళారు. కానీ సుప్రీం కోర్టు స్టేటస్ కో విధించింది.రాణిపేట సత్రానికి సంబంధించి ట్రిబ్యునల్‌లో జడ్జి శివశంకర్ చైర్మెన్‌గా ఉన్నపుడు దేవాలయానికి అనుకూలంగా తీర్పు కూడా ఇచ్చారు.కానీ కొనుగోలు చేసిన వారు రికార్డుల ప్రకారం కొనుగోలు చేశామంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అక్కడ స్టేటస్‌కో విధించారు. కానీ ఆ సత్రాలుశిధిలమయ్యాయి. పాడుబడ్డాయి. పనికి రాకుండా పోయాయి. పట్టణ నడిబొడ్డులో ఇంత విలువైన ఆస్తుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. మరి వీటికి మోక్షమెప్పుడు ముక్కంటీశా?

**ఇఓ వివరణ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబందించిన శివయ్య ఆస్తుల వివాదానికి సంబంధించి ప్రభాతవార్త ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబును వివరణ కోరగా ఈ వివాదాలకు సంబంధించిన ఫైళ్ళ దుమ్ముదులుపి ఆస్తులను కాపాడటానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో వైష్ణవిదేవి అలంకరణలో కనకదుర్గమ్మ అమ్మవారు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 17 ప్రభాత వార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది.శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ గుడి, ఏడుగంగమ్మల ఆలయం ఉన్నాయి. అక్కడ దేవస్థానమే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దసరా సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు ముత్యాలమ్మగుడి పొడవునా విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు. కాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అమ్మవారికి చంద్రఘంటాదేవి అలంకారం నిర్వహించగా కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మకు వైష్ణవి దేవి అలంకారం చేపట్టారు. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. పూజలు నిర్వహించుకుంటున్నారు. అలంకారాల్లో ఒక ఆలయం మించి మరో ఆలయంలో అలంకారాలు నిర్వహిస్తున్నారు.పట్టణ నడిబొడ్డులో ఉన్న ముత్యాలమ్మ ఆలయానికి భక్తుల తాకిడి అత్యధికంగా ఉంది. మంగళవారం మధ్యాహ్నం రాహుకాల సమయంలో ఆలయాల్లో భవాని మాలలు ధరించిన మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. ఆలయాల్లో ఏర్పాట్లుకూడా చక్కగా చేపట్టారు. వచ్చిన భక్తులకు అలంకారాలు ఆకట్టుకుంటున్నాయి.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై దుర్గమ్మ ఆలయంలో పూజలు ప్రత్యేక ఆకర్షణగా రూపొందిస్తున్నారు. మహిళా భక్తులకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఏ రోజు కా రోజు అలంకారాలు నిర్వహిస్తూ ఆకట్టుకుంటున్నారు. కాగా మహిళా భక్తులు కొండపైకి వెళ్ళటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.మెట్లకు కూలింగ్ పెయింట్ చేయించారు. ఇక కొండపైకి వెళ్ళటానికి ఇబ్బంది పడే భక్తుల కోసం కొండ కింద కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు.

ఉభయదారులుగా పట్టణానికి చెందిన ప్రముఖ జవుళి వ్యాపారి గంజిమునస్వామిశెట్టి కుటుంబం ఉభయదాతలుగా కార్యక్రమాలు నిర్వహించారు.ఇక శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో పూజలు నిర్వహించారు. అలాగే సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్నాడన్న నెపంతో యువకుని చితకబాదిన పోలీసులు

**గంగవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** అక్రమంగా మద్యం తరలిస్తున్నారనే నెపంతో ఓ యువకునిపై పలమనేరు ఎక్సైజ్ పోలీసులు విచక్షణ కోల్పోయి తమ లాఠీలతో, బూటుకాళ్ళతో తన్ని కరాళ నృత్యం చేసి కాలు విరిచేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.తప్పు చేసిన వారిని శిక్షించాల్సిన న్యాయస్థానాన్ని కూడా ధిక్కరించి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని థర్డ్ డిగ్రీ ఉపయోగించిన ఎక్సైజ్ పోలీసుల ఉదంతం ఇది.బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా..మండలంలోని పసుపత్తూరు పంచాయతీ కురప్పల్లెకు చెందిన రెడ్డెప్ప కుమారుడు కిరణ్(24), నాగేంద్ర మరో యువకుడితో కలిసి సోమవారం రాత్రి ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తూ పలమనేరు ఎక్సైజ్ పోలీసులకు పట్టుపడడంతో వారి నుండి కిరణ్ తప్పించుకుపోవడనికి ప్రయత్నించడంతో ఎక్సైజ్ పోలీసులు వెంబడించి కిరణ్‌పై విచక్షణ రహితంగా లాఠీలతో, బూటుకాళ్ళతో తమ జులూం ప్రదర్శించి కాలు విరిచేశారని ఆరోపించారు.అయితే ఈ విషయమై 'ప్రభాతవార్త' పలమనేరు ఎక్సైజ్ సిఐ ఎల్లయ్యను వివరణ కోరగా కిరణ్,ఇతని ఇద్దరు మిత్రులు ద్విచక్రవాహనంలో 570 టెట్రా ప్యాకెట్లును అక్రమంగా కర్ణాటక మద్యంను తరలిస్తూ నిఘా కాచిన తమ సిబ్బందిని చూసి పారిపోవడానికి ప్రయత్నించి ఓ గుంతలో పడిపోవడంతో కాలు విరిగిందని, ఈ విషయాన్ని తమ ఉన్నతాధికారులకు తెలిపి వారి సూచనల మేరకు తీవ్రంగా గాయపడ్డ యువకుని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్‌లో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందించినట్లు ఆయన పేర్కొన్నారు.నిందితులను పలమనేరు కోర్టులో హాజరు పరచగా జూనియర్ సివిల్ జడ్జి మదనపల్లె సబ్ జైలుకు రిమాండ్‌కు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.


కాణిపాకం ఆలయ చైర్మన్‌గా నియమితులైన అగరం మోహన్‌రెడ్డి

# కాణిపాకం ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా మోహన్‌రెడ్డికే మళ్లీ పగ్గాలు

### - మరో 14 మంది సభ్యులు, ఒక ఎక్స్‌అఫిషియో మెంబర్

### - నూతన పాలకమండలి నియామకం

**కాణిపాకం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా అగరం మోహన్‌రెడ్డికే రెండవ దఫా మళ్లీ పగ్గాలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. చైర్మన్ మోహన్‌రెడ్డి చైర్మన్‌గా వున్న పాలకమండలి పదవీకాలం గత నెల(సెప్టెంబర్ 30)తో ముగియడంతో 16 రోజుల అనంతరం స్వల్ప మార్పులతో నూతన పాలకమండలిని రెండేళ్ల కాలానికి నియమిస్తూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్వర్వులు జారీ చేసింది. అయితే స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు ప్రధాన అనుచరుడిగా వున్న అగరంపల్లెకు చెందిన అగరం మోహన్‌రెడ్డికే రెండవ దఫా చైర్మన్ పదవి దక్కింది. అలాగే నూతన బోర్డులో స్వల్ప మార్పులు చేస్తూ గతంలో వున్న సభ్యుడు మారుతీశ్వరరావు స్థానంలో రవీంద్రుడుని, ప్రభుత్వ ఉత్వర్వుల మేరకు నాయీ బ్రాహ్మణ కోటాలో మరో సభ్యురాలిని నూతనంగా నియమిస్తూ నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమేరకు బోర్డు సభ్యులుగా అగరం మోహన్‌రెడ్డి(అగరంపల్లె), పి.గోవర్ధన్(చెన్నై) వి.సుశీల(కుప్పం), దుడి కాంతమ్మ (పెనుమూరు), ముప్పల నరసింహులు శెట్టి(కల్లూరు), ఎ.ప్రతిమ(వడమాలపేట), రవీంద్రుడు(హిందూపురం), అట్లూరి సుబ్బలక్ష్మమ్మ(సికె.దిన్నె), జి.కొండయ్య(వేంపల్లె), గోదావెంకటరమణమ్మ(ఇందుకూరు, నెల్లూరు జిల్లా), జోగి రామసుబ్బమ్మ(డోర్నాల), బంగాని అనిత (పత్తికొండ), కె.గోపీ(బెంగుళూరు), ఎం.జయశ్రీ(నాయీ బ్రాహ్మణ కోటా, కాణిపాకం)లను ప్రభుత్వం నియమించింది. అలాగే శ్రీమణి కంఠేశ్వరాలయం ఉప ప్రధాన అర్చకుడు ఎన్.సోమశేఖర్ గురుకుల్‌ను ఎక్స్‌అఫిసియో సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. ఈమేరకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ ఉత్వర్వులు జారీ చేశారు.

# దక్షిణ మధ్య రైల్వే సహకార సొసైటీ పాలక మండలి ఎన్నికలు

### - మొత్తం నియోజకవర్గాల సంఖ్య 19

### - మొత్తం ఓట్లు 42,214 మంది

### - మొత్తం పోలింగ్ కేంద్రాలు 192

### - మొత్తం డెలిగేట్లు 210 మంది

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 17 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మండలి ఎన్నికలు మంగళవారం తొలి విడత పోలింగ్ ప్రారంభం కాగా, మలివిడత పోలింగ్ ప్రక్రియ ఈ నెల 19న, గురువారం సాయంత్రం 05 గంటల వరకు కొనసాగుతుంది. 01వ నియోజకవర్గంలో, 08 పోలీస్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 1,053 మంది సొసైటీ సభ్యులు/ఓటర్లు ఐదుగురు డెలిగేట్‌లను ఎన్నుకోనున్నారు. అలాగే 02వ నియోజకవర్గంలో 11 పోలింగ్ కేంద్రాల్లో 2,385 మంది ఓటర్లు 12 మంద డెలిగేట్‌లను, 03వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 11 పోలింగ్ కేంద్రాల్లో 1,524 మంది ఓటర్లు 08 మ ంది డెలిగేట్‌లను, 04వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 07 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,062 మంది ఓటర్లు, 10 మంది డెలిగేట్‌లను, 05వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 06 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 693 మందిఓటర్లు 03 డెలిగేట్‌లను ఎన్నుకోనున్నారు. 06వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 05 పోలింగ్ కేంద్రాల్లో 1,025 మందిఓ టర్లు ఐదుగురు డెలిగేట్‌లను, 07వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 06పోలింగ్ కేంద్రాల్లో 1,070 మంది ఓటర్లు 05 మంది డెలిగేట్‌లను, 08 నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 16 పోలింగ్ కేంద్రాల్లో 1,705 మంది ఓటర్లు 09 మంది డెలిగేట్‌లను, 09వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 04 పోలింగ్ కేంద్రాల్లో 2,002 మంది ఓటర్లు 10 మంది డెలిగేట్‌లను, 10వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 09 పోలింగ్ కేంద్రాల్లో 2,041 మంది ఓ టర్లు 10 మంది డెలిగేట్‌లను ఎన్నుకున్నారు. 11వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 07 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,629 మంది ఓటర్లు 13 మంది డెలిగేట్‌లను, 12వ నియోజవకర్గంలో ఏర్పాటు చేసిన 09 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,437 మంది ఓటర్లు 12 మంది డెలిగేట్‌లను, 13వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 10 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,595 మ ంది ఓటర్లు 08 మంది డెలిగేట్‌లను, 14వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 07 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,584 మంది ఓటర్లు 08 డెలిగేట్‌లను, 15వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,349 మంది ఓటర్లు 12 మంది డెలిగేట్‌లను ఎన్నుకున్నారు. 16వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 09 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,803 మంది ఓటర్లు 09 మంది డెలిగేట్స్‌లను, 17వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 22 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 5,783 మంది ఓటర్లు 29 మంది డెలిగేట్‌లను, 18వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,889 మంది ఓటర్లు 14 మంది, 19వ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 21 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 5,585 మంది ఓటర్లు 28 మంది డెలిగేట్‌లను ఎ న్నుకోనున్నారు. వెరసి మొత్తంగా 19 నియోజకవర్గాల్లో 192 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 42,214 మంది ఓ టర్లు 210 మంది డెలిగేట్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.

**గుంతకల్లు నియోజకవర్గంలో :**
19వ నియోజకవర్గమైన గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 21 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 5,585 మంది ఓటర్లు 28 మంది డెలిగేట్‌లను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ ఎన్నికల్లో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మజ్దూర్ యూనియన్ 28 మందిని డెలిగేట్ పోస్టులకు ఎన్నికల బరిలో దించగా, ఎంప్లాయిస్ సంఘ్-27 మందిని, రైల్వే ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంఘం-10 మందిని అభ్యర్థులను నిలబెట్టింది. వెరసీ మొత్తం 65 మంది అభ్యర్థులు డెలిగేట్ పదవులకు పోటీ పడుతున్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో కొనసాగుతున్న భక్తుల సందడి

### శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి పట్టువస్త్ర సమర్పణ

### - మూడో రోజు ఆదాయం రు.25లక్షలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 17, ప్రభాతువార్త' :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం దుర్గమ్మ శ్రీ మాతా అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. సకల లోకాలను తన చల్లని చూపులతో కాచి కాపాడే దుర్గమ్మ దర్శనానికి అశేషంగా తరలి వస్తున్న భక్తజనానికి సులభరీతిలో దర్శనమయ్యేలా అధికారులు చేపట్టిన చర్యలు సఫలీకృతమవుతున్నాయి. ఇక దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు దర్శన టికెట్టు, ప్రసాదాలు తదితరాల ద్వారా మంగళవారం రు.28 లక్షల ఆదాయం లభించినట్లు ఆలయ ఇఓ ఒక ప్రకటనలో తెలిపారు.



**- దుర్గమ్మకు శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి పట్టువస్త్ర సమర్పణ:**
అన్నవరంలో భక్తుల కొంగుబంగారంగా వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి తరపున మంగళవారం దుర్గమ్మకు పట్టువస్త్ర సమర్పణ నిర్వహించారు. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వార్ల దేవస్థానం ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ పట్టువస్త్రాలను దుర్గమ్మ ఆలయానికి తీసుకుని రాగా వేదపండితుల వేదనాదాలు, మంగళవాయిద్యాల నడుమ ఆయనను దుర్గమ్మ ఆలయంలోకి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ ఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు తోడ్కొని వచ్చారు. అక్కడ పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గమ్మకు వేదపండితులు సమర్పించారు. అనంతరం పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రశేఖర్ ఆజాద్‌కు శ్రీ అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తదుపరి వేదాశీర్వచనం, ప్రసాదాలు, శ్రీ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలను అందజేశారు.

**- దుర్గమ్మ సేవలో విఐపిలు:** శ్రీ అన్నపూర్ణాదేవిగా అభయప్రదానం చేస్తున్న బెజవాడ దుర్గమ్మను మంగళవారం పలువురు విఐపిలు దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు తదితర విఐపిలు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేశారు.

**- దుర్గమ్మ ఆలయంలో రాజకీయాలు తగవు: ఇఓ కెఎస్ రామారావు:** దుర్గమ్మ ఆలయంలో రాజకీయ ప్రస్తావనలు చేయడం మంచి సంప్రదాయం కాదని దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు హితభోధ పలికారు. మంగళవారం సాయంత్రం ఇఓ మీడియాతో మాట్లాడుతూ జనసేన విజయవాడ నేత పోతిన మహేష్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

# బిఆర్ఎస్ పాలనలో నెరవేరని ప్రజలు ఆకాంక్షలు, లక్ష్యాలు

### ● బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్.. పార్టీలో చేరిన పలువురు నేతలు


మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న నేరెడుచర్ల మున్సిపల్ వైఎస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఎన్నో ఆశయాలు, ఆకాంక్షలతో పోరాటం చేసి సాధించుకున్నామని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సమక్షంలో సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్ నియోజకవర్గం నేరెడుచర్ల మున్సిపల్ వైఎస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నాయకులు రంజిత్‌యాదవ్, పాశం గోపాల్‌రెడ్డి, కోదాడ నుంచి ఒరుగంటి కిట్టుతో పాటు అనుచరులు, వివిధ పార్టీ నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఈటల రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటే శ్వరరావులు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎన్నికల నగారా మోగిన తరువాత వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశావాహులు చాలామంది బిజెపిలో చేరుతున్నారు. ప్రజాక్షేత్రంలో బిజెపినే సరైన వేదిక అని భావిస్తు న్నారన్నారు. బిజెపి ఓటు వేయాలని కెసిఆర్‌ను ఒడగొట్టాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. కెసిఆర్ డబ్బులతో ఎన్నికలు గెలవాలని చూస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులకు పోలీసు పహారాలో ఇప్పటికే డబ్బులు పంపించారన్నారు. బిజెపి నాయకులను వెలకట్టి కొనాలని చూస్తున్నారన్నారు. తల కింద పెట్టి, కాళ్లపైకి పెట్టినా ఈసారి కెసిఆర్‌కి ప్రజలు ఓటు వేయడానికి సిద్దంగా లేరన్నారు. కాంగ్రెస్ గురించి తెలంగాణ సమాజానికి తెలుసునన్నారు. వారి పాలనో ఏం జరిగిందో అందరూ చూశారన్నారు. తొమ్మిది సంవత్సరాలలో అత్యధికంగా దోచుకున్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు. కెసిఆర్ ఇచ్చిన అనేక హామీలు అమలు కాలేదన్నారు.


# వర్గీకరణ కోసం 29 యేళ్లుగా అలుపెరుగని పోరాటం

### ఎబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు భవిష్యత్తు

### హామీలిచ్చిన పార్టీలన్నీ మోసం చేశాయి: మంద కృష్ణమాదిగ

**తలకొండపల్లి, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ కొన్నేళ్లుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్య మం కొనసాగిస్తున్నామని ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 29 యేళ్ల క్రితం ఎబిసిడి వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పేరుతో ఎమ్మార్పీఎస్ అనేక ఉద్యమాలు, పోరాటాలు కొనసాగించి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని అనేకసార్లు వినతిపత్రాలు అందజేశామన్నారు. ఈ నెలలో మాది గల విశ్వరూప మహాసభ పేరుతో జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ నుంచి పాదయాత్ర చేపట్టామని అనేక పట్టణాలు గ్రామాల్లో సైతం పాదయాత్ర చేపట్టి మాదిగల వర్గీకరణ ఉద్దేశాన్ని తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మిడ్జిల్ మండలం జగబోయినపల్లి గ్రామం పూర్తి చేసుకున్న పాదయాత్ర రాత్రి రంగారెడ్డి జిల్లా పరిధిలోని మాదాయపల్లి గ్రామానికి చేరుకుంది. మాదాయపల్లి, చౌదర్‌పల్లి, మెదక్‌పల్లి, జంగారెడ్డిపల్లి, తలకొండపల్లి గ్రామాల మీదుగా పడకల్ రావిచ్చాడు గ్రామాల మీదుగా పాదయాత్ర పెద్దఎత్తున కొనసాగింది. ఆయా గ్రామాల్లోని మహి ళలు, యువకులు పెద్దఎత్తున తరలివచ్చి మందకృష్ణకు కుంకుమ మంగళ హారతులతో స్వాగతం పలికారు. తలకొండపల్లి మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని పార్టీలు మాదిగలకు మోసం చేశాయని వర్గీకరణ హామీలిచ్చి మరిచినట్లు ఆయన తెలిపారు. 16శాతం ఉన్న మాదిగలకు ఒక మంత్రి పదవి ఇవ్వకుండా కెసిఆర్ మోసపూరితంగా వ్యవహరిస్తు న్నాడన్నారు. అనంతరం నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు, ఎస్సీ,ఎస్టీ మాజీ మెంబర్ చెలికమర్తి నర్సింహ, బిజెపి నాయకులు టి ఆచారి మంద కృష్ణమాదిగను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రకాష్‌గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ మాదిగ, జాతీయ అధికార ప్రతినిధి భిక్షపతి, ఎంఎస్‌పి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జీ టైగర్ జంగయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహా మాదిగ, సర్పంచ్ లలిత జ్యోతయ్య తదితరులు పాల్గొన్నారు.


మంద కృష్ణమాదిగకు సంఘీభావం తెలుపుతున్న ఎంపి రాములు, ఇతర నాయకులు



మంగళవారం గాంధీభవన్ వద్ద నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తదితరులు

# గాంధీభవన్‌లో కమనీయంగా బతుకమ్మ సంబురాలు

- మహిళా కాంగ్రెస్ సునీతారావు ఆధ్వర్యంలో వేడుక
- ముఖ్యఅతిథిగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో బుధవారం కమ నీయంగా, రమణీయంగా నిర్వహించిన బతుకమ్మ సంబురాలు అంబరాన్ని తాకాయి. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహిళలు హాజర య్యారు. బతుకమ్మ సంబురాలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపి అనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావుతో కలిసి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మకు రేవంత్‌రెడ్డి కొబ్బరికాయను కొట్టి నైవేద్యంగా సమర్పించారు. గౌరమ్మకు హారతి ఇచ్చారు. నవరాత్రులతో మహాపాపురమర్తి శక్తి స్వరూ పిని అయిన అమ్మవారిని పూజించడం జరిగింది. మహిళలు పసుపు కుంకుమలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఇటీవలే గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించారు. గోషామహల్ నుంచి మహిళలు ప్రత్యేకంగా అత్యధికంగా ఆమె ఆధ్వర్యంలో తీర్చోరంగులతో బతుకమ్మలతో వచ్చి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా సునిత మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు పక్కా ఇళ్లు , ఆరు గ్యారెంటీ పథకాలు వంద రోజుల్లోనే అమలు చేస్తుందని తెలిపారు. గోషామహల్‌లో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సరలక్ష్మీ, పుష్పరెడ్డి, కార్పొరేటర్ విజయరెడ్డి, కల్వ సుజాత భవాని రెడ్డి ఇందిరారావు,శ్రీమణి జమున ఆర్ లక్ష్మి,జయమ్మ, పికవిత ఉష,శ్రీ, అనురాధ, ఇందిర, రాజేశ్వరి, జైసిన్ సుల్తానా, సుభాషిణి,పావని, జీలానిలత, రత్నకుమ, బ్లాక్ ప్రెసిడెంట్లు, డివిజన్‌ప్రెసిడెంట్లు ఇతర మహిళలు పాల్గొన్నారు,

# సచివాలయంలో వేడుకగా బతుకమ్మ సంబురాలు

కోలాటాలు, ఆటపాటలతో సందడి చేసిన మహిళా ఉద్యోగులు

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను తెలంగాణ సచివాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు . తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ పండుగకు సచివాలయంలోని ఉన్నతాధికారుల నుంచి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. కొత్తగా నిర్మించిన సచివాలయంలో మొట్టమొదటి సారిగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు ఒకచోట చేరి ఆటపాటలతో సందడి చేశారు. కాలంతో పరుగులు పెడుతూ రోజువారీ పనిలో నిమగ్నమయ్యే మహిళా ఉద్యోగులంతా కలిసి ఉత్సవంలో పాల్గొనడంపై కింది స్థాయి ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడే విధంగా కట్టుబొట్టుతో తయారై బతుకమ్మను పేర్చి కోలాటాలు, ఆటపాటలతో సందడి చేశారు. రోజూ పని ఒత్తిడితో సతమతం అయ్యే తాము ఇలా బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసిన అనంతరం బతుకమ్మలను హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు.

# ఎన్నికల్లో డబ్బు, మద్యాన్ని నమ్ముకున్న కెసిఆర్!

**కాంగ్రెస్‌పై ఆరోపణలుచేసే బిఆర్ఎస్ సవాల్ ఎందుకు స్వీకరించలేదు?**

**బిజెపి, బిఆర్ఎస్ పోటీపడి వందల కోట్లు ఉపఎన్నికల్లో ఖర్చుచేశాయి**

**ఉద్యోగాల ఊసే ఎత్తని కెసిఆర్, కెటిఆర్ ఉద్యోగాలను ఊడగొట్టాలి: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో డబ్బు,మద్యం పంపిణీ చేసి గెలవాలని చూస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో మంగళవారం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత అమరవీరుల స్థూపం వద్దకు రాకపోవడంతో ఎన్నికల్లో గెలిచేందుకు డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని స్పష్టమైన సంకేతం తెలంగాణ సమాజంకు పంపారని ఆపాదించారు. డబ్బులు, మందు పంచి ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ చూస్తుందని కెసిఆర్,కెటిఆర్,హరీష్‌రావు కాంగ్రెస్‌పై పదేపదే ఆరోపణలు చేస్తున్నారు. మాపై ఆరోపణలు చేస్తున్న కేసిఆర్‌కు నేను సూటిగా సవాల్ విసిరా. చుక్కమందు, డబ్బు పంచకుండా ఎన్నికలు నిర్వహించాలని చాలెంజ్ చేశాను. అమరవీరుల స్థూపం దగ్గరకు వచ్చి ప్రమాణం చేద్దామని ఆహ్వానించాను. కెసిఆర్ రాకపోగా అమరవీరుల స్థూపం వద్దకు వెళితే నన్ను అడ్డుకున్నారు. మా సవాల్ స్వీకరించకపోవడంతో కెసిఆర్ ఎన్నికల్లో డబ్బు మద్యాన్ని నమ్ముకున్నారని స్పష్టత వచ్చింది. బిఆర్ఎస్ ఎప్పుడూ దిగజారుడు రాజకీయాలేనని రేవంత్‌రెడ్డి మరోసారి తీవ్రంగా విమర్శించారు. హుజురాబాద్, మునుగోడు ఎన్నికల్లో ఆపార్టీ ఏం చేసిందో చివరకు ఏమైందో ప్రజలు చూశారన్నారు. డబ్బు మద్యంతో ఉప ఎన్నికలు గెలిచిన చరిత్ర బిఆర్ఎస్‌ది అంటూ దుయ్యబట్టారు. అలా ఎన్నికల్లో గెలవాలని తాము ఎప్పుడు అనుకోవడంలేదని రేవంత్ ప్రకటించారు. రేపటి ఎన్నికల్లో సిద్దాంతాలు ప్రచారం చేసి ఓట్లు అడుగదామని రేవంత్ కోరారు. ఆరుగ్యారెంటీలు ప్రచారం చేసి కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని మేనిఫెస్టో చూపించి ఓట్లు అడిగేందుకు బిఆర్ఎస్ సిద్దమా అని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసేందుకు కెసిఆర్ యోచిస్తున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలు నిజంగా తెలంగాణ ఉద్యమకారులైతే అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేద్దామని సవాల్ విసిరారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేశామని నమ్మితే ప్రమాణం చేయాలని రేవంత్ నిలదీశారు. కెసిఆర్ చెప్పిన నిధులు నియామకాలు ఆయన ఇంటికి వెళ్ళుతున్నాయని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎక్కడ పైసలు దొరికినా కాంగ్రెస్ అంటూ బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అమరవీరుల స్థూపం వద్దకు ప్రమాణం చేయడానికి మాత్రం రాలేదని ఎద్దేవా చేశారు. ముందస్తు అనుమతి పేరుతో ప్రమాణం చేయడానికి వెళ్ళిన మమ్ముల్ని అడ్డుకున్నారని దుయ్యబట్టారు. మేం ఇచ్చిన హామీలను రెట్టింపు చేసి కెసిఆర్ మేనిఫెస్టోలో పెట్టారు. మరి మేం రెండులక్షల ఉద్యోగాలిస్తామని చెప్పాం. కిసిఆర్ మేనిఫెస్టో ఉద్యోగ నియామకాలపై ఊసే ఎత్తలేదు. ఈ 45రోజులు ప్రతినిరుద్యోగి ముందుకొచి కెసిఆర్ కెటిఆర్ ఉద్యోగాలను ఊడగొట్టాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలన భర్తీ చేస్తాం

# నేటి నుంచి టిఎస్ఆర్టీసి లక్కీడ్రా

గెలుపొందిన ప్రయాణికులకు రూ.11 లక్షల నగదు బహుమతులు

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** బతుకమ్మ, దసరా పండుగల నేప థ్యంలో టీఎస్ఆర్టీసీ నిర్వహిస్తున్న లక్కీ డ్రా బుధవారం నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ లక్కీ డ్రా ఈనెల 30 వరకు కొనసాగనుంది. టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనకాల పేరు, వారి ఫోన్ నంబరును రాసి వాటిని బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సులలో ప్రయాణికులు వేయాలి. బస్టాండ్లు, ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లలో మహిళలు, పురుషులకు వేర్వేరుగా డ్రాప్ బాక్సులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రీజియన్ కేంద్రంలో లక్కీ డ్రా నిర్వహించి 10 విజేతలను అధికారులు ఎంపిక చేస్తారు. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు రూ.11 లక్షల నగదు బహుమతులను సంస్థ అందించనుంది. ప్రతీ రీజియన్‌కు ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు మొత్తం 110 మందికి ఒక్కొక్కరికి రూ.9900 చొప్పున బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. బతుకమ్మ, దసరా పండుగలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు రాఖీ పౌర్ణమి మాదిరిగానే ఈ లక్కీ డ్రా సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరింది.

# బిజెవైఎం నేతలకు 10 సీట్లు కేటాయించండి

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బన్సాల్‌కు వినతి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులకు 10 టికెట్‌లను కేటాయించాలని జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్‌ను యువమోర్చా నేతలు కోరారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో సునిల్ బన్సాల్‌ను కలిసి వినతి పత్రం అందించారు. గడిచిన మూడున్నర సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల కోసం నిరుద్యోగుల కోసం ఎన్నో ప ఓరాటాలు చేసిన యువమోర్చా నాయకులను గుర్తించాలని, పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకులకు అవకాశం కల్పించాలన్నారు. అన్ని జిల్లాలో యువమోర్చా నాయకులు విద్యార్థుల కోసం, నిరుద్యోగు కోసం కొట్లాడి జైలుకుపోయిన ఉదాంతాలు ఉన్నాయన్నారు. యువకులకు బిజెపి అవ కాశాలు ఇస్తుందని దేశ వ్యాప్తంగా గతంలో జరిగిన ఎన్నో ఎ్దన్నికల్లో యువతను ప్రోత్సాహించి ఎన్నికల్లో అవకాశాలు కల్పించిందన్నారు. టికెట్‌లకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్టానికి సంబంధించిన నియమాకాల విషయంలో ఇటీవల జరిగిన టిఎస్‌పిఎస్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు సంబంధించి వ్యతిరేకంగా పోరాడి 16 రోజులు పాటు జైలుకు వెళ్లిన నాయకులు పార్టీ అవవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర యువమోర్చా నాయకులకు కార్యకర్తలకు పది టికెట్లు కేటాయించాలన్నారు.

# త్వరలో టిఎస్ఆర్టీసికి 1000 ఎలక్ట్రిక్ బస్సులు

**ఇప్పటికే గ్రేటర్ జోన్ 25 బస్సుల్లో పూర్తి స్థాయి ఆక్యుపెన్సీ**

**కొత్తగా ఇబ్రహీంపట్నం , జెబిఎస్ మధ్య 10 మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు**

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** కాలుష్య రహితంగా ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించాలన్న లక్ష్యంతో టీఎస్ఆర్టీసీ త్వరలో 1000 ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకోనుంది. రోజురోజుకూ పెరుగుతున్న డీజిల్ ధరలు సంస్థకు నిర్వహణపరంగా భారంగా పరిణమిం చడంతో ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకోవాలని టీఎస్ఆర్టీసీ గతంలో నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రయోగా త్మకంగా ఆర్టీసీ గ్రేటర్ జోన్‌లో గత నెల కొత్తగా 25 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను ప్రవేశ పెట్టింది. ఈ ఏసీబస్సులలో ప్రస్తుతం వంద శాతం వరకు ఆక్యుపెన్సీ రేషియో నమోదవుతోంది. వీటిలో 10 బస్సులు పుష్పక్ పేరుతో శంషాబాద్ విమానా శ్రయానికి నడుపుతుండగా, మిగిలిన బస్సులను బాచుపల్లి నుంచి వేవ్‌ర్యాక్, సికింద్రాబాద్ నుంచి వేవ్‌ర్యాక్ వరకు నడిపిస్తున్నారు. ఈ రెండు రూట్లలో టీఎస్ఆర్టీసీకి చెప్పుకోదగ్గ స్థాయిలో లాభాలు వస్తున్నాయి.

విద్యుత్ ఏసీ బస్సులు కావడంతో ఐటీ, బ్యాంకు, ఇతర రంగాలకు చెందిన ఉన్నత స్థాయి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ప్రయాణం సాగిస్తున్నారని ఇటీవల ఆర్టీసీ అధికారులు నిర్వహించిన సర్వే ద్వారా వెల్లడైంది. దీంతో ఈ విద్యుత్ బస్సుల గురించి ప్రత్యేక సిబ్బందిని నియమించి జోరుగా ప్రచారం చేస్తున్నారు.

ఇతర బస్సులతో పోలిస్తే విద్యుత్ ఏసీ బస్సులలో టికెట్ చార్జీలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయించారు. మొదటి స్టాపు నుంచి చివరి స్టాపు వరకు కేవలం రూ.50 నుంచి 60 వరకు మాత్రమే వసూలు చేస్తుండటంతో ప్రయాణికులు అధిక శాతం ఈ విద్యుత్ ఏసీ బస్సుల్లో ప్రయాణిం చేందుకు ఆసక్తి చూపు తున్నారు. కాగా, టీఎస్ఆర్టీసీ త్వరలో సమకూర్చుకోనున్న 1000 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులలో కేవలం 50 బస్సులను మాత్రం ఏసీగానే నడుపుతూ మిగతా వాటిని మాత్రం నాన్ ఏసీ బస్సులుగా నడపనున్నారు. మరోవైపు, తాజాగా ఇబ్రహీంపట్నం నుంచి జేబీఎస్ వరకు పది కొత్త మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఆర్టీసీ గ్రేటర్ జోన్ ప్రవేశపెట్టింది. వీటిలో ఇబ్రహీంపట్నం నుంచి ఐదు బస్సులు, జేబీఎస్ నుంచి ఐదు బస్సులు నడుపుతోంది. కేవలం 9 స్టాపులతో ప్రతీ 20 నిమిషాలకు ఒక సర్వీసు ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకున్నారు.

# సంగారెడ్డి జిల్లాలో కారు, బైక్ ఢీ

ఒకరి మృతి.. ముగ్గురికి గాయాలు

**కంగ్టి, అక్టోబరు 17, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని జమ్గి(కె) గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం రోడ్డుప్రమాదం జరిగింది. గ్రామ గేటువద్ద ఐచర్ వాహనం (ఎపి 39 విఎ 8849) అతి వేగంగా వచ్చి అదుపుతప్పి ఎపి 25 ఏజే 9236 హెచ్‌ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. కామారెడ్డి జిల్లా పిట్లం మండల పరిధిలోని చల్లర్గికి చెందిన పండరి తన భార్య వినోద, ఇద్దరు కుమారులు హర్షిత్, అనుషిత్‌లతో కలిసి బంధువుల ఇంటికి బైక్‌పై వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పండరి(35) అక్కడికక్కడే మృతి చెందగా వినోద, హర్షిత్, అనుషిత్‌లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రవళిక ఆత్మహత్య ఘటనలో శివరామ్ రాథోడ్‌పై కేసు నమోదు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన నిరుద్యోగ యువతి మర్రి ప్రవళిక ఆత్మహత్య కేసులో చిక్కడపల్లి పోలీసులు మంగళవారం ఒకరిపై కేసులు నమోదు చేశారు. అశోక్‌నగర్‌లోని బృందావన్ గర్ల్స్ హాస్టల్‌లో ప్రవళిక ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్న సంఘటన అనంతరం అర్ధరాత్రి వరకు బిజెపి, కాంగ్రెస్ నేతలతో పాటు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, డిసిసి అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్ పాటు వందలాది మంది నిరుద్యోగులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడంతో పెద్దఎత్తున ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. కాగా ఈ కేసు చేధించడంలో అలసత్వంగా వ్యవహరించినందుకుగాను ఇప్పటికే చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.నరేశ్ సస్పెండ్‌కు గురయ్యారు. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య వ్యవహారం అనంతరం సిఐ బాధ్యతగా వ్యవహరించలేదని ఉన్నతాధికారుల విచారణలో తేలడంతో నగర పోలీసు కమిషనర్ సందీప్ శాండిలియా సిఐ నరేశ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రవల్లిక ఆత్మహత్య అనంతరం జరిగిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు, నిరుద్యోగ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి అర్ధరాత్రి వరకు జరిపిన ఆందోళన సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడం, అనంతరం జరిగిన పరిణామాల విషయంలో సిఐ నిర్లక్ష్యంగా వహించడంతో పాటు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు రావడంతో ఆయనపై వేటు వేశారు. ఈ విధంగా వివిధ కోణాలలో ఈ సంఘటన సంచలనం కలిగించడంతో పోలీసులు రంగంలోకి దిగి ప్రవళిక ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఓల్డ్ మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలానికిచెందిన శివరామ్ రాథోడ్ పాత్రపై దర్యాప్తు ముమ్మరం చేసి అతడిపై పలు సెక్షన్‌ల కింద కేసులను నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శివరామ్ రాథోడ్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే అతడిని పట్టుకుని కేసులో పురోగతి సాధిస్తామని ఏసీపీ ఎ.యాదగిరి వివరించారు.

# ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫైనల్ ఫేజ్‌లో 527 మందికి సీట్ల కేటాయింపు

సీటు పొందిన వారు 21లోపు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన పీఈసెట్-2023 కౌన్సెలింగ్‌లో భాగంగా ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపును చేశారు. ఫైనల్ ఫేజ్‌లో 1331 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 527 సీట్లు కేటాయించినట్లు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1331 సీట్ల కోసం 626 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారిలో 527 మందికి ఫైనల్ ఫేజ్‌లో సీట్ల కేటాయింపు చేశారు. ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ నెల 9 నుంచి 11 వర కు దరఖాస్తులను స్వీకరించి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించారు. ఈ నెల 12న అర్హులైన అభ్యర్థుల లిస్టును ప్రకటించారు. వారికి వెబ్ ఆప్ష న్లకు ఈ నెల 12, 13 తేదిల్లో అవకాశం కల్పించారు. 14న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్స్ అవకాశం కల్పించారు. ఫేజ్-2 మరియు ఫైనల్‌ఫేజ్ సీట్ల కేటాయింపును మంగళవారం చేశారు. సీటు పొందిన విద్యార్థులు నేటి (బుధవారం) నుంచి 21 వరకు కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ప్రకటనలో తెలిపారు. మొదటి ఫేజ్‌లో 785 సీట్ల కేటాయింపు చేయగా.. వారిలో 488 మంది కాలేజీల్లో రిపోర్ట్ చేసినట్టు అధికారులు తెలిపారు.

# డిఎస్సీకి ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌కు నేడు తుదిగడువు

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) పరీక్షలకు తెలంగాణ స్టేట్‌బీసీ స్టడీ సర్కిల్ నుంచి ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో బీసీ స్టడీసర్కిల్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి నేడు(బుధవారం) తుది గడువని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయలేని వారు నేరుగా ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 040-27077929 నంబర్ లేదా 7780359322 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# జీవిత బీమా పాలసీల గోల్‌మాల్ వ్యవహారాల కేసుల విచారణపై సిఐడిలో వర్క్‌షాప్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో జీవిత బీమా పాలసీలకు సంబంధించిన గోల్‌మాల్ వ్యవహారాలు అనేకం వెలుగు చూడడం, ఈ తరహా కే సుల విచారణ అనేక మలుపులు తిరుగుతుండడంతో వీటన్నిం టిపై సిఐడి ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. బజాజ్ అలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు కూడా పాల్గొన్న ఈ వర్క్‌షాప్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐడి అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ జీవిత బీమా పా లసీలకు సంబంధించి వెలుగుచూస్తున్న అ క్రమాలపై విచారణాధికారులు అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు కేసుల విచారణను పరిశీలించుకుని, కొత్త అంశాల ను క్రోడీకరించుకోవాల ని, దీనివల్ల నేరగాళ్లు త్వరగా పట్టుబడేందుకు ఆస్కారం వుంటుందని ఆయన అన్నారు.

# తెలంగాణ సంస్కృతిని కొనసాగిద్దాం

- పిల్లలకు బతుకమ్మ పాటలను నేర్పిద్దాం
- జగిత్యాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కల్వకుంట్ల కవిత

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఎంతో ప్రత్యేక విశిష్టత కలిగిన తెలంగాణ పండుగలను సగర్వంగా చాటి చెబుదామని, మన సంస్కృతిని ఇలానే కొనసా గిద్దామని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ పండగలు, కళలు ఎప్పటికీ వర్థిల్లుతుండాలని అన్నారు. వందల సంవత్సరాల నుంచి బతుకమ్మ పండుగను విడవకుండా మన సంస్కృతిని కాపాడుతున్న ఘనత ఆడబిడ్డలకు దక్కుతుందని స్పష్టం చేశారు.మంగళవారం రోజున జగిత్యాలలో జంబిగద్దె నుండి ర్యాలీగా పాత బస్టాండ్‌లోని వివేకానంద స్టేడియం వరకు వైభవోపేతంగా జరిగిన బతుకమ్మ సంబరాల్లో కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి కచ్చితంగా ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. రాబోయే తరాల్లో బతుకమ్మ పాట పదిలంగా ఉండేందుకు పిల్లలకు బతుకమ్మ పాటలు నేర్పించాలని కోరారు. బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, భారత జాగృతి కార్యకర్తలను కవిత అభినందిం చారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో మహిళలకు బతుకమ్మ పెద్ద పండుగని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ,రాష్ట్ర ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ రాజేశంగౌడ్,జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



బతుకమ్మను ఎత్తిన ఎమ్మెల్సీ కవిత

# టినాబ్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా

రూ.3.5 కోట్ల విలువైన వెయ్యి కిలోల గంజాయి, రెండు వాహనాల జప్తు

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) మరో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠాను అరెస్టు చేసింది. ఈ సందర్భంగా మూడున్నర కోట్ల రూపాయల విలువచేసే వెయ్యి కిలోల గంజాయితో పాటు ఒక డిసిఎం, మరో కారును, నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి నాబ్ ఎస్పి సునీతా రెడ్డి మంగళవారం మీడియాకు వెల్లడించారు. కర్నాటకలోని బీదర్ జిల్లా విజయనగర్ తాండకు చెందిన సకరం రాథోడ్ (35) స్థానిక చక్కెర కర్మాగారంలో కార్మికుల సరఫరా కాంట్రాక్టర్. అంతకు ముందు పలురకాల చిన్నా చితక వ్యాపారాలు చేసి పెద్దగా లాభాలు గడించక పోవడంతో ఇతను లేబర్ కాంట్రాక్టర్‌గా కొనసాగుతున్నాడు. అయితే ఇందులో కూడా అంతంత మాత్రంగానే లాభాలు వస్తుండడం, ఇదే సమయంలో తన వద్ద పనిచేసే కార్మికుల్లో అనేక మంది గంజాయి వ్యసనపరులు కావడంతో రాథోడ్ వున్నట్లుండి పదేళ్ల క్రితం గంజాయి స్మగ్లర్‌గా అవతారం ఎత్తాడు. ఎపిలోని వైజాగ్ ఏజెన్సీతోపాటు ఒడిశాలోని మల్కన్ గిరి నుంచి గంజాయిని వాహనాల్లో పెద్ద మొత్తంలో తరలించి, అనంతరం దానిని చిన్న ప్యాకెట్లుగా మార్చి తన వద్ద పనిచేసే కార్మికులకు అధిక ధరలకు అమ్మసాగా డు. ఇదే సమయంలో బీదర్‌తో పాటు మహారాష్ట్రలో తనకు తెలిసిన ఇంకొందరికి వందల కిలోల గంజాయిని అమ్మసాగాడు.

ఈ క్రమంలో ఇతని ముఠాలో అనేక మం ది చేరడం, వెళ్లిపోవడం జరిగాయి. ఇతని ముఠాలో ప్రస్తుతం బీదర్‌కు చెందిన అహ్మద్ ఖాన్ (27) (ఇతను లారీ డ్రైవర్), దిగంబర్ రాము పవార్ (30) (ఇతను క్లీన ర్), మహారాష్ట్రలోని థానేకు చెందిన లోకల్ గంజాయి స్మగ్లర్ అజయ్ రామవ్‌తార్ చౌరాసియా అలియాస్ అర్జున్ (39)లు వున్నారు. కాగా గంజాయి స్మగ్లింగ్‌లో భాగ ంగా సకరం రాథోడ్ సంగారెడ్డి, ఉస్మానియా వర్శిటీ, పటాన్‌చెరు, వరంగల్‌లోని ధర్మసాగర్‌తో పాటు కర్నాటకలోని బంగీర పోలీసులకు చిక్కి జైలుకు కూడా వెళ్లాడు. అయితే అతను జైలుకు వెళ్లిన ప్రతీసారి బెయిలుపై బయటకురాగానే తిరిగి గంజాయి స్మగ్లింగ్ వైపే వుండసాగాడు. బంగీర పోలీసు స్టేషన్‌లో అరెస్టయి బెయిలుపై బ యటకు వచ్చిన తరువాత ఇతను ఒక డిసిఎం వాహనం కొని దానిని మల్కన్‌గిరి తరలించాడు. ఈ వాహనాన్ని అతని అనుచరులు అహ్మద్ ఖాన్, రాము పవార్, అ ర్జున్‌లు మల్కన్‌గిరికి తీసుకువెళ్లగా అక్కడ స్థానిక స్మగ్లర్లు ప్రత్యేక పద్దతిలో అంతకు ముందే సిద్దంగా వున్న డబ్బాలలో వెయ్యి కిలోల గంజాయిని నింపి, ఎవరికి అ నుమానం రాకుండా మంచిగా ప్యాకింగ్ చేశారు.

అనంతరం ఈ వాహనాన్ని అహ్మద్ ఖాన్, రాము పవార్, అర్జున్‌లు మల్కన్‌గిరి నుంచి ఎపి మీదుగా రాజమండ్రి వ రకు తీసుకురాగా అక్కడ రాథోడ్ ఒక కారులో వారిని కలిశాడు. అనంతరం 80 కిలోల గంజాయిని తన కారులో వేసుకున్నాడు. దీని తరువాత డిసిఎం వాహనానికి పైలట్ వాహనంగా రాథోడ్ ముందుగా వున్నాడు. అతను కారులో ముందుగా పోలీసుల కదలికలను గమనించేందుకు వెళ్లగా వెనకాల డిసిఎం వాహనంలో అహ్మద్ ఖా న్, రాము పవార్, అర్జున్‌లు రాసాగారు. ఇలా కారుతో పాటు డిసిఎం వాహనం శివార్లలోని బొల్లారం వద్దకు రాగా దీనిపై ముందుగానే సమాచారం వున్న టి.నాబ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ నేతృత్వంలోని పోలీసు బృందం, బొల్లారం పోలీసులు మంగళవారం ఉదయం దాడిచేశారు. వాస్తవానికి ఈ గంజాయి మహారాష్ట్రకు వెళ్లాల్సి వుంది. అయితే టి.నాబ్ దాడితో స్మగ్లింగ్ ముఠా పట్టుబడింది. ఈ సందర్భంగా నలుగురు స్మగ్లర్లతో పాటు డిసిఎం వాహనం, కారు, నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ఈ స మావేశం లో డిఎస్‌పి నర్సింగ్‌రావుతో పాటు ఇన్‌స్పెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఒకేరోజు వెయ్యి కిలోల గంజాయి పట్టుబడడం ఇటీవల కాలంలో ఇదే తొలి సారి. ఈ ముఠాను పట్టుకున్న టి.నాబ్ బృందాన్ని ఎస్పి సునీతా రెడ్డి అభినందించారు.




అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల నుంచి జప్తు చేసిన గంజాయిని మీడియాకు చూపుతున్న టినాబ్ ఎస్‌పి సునీతారెడ్డి. చిత్రంలో డిఎస్‌పి నర్సింగ్‌రావు, ఇన్‌స్పెక్టర్ రాజేష్ తదితరులున్నారు

# తెలుగునాట 19న 'లియో' రిలీజ్

## నిర్మాత సూర్యదేవర నాగవంశీ

దళపతి విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రం లియో.. సెవెన్ స్క్రీన్ స్టూడియో పతాకంపై లలిత్ కుమార్ నిర్మించిన ఈ సినిమాలో త్రిష, సంజయ్‌దత్, అర్జున్ సర్జా, గౌతమ్ వాసుదేవ్ మీనన్ నటించారు. ఈచిత్రం అక్టోబర 19న ప్రపంచ వ్యాప్తంగా అత్యంత భారీస్థాయిలోవిడుదల కానుంది.. ఈచిత్రం తెలుగు హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది.. లియో విడుదలకు సంబంధించి తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. తెలుగులో ఈనెల 19న ఉదయం ఏడు షోలతో ప్రారంభం అవుతుందన్నారు. తెలుగు టైటిల్ విషయంలో చిన్న సమస్య వచ్చిందని, తెలుగులోలియో టైటిల్‌ను ఒకరు రిజిస్టర్ చేసుకున్నారని, వారు మమ్మల్ని సంప్రదించకుండా నేరుగా కోర్టుని ఆశ్రయించారని, ఈ విషయం నాకు కూడ మీడియా ద్వారానే తెలిసిందన్నారు..టైటిల్ రిజిస్టర్ చేసుకున్నవారితోమాట్లాడుతున్నామని, సమస్య పరిష్కారం అవుతుందన్నారు. విడుదలలో ఎలాంటి మార్పు ఉండద న్నారు. అక్టోబర్ 19నే తెలుగులోకూడ లియో విడుదల అవుతుందన్నారు.



ఈసినిమా బాగుంటుందనే నమ్మకంతోనే తెలుగు హక్కులు తీసుకోవటం జరిగిందన్నారు. థియేటర్ల సమస్య లేదని, ఏ సినిమాకు తగ్గట్టుగా ఆ సినిమా విడుదల అవుతుందన్నారు. మేం నిర్మించిన వాతి (సార్) తమిళ్‌లో లలిత్‌కుమార్‌గారు విడుదల చేశారన్నారు.. ఆ సమయంలో ఏర్పడిన అనుబంధంతో ఇపుడు తెలుగులో మేం లియో చిత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు.. ఈ ఆదివారంలోపు హైదరాబాద్‌లో లియో వేడుక నిర్వహించాలని అనుకుంటున్నామని, లోకేష్ కనగరాజ్, అనిరుద్, త్రిషగార్లు హాజరుకానున్నారని తెలిపారు. 'గుంటూరు కారం' మొదటి పాట విడుదల ఎప్పుడనేది దసరా సమయంలో తెలియజేస్తామన్నారు.

# తగ్గేదేలే అంటూ 'పుష్ప'రాజ్ సందడి!

**పాన్‌ఇండియా యాక్షన్ ఎంటరటైనర్ 'పుష్ప' చిత్రానికి గానూ బన్నీ జాతీయ ఉత్తమ నటుడు పురస్కారాన్ని దక్కించుకున్నారు. 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా జరిగింది.**

దేశవ్యాప్తంగా పలు భాషలకు సంబంధించిన చిత్రాలు ఈ అవార్డులకు పోటీపడ్డారు.. ఈ అవార్డుల్లో తొలిసారి జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డును అందుకున్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ సతీసమేతంగా ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీలో అత్యంత భారీ స్థాయిలో అట్టహాసంగా జరిగిన అవార్డుల ప్రధానోత్స వం జరిగింది.. రాష్ట్ర పతి ద్రౌపది ముర్మ చేతులమీదుగా అవార్డుల ప్రదానం ఆకట్టు కుంది.. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీస్థాయిలోనిర్మించిన భారీ పాన్‌ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ పుష్ప. చిత్రానికి గానూ బన్నీ

**రాష్ట్రపతి చేతులమీదుగా జాతీయ ఉత్తమ నటుడు అవార్డు అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్**

**తెలుగు నటుడు జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపిక కావటం ఇదే తొలిసారి**

జాతీయ ఉత్తమ నటుడు పురస్కారాన్ని దక్కించుకున్నారు. దాదాపు 7 దశాబ్దాల తర్వాత తొలిసారి తెలుగు హీరోకి దక్కిన గౌరవం కావటంతో బన్నీ చరిత్ర సృష్టించారు.. బన్నీ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకోగా, మిమి.. సినిమాకు గానూ కృతిసనన్ ఉత్తమ నటి అవార్డుకు ఎంపికకు కారణం తెలిసిందే.. ఇక గంగూబాయి కలియావాడీ.. సినిమాకు గానూ ఆలియాభట్ కూడ ఉత్తమ నటి అవార్డుని దక్కించుకుంది. ఈ అవార్డుల్లో తెలుగు నుంచి రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ మూవీ అత్యధిక అవార్డుల్ని దక్కించుకున్న విషయం తెలిసిందే.. ఉత్తమ సంగీత దర్శకుడిగా పుష్ప సినిమాకు



గానూ దేవిశ్రీ ప్రసాద్ అవార్డును దకి ్కంచుకోగా, ఆర్ఆర్ఆర్ ఉత్తమ ప్రజాదరణ పొందిన పొందిన సినిమాతో పాటు పలు విభాగాల్లో అత్యధిక పురస్కారాల్ని సొంతం చేసుకుంది.. ఉత్తమ యాక్షన్ (కింగ్ సాలమన్), ఉత్తమ కొరియోగ్రఫీ (ప్రేమ్ రక్షిత్ నాటు నాటు), ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం విభాగంలో రాజమౌళి అవార్డును దక్కించుకున్నారు.. ఉత్తమ సంగీతంకు గానూ ఆర్ఆర్ఆర్ సినిమాకు కీరవాణి అవార్డుఅందుకున్నారు. ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్‌కు గానూ శ్రీనివాస మోహన్ అవార్డు సొంతం చేసుకున్నారు.. ఇలా ఆర్ఆర్ఆర్ కు ఆరు పురస్కారాలు దకా ్కయి..ఈసందర భ్ంగారెడ్ కార్పెట్‌పై బన్నీ తగ్గేదేలే అంటూ తనదైన స్టైల్లో పుష్ప డైలాగ్ చెప్పి అలరించారు.. దీనికి సంబం ధించిన వీడియోను మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేయగా అది నెట్టింట వైరల్ అవుతోది.. అంతేకా కుండా బన్నీ ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కా రం అందుకున్న వీడియో కూడ ప్రస్తుతం వైరల్‌గా మారింది.. రాజమౌళి మాట్లాడు తూ, నా తొలి చిత్రం లక్ష్యం .ప్రేక్షకుల కోసం సినిమాలు తీయటమే అన్నారు. అవార్డులు నాకు బోనస్ లాంటి వన్నారు. అయితే జాతీయస్థాయిలో అవార్డు రావటం అది కూడ ఆరు అవార్డులు గెలుచుకోవటం అంటే సినిమాలోని టెక్నీషియన్లు, వాళ్ల మూడేళ్ల శ్రమను గుర్తించినట్టే అన్నారు. చాలా చాలా సంతోషంగా ఉందన్నారు.

**ఈ వేడుకలో అల్లు అర్జున్ జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు అందు కుంటున్న సన్నివేశాన్ని బాలీవుడ్ హీరో రణ్‌బీర్‌కపూర్ తన ఫోన్‌లో సగటు ప్రేక్షకుడిలా బంధించటం, ఆ క్షణాల్ని సైలెంట్‌గా చూస్తూ అల్లు అరవింద్ మురిసిపోయి పుత్రోత్సా హంతో పొంగిపోయారు.**

# లార్జ్ స్కిల్ కథలు చేయాలని ఉంది

**మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ కృష్ణ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం టైగర్ నాగేశ్వరరావు.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పిస్తున్నారు. మయాంక్ సింఘానికి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటించారు. అక్టోబర్ 20న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యలోదర్శకుడు వంశీ కృష్ణ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

ప్రతి దర్శకుడికి ఒక బయోపిక్ చేయాలని ఉంటుంది.. నాయకుడు చిత్రం నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి మనసుకి దగ్గరైన చిత్రమది.. నేను చేసే చిత్రాల్లో ఒక బయోపిక్ చేయాలనుకున్నాను.. బయోపిక్స చాలా వరకూ క్రీడాకారులు, నాయకులు, సినీతారలపై ఉం టాయి.. అయితే బయోపికలో తెలియని కథనుకూడ చెప్పొచ్చు.. ఏదైనా కొంచెం యూనిక్‌గా చేయటానికి ఇష్టపడతాను.. టైగర్ నాగేశ్వరరావు అంటే అక్కడక్కడ తెలుసు.. ఆయన కథపై ఒక ఆసక్తి ఉంది.. ఆయన గురించి దాదాపు రెండేళ్లపాటు రీసెర్చ్‌చేశాం.. అపుడు చాలా విషయాలు తెలిశాయి.. ఆ పాత్ర నన్ను కూడ వదల్లేదు. టైగర్ నాగేశ్వరరావు మనకు తెలిసినంతవరకూ దొగే.. అయితే ఆయన ఇన్నర్ సోల్ ఎవరికీ తెలియదు.. అది సినిమాలో చూపించాలని పించిది.. టైగర్ నాగేశ్వరరావు అంటే ఒక ఎమోషన్. ఆయనకి మించిన ఎమోషన్ నేను చూడలేదు.. ఆయనలో రెండు షేడ్స్ ఉన్నాయి.. ఒక షేడ్‌లోచాలా



భయంకరమైన వ్యక్తి, మరో కోణంలోచాలా మనసున్న మనిషి.. ఈ రెండు కోణాలూ ఆయనలో తీవ్రంగా ఉంటాయి.. బయోపిక్స్ చేయటం కష్టం.. ఎందుకంటే సగం సమాచారం తెలిసిపోయి ఉంటుంది. తెలిసిన విషయాన్ని ఆసక్తికరంగా చెప్పటం అంత తేలిక కాదు.. అందుకే బయోపిక్‌ను ప్రేక్షకులు ఆసక్తిగా చెప్పటం కష్టంతో కూడున్న పని.. టైగర్ నాగేశ్వరరావు గురించి కూడ కొంత సమాచారం తెలుసు.. దాన్ని తెరపైచూస్తున్నపుడు ఎమోషనల్‌కనెక్ట్ చేస్తూ ఆసక్తిగా మలచటం ఒక సవాల్‌తో కూడుకున్నదే.. లార్జ్ స్కిల్ సినిమాల్లో హీరో, నిర్మాత అంత బలంగా నమ్మిన తర్వాత అంత ఒత్తిడి ఉండదు. రవితేజగారు చాలా కేర్ తీసుకున్నారు. ఇందులో చాలా మంచి నటులను తీసుకున్నాం.. హరీష్ , జీషు చాలా కొత్తగా కన్పిస్తారు. అందరూసొంత సబ్జెక్టు లా బిలీవ్ చేసి చేశారు.. బడ్జెట్ విషయానికొస్తే ఎక్కడా రాజీపడకూడదని, ముందే అనుకున్నాం.. అలాగే అనుకున్న సమయానికిపూర్తిచేయాలని భావిస్తాను.. హీరోయిన్ నుపూర్ విషయాని కొస్తే..దొంగతనాలు చేసిన బంగారాన్ని అమ్మటానికి ఒక చోటుకావాలి.. ఆ బెల్ట్‌ఓ చాలా మంది మార్వాడీలు వచ్చారు.. అలా ఓ మారా ్వడీ అమ్మాయితో టైగర్ నాగేశ్వరరావుకి అనుబంధం ఏర్పడుతుంది.. అదే నుపూర్ పాత్ర ..ఇది కల్పితం కాదు. టైగర నిజజీవిత కథలో ఉంది. ఆ పాత్రని నుపూర్ చాలా చక్కగా చేసింది. హేమలత లవణం గారి గురించి తెలుసు. అలాంటి పాత్రకు రేణదేశాయ్ గారైతే బాగుంటుందని అన్పించింది.. రేణుగారికి ఈ పాత్ర గురించి చెప్పిన తర్వాత రేణుగారికి చాలా నచ్చింఇ.. ఈ పాత్ర కోసం హేమలత కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడాను.. రేణుగారు ఆ పాత్రలో చాలా అద్భుతంఅ చేశారు. అభిషేక్ గారు నిర్మాతలా కాకుండా ఒక ఫ్యామిలీ మెంబర్‌గా ఉంటారు.. ఇంత పెద్ద సినిమా చేయాలంటే నమ్మకం కావా లి.. నాపై ఆ నమ్మకం వారికి ఉంది.. నాకు కావల్సి ంది సమకూర్చారు.. వారిసపోర్ట్ వలనే ఇంత గ్రాండ్‌గా వచ్చింది. భవిష్యత్‌లో లార్జ్ స్కిల్ కథలు చేయాలని ఉంది.. గొప్పగొప్ప కథలకు మన దేశం పుట్టిల్లు.. సరిగ్గా రీసెర్చ్ చేస్తేచెప్పటానికి చాలా మంచి కథలున్నాయి.. నెక్ట్స్ సినిమాలు కూడా లార్జ్ స్కిల్‌లో ఉంటాయి.

# అందుకే 'భగవంత్ కేసరి'లో నటించా



**నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'భగవంత్ కేసరి'. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ .. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించిది.. శ్రీలీల కీలకపాత్రలోకన్పించనుంది.. ఈచిత్రం అక్టోబర్ 19న విడుదల కానుంది. ఈనేపథ్యంలో కాజల్ అగర్వాల్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..మీకోసం....**

**ఈచిత్రంలో మీరు చేసిన కాత్యాయని పాత్ర ఎలా ఉంటుంది?**

కాత్యాయని ఒక సైకాలజిస్ట్. చాలా స్మార్ట్.. ఇంటెలిజెంట్ ..అలాగే నా పాత్ర చాలా సరదాగా ఉంటుంది.. నా పాత్రలో చాలా హ్యూమర్ ఉంటుంది.. ఈ పాత్ర చేస్తున్నపుడు చాలా ఎంజాయ్ చేశాను.

**ఈచిత్రం స్త్రీశక్తి, మహిళా సాధికారతను చాటే కథ అని తెలుస్తోంది.. ఇలాంటి కథలో భాగం కావటం ఎలా ఉంది?**

ఈ కథను ఎంచుకోవటానికి కారణ ం ఇదే.. భగవంత్ కేసరి కాన్సెప్ట్ చాలా నచ్చింది.. ఆడపిల్లని ధైర్యంగా పెంచటం, అలాగే మహిళా సాధికారత గురించి మాట్లాడే అవసరం ప్రస్తుత సమాజంలో ఉంది. మన సూపర్‌స్టార్స్ ఇలాంటి కథలు చెప్పటానికి ముందుకు రావటం చాలా ఆనందాన్ని ఇస్తుంది.. నా పాత్ర ఎలా ఉందో అని కాకుండా ఈ కథ చెప్పాలిసన అవసరం ఉందని చేసిన సినిమా ఇది.. ఇలాంటి మంచి సందేశం ప్రజల్లోకి వెళ్లాఇ.. అలాంటి ఓ గొప్ప సినిమాలో భాగం కావటం ఆనందంగా ఉంది.

**బాలకృష్ణతో వర్క్ చేయటం?**

బాలకృష్ణ చాఅల స్వీట్ అండ్ ఫ్రెండ్లీ. ఆయను గొప్ప సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఉంది. అన్నిటికంటే ముఖ్యంగా ఆయన చాలా నిజాయితీ గల మనిషి.. ఆయనతో వర్క్ చేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. మా మధ్య కొన్ని ఫన్నీ సీన్స్ ఉన్నాయి. ఆడియెన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**అనిల్ రావిపూడి డైరెక్షన్ స్టైల్ గురించి?**

అనిల్ రావిపూడి గారి సినిమాలను చాలా ఇష్టపడతాను.. ఆయన టైమింగ్స్, సెన్స్ ఆఫ్ డైరెక్షన్ చాలా బావుంటాయి.. ఎఫ్2, ఎఫ్3 సినిమాలను చాలా ఎంజాయ్ చేశాను.. భగవంత్ కేసరి లో ఆయన స్టైల్ వినోదం ఉంటూనే, ఒక బలమై సందేశం కూడ ఉంటుంది. ఇది తనకి చాలా ప్రత్యేక మైన సినిమా అవుతుంది.

**శ్రీలీతో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

శ్రీలీ చాలా టాలెంటెడ్ ..చాలా ఎనర్జిటిక్‌గా ఉంటుంది. సెట్స్‌లోచాలా యాక్టివ్‌గా ఉంటుంది. మంచి పాత్రలు చేయాలనే తపన తనలో ఉంది.. ఇందులోతను చేసిన విజ్జి పాప పాత్ర కథలో చాలా కీలకం.. కచ్చితంగా ఈ పాత్ర తనకి మంచి పేరు తీసుకొస్తుంది.. తనకు చాలా మంచి భవిష్యత్ ఉంటుంది..

**షైన్ స్క్రీన్ నిర్మాతల గురించి?**

హరీష్, సాహూ గార్లు చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్.. ఎక్కడా రాజీపడకుండా సినిమాను చాలా గ్రాండ్‌గా తీశారు.. షైన్‌స్క్రీన్స్ ప్రొడక్షన్‌లో పనిచేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది..

**కొత్తగా చేస్తున్న చిత్రాలు?**

సత్యభామ సినిమా పూర్తిచేయాలి.. అలాగే కమల్‌హాసన్‌గారి ఇండియన్2 లో చలా డిఫరెంట్ రోల్ చేస్తున్నాను. వీటితోపాటు మరికొన్ని ప్రాజెక్టులు కూడ ఉన్నాయి.

# నితిన్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'లో కీలకపాత్ర

హీరో నితిన్ తాజా చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. దర్శకుడు వక్కంతం వంశీ సినిమాను తెరకెక్కిస్తున్నారు. బ్యూటీ శ్రీలీల ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. సోమవారం ఈ సినిమాకు మేకర్స్ ఓస్పెషల్ అనౌన్స మెంట్ చేశారు. ఈచిత్రంలో ఓ కీలకపాత్రలో యాంగ్రీ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ నటిస్తు న్నారు.. ఎన్నో విలక్షణమైన పాత్రలతో మెప్పించి, పలువురి హృదయాల్లో నటుడిగా తనదైన స్థానాన్ని దక్కించుకున్న రాజ శేఖర్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ లో నటించటం ఆడియెన్స్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్ కానుందని అంటున్నారు. మంగళవారం ఆయన సెట్స్‌లోకి అడుగుపెట్టా రు. రాజశేఖర్‌కు టీం ఘనంగా స్వాగతం చెప్పింది.. క్యారెక్టర్ బేస్డ్ స్టోరీగా, కచ్చితంగా ఔట్‌అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను మెప్పిస్తుందని దర్శకుడు వక్కంతం వంశీ తెలిపారు. హేరిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రేష్ట్ మూవీస్, ఆదిత్య మూవీస్, అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# దీపావళికి 'జపాన్' సందడి



వరుస విజయాలతో దూసుకు పోతున్న హీరోకార్తి ప్రస్తుతం జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వంలో అవుట్ అండ్ అవుట్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'జపాన్' చేస్తు న్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు ప్రభ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన జపాన్ గ్లింప్స్‌కు ట్రెమండస్ స్పందన వచ్చింది. ఈ పాన్‌ఇండియా ఎంటరటైనర్‌ను దీపా వళికి విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. రిలీజ్ పోస్టర్‌లో కార్తి ఒక చేతిలో గన మరో చేతిలో గ్లోబ్‌తో స్టన్నింగ్ లుక్‌లో కన్పించారు. మేకర్స్ త్వరలోనే టీజర్‌ను విడుదల చేస్తామని తెలిపారు. ఈచిత్రంతో కార్తీ సరసన అనూఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోంది..సునీల్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రంలో ప్ర ముఖ సినిమాటో గ్రాఫర్ విజయ్ మిల్లన్ తొలిసారిగా నటిస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# 'రాక్షస కావ్యం' కు అనూహ్య స్పందన

కంటెంట్ బాగున్న సినిమాలు తప్పకుండా సక్సెస్ అవుతాయని ప్రూవ్ చేసింది 'రాక్షస కావ్యం'. అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్‌రెడి , కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటించారు.. గరుడప్రొడక్షన్స్, పింకో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్స్‌లో దాము రెడ్డి, శింగనమల కల్యాణ్‌నిర్మించారు. నవీన్‌రెడ్డి, వసుందర దేవి సహనిర్మాతగా వ్యవహరించారు..



శ్రీమాన్ కీర్తి దర్శకత్వం వహించారు.. ఈ నేపథ్యంలో సక్సెస్‌మీట్‌ను యూనిట్‌నిర్వహించింది.. నిర్మాత దాముడ్డి మాట్లాడుతూ, మా చిత్రానికి ప్రేక్షకుల స్పందన బాగుందన్నారు. రోజురోజుకీ కలెక్షన్లు పెరుగుతున్నాయన్నారు. ఈ స్పందన చూసి డిస్ట్రిబ్యూటర్స కూడ మరో 30 థియేటర్లను పెంచారన్నారు. ఈచిత్రంతో ఆర్టిస్టులు, యూనిట్‌కు మంచి పేరు దక్కుతోందన్నారు. హీరో అన్వేష్ మైఖేల్ మాట్లాడుతూ,తెలంగాణ, ఎపిలో థియేటర్ల నుంచి ఫీడ్ బ్యాక్ బాగుందన్నారు.. థియేటర్ల సంఖ్య పెరుగుతోందన్నారు. దర్శకుడుమాట్లాడుతూ, ఇప్పటి దాకా మీరంతా ఇస్తున్న సపోర్ట్‌కు థాంక్స్ అన్నారు. ప్రతిఒక్కరం ప్రాజెక్టును నమ్మి పనిచేశామన్నారు. మంచి సక్సెస్ ఇచ్చిన ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు.

# అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించాం: 'అన్వేషి' నిర్మాత గణపతిరెడ్డి

విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం అన్వేషి.. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈమూవీని నవంబర్ రెండో వారంలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. నిర్మాత గణపతిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్వేషి మూవీ ట్రైలర్‌నువిడుదల చేశారు. వరలక్ష్మి శరత్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్మాత గణపతిరెడ్డి మాట్లాడుతూ, నిర్మాతగా ఇదే మా తొలి చిత్రం అన్నారు. నా భార్యపేరున బ్యానర్‌ను స్టార్ట్‌చేశానన్నారు. అన్వేషి అందరికీ నచ్చుతుందన్నారు. హీరో, హీరోయిన్లు, ఇతర నటీనటులు చక్కగా నటించారని అన్నారు. చిన్న



సినిమా కాదని మేకింగ్ కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాలేదన్నారు. చాలా సినిమాలను నిర్మించాలనే ఇక్కడకు వచ్చానన్నారు. కార్యక్రమంలో నాగి, చైతన్య ప్రసాద్, కోప్రొడ్యూసర్ హరీష్ రాజు, కో ప్రొడ్యూసర్ శివన్‌కుమార్, వరలక్ష్మీశరత్‌కుమార్, బసిరెడ్డి, లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ దుర్గేష్, సిమ్రాన్ గుప్తా, చైతన్ భరద్వాజ , చిత్ర దర్శకుడు విజె ఖన్నా, అనన్య నాగళ్ల, హీరో విజయ్ దరణ్ దాట్ల తదితరులు మాట్లాడారు.

## నేటి అలంకరణ

# శ్రీ మహాలక్ష్మీదేవిగా దుర్గమ్మ



"లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్ష లబ్ద విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియాం"

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 4వ రోజున శుక్రవారం కమలాలను రెండు చేతులతో ధరించి, వరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ, ఇరు దిశలా గజరాజులు సేవిస్తుండగా శ్రీమహాలక్ష్మీ రూపంలో అమ్మవారు దర్శమిస్తారు. మహాలక్ష్మీ దేవి సర్వమంగళకారిణి. ఐశ్వర్యప్రదాయిని. అష్టలక్ష్ముల సమిష్టి రూపమే మహాలక్ష్మి. ఈ తల్లి క్షీరాబ్ధి పుత్రిక. చంద్రుని సహోదరి. శ్రీహరి పట్టపురాణి. దోలాసురుడనే రాక్షసుడ్ని సంహరించిన దేవత. శక్తిత్రయంలో ఈమె మధ్య శక్తి. ఈ దేవిని ఉపాసిస్తే ఫలితాలు శీఘ్రంగా కలుగుతాయని పురాణాలు చెపుతున్నాయి. 'యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ స ంస్థితా' అంటే అన్ని జీవులలోను ఉండే లక్ష్మీ స్వరూపమే దుర్గాదేవి అని చండీసప్తశతి చెబుతోంది. కాబట్టి శరన్నవరాత్రులలో మహాలక్ష్మీదేవిని పూజిస్తే సర్వమంగళ మాంగల్యాలు కలుగుతాయి.

**అలంకారం :** అమ్మవారిని నెమలి పింఛం వర్ణం లేదా నీలి రంగు వర్ణం పట్టుచీరతో అలంకరిస్తారు. **మంత్రం:** ""ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మి స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. ఎరుపు రంగు పూలతో, లక్ష్మీ స్తోత్రాలు పఠిస్తూ లక్ష్మి యంత్రాన్ని పూజించాలి.

**నైవేద్యం:** శ్రీమహాలక్ష్మీదేవి అమ్మవారికి పూర్ణాలు నివేదన చేయాలి.

–భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

## నేడు అట్ల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఐదవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను నాలుగు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** వరిపిండితో చేసిన అట్లు

# అనాథలకు అమ్మగా, విద్యార్థులకు టీచరమ్మగా..



**జీవితంలో ఓ అసంతృప్తి దానికి దూరమవ్వడానికి సేవను మార్గంగా ఎందచుకున్నారు నిర్మలా మరళి. నలుగురికీ సాయపడటంలో ఉన్న ఆనందం అర్థమయ్యాక దాన్నో అలవాటుగా చేసుకున్నారు. మతిస్థిమితం లేని పిల్లలకు, అనాథలకు అమ్మగా, విద్యార్థులకు టీచరమ్మగా.. అమసరాన్ని బట్టి ఆయా పాత్రల్లోకిందిగిపోతున్నారు. తన సేవా ప్రయాణం. ఆవిడ మాటల్లోనే..**

మాది అనంతపురం డిప్లొమా పూర్తికాగానే 1999లో పెళ్లి చేసేశారు. మావారు పురుషోత్తమ మురళీకృష్ణ నిర్మాణ రంగంలో ఉన్నారు. నేను చదివింది సివిల్ ఇంజినీరింగ్ విభాగమే కావడంతో పైచదువులకు ప్రోత్సహించారు. ఆయన సహకారంతోనేఎంటెక్ వరకూ చదివా. అన్ని విషయాలూ అంతే సాఫీగా సాగిపోతే జీవితమెందుకు అవుతుంది? పెళ్లై ఏళ్లు గడుస్తున్నా పిల్లలు కలగలేదు. బాధ, అసంతృప్తి కమ్మేశాయి. దీనికితోడు చుట్టూ ఉన్నవాళ్ల నుంచి సూటిపోటి మాటలతో బయటపడటానికని ఓ స్వచ్ఛంద సంస్థలో వలంటీర్‌గా చేరా. మతిస్థిమితం లేని, ఆటిజం లక్షణాలున్న పిల్లలు అక్కడ ఆశ్రయం పొందేవారు. ఉదయం వెళితే సాయంత్రం వరకూ అక్కడే! వారితోనే ఉండేదాన్ని. దాంతోపాటు వీలు కుదిరినప్పుడల్లా చిన్నచిన్న సేవా కార్యక్రమాలూ చేస్తుండేదాన్ని. అవన్నీ చాలా సంతృప్తినిచ్చేవి. ఆ చిన్న పిల్లల ప్రేమో, వాళ్ల తల్లిదండ్రుల ఆశీర్వాదమో తెలియదు కానీ.. పెళ్లైన ఏడేళ్లకు 2006లో బాబు పుట్టాడు. నేను చేసిన సేవకు ప్రతిఫలమే ఈ అదృష్టానికి కారణమనుకున్నా. అందుకే వాటిని కొనసాగించాలని నిర్ణయించుకున్నా.

బాబు పుట్టేనాటికి ఇంజినీరింగ్ మాత్రమే చేశా. అందుకే భారీగా సేవా కార్యక్రమాలు చేయడం నా ఉద్దేశం కాదు. నా ఆర్థిక పరిస్థితికి తగ్గట్టుగా వీలైనంత వరకూ సాయమందించాలనుకున్నా. అందుకోసమే ఉద్యోగంలోనూ చేరా. తెలిసిన వారు ఆపదలో ఉన్నా. ఆర్థిక సాయం అవసరమైనా సాధ్యమైనంత సాయమందించడానికి ప్రయత్నించేదాన్ని. ఉద్యోగం చేస్తూనే ఎంటెక్ చేశా. పూర్తయ్యాక స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా చేరాను. ఆ సమయంలో నా డిపార్ట్‌మెంట్‌లో సెమిస్టర్‌కి ఇద్దరు చొప్పున పేద విద్యార్థులను ఎంపిక చేసుకుని వారి చదువు పూర్తయ్యే వరకు ఆర్థిక సాయం అందించాను. సింగిల్ పేరెంట్ ఉన్న, ఆర్థికంగా వెనకబడిన వారిని ఎంచుకుంటా. వారంతా ఇప్పుడు మంచి స్థానాల్లో ఉన్నారు. మా దగ్గర బిసి, ఎస్సీ హాస్టళ్లలో పిల్లలకు చదువులో సాయం అవసరమనిపించింది. నా విద్యార్థులను పోగుచేసి వారితో వాళ్లకు ట్యూషన్లు చెప్పించేదాన్ని. ఇప్పటికీ దాన్ని కొనసాగిస్తున్నా. వాళ్లకి ఉన్నత చదువులు, ఇతర విషయాల్లో ఏమైనా సాయం అవసరమైతే చేస్తుంటా. నేను చేస్తున్న సేవను గమనించి బయట నుంచి విరాళాలూ మొదలయ్యాయి. పేదలకు అవసరమైన నిత్యావసర వస్తువులు వగైరా అందిస్తుంటా. వీరి సమాచారం ఇచ్చేవారికి నేను పంచేది హుండీలో డబ్బుతో సమానం. అవసరం అన్నవాళ్లకే వెళ్లాలి అని చెబుతా. వీటన్నింటినీ సరైన దారిలో వినియోగించడానికి వేదిక అవసరమని నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశా.

**కరోనాతో కొత్తదారి....** సొంత డబ్బుతో 18 మందిని చదివించా. లాక్‌డౌన్‌లోనూ పేదలు, ఉపాధి కోల్పోయిన వారికి ఆహారం అందించా. ఆ సమయంలో మా వారూ కొవిడ్ బారిన పడ్డా సేవల్ని కొనసాగించా. నెలకు సరిపడా సరకులు స్వయంగా ప్యాకింగ్ చేసి పంపేదాన్ని. పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు, గ్రంథాలయాల ఏర్పాటు చేస్తున్నా. ప్రస్తుతం నెలకు సుమారు రూ. 60 వేల వరకూ ఖర్చు చేస్తున్నా. విరాళాల కన్నా సొంతంగా పెట్టేదే ఎక్కువ. కరోనా సమయంలో ఓ యువతి ఇంటికొచ్చింది. తను సినిమా థియేటర్‌లో స్వీపర్. పని లేక పస్తులతో నా దగ్గరకొచ్చింది. సాయం చేయగానే కాళ్లమీద పడిపోయింది. పుట్టినిల్లు కూడా లేని తనను అమ్మలా ఆదుకున్నానని ఏడుస్తూ చెప్పింది. అప్పుడొచ్చిందే పుట్టినిల్లు ఆలోచన. నా సేవా పరిధిని మరింత విస్తరించే ఆలోచన కలిగించిందీ ఘటన. ఒంటరి మహిళలకు ఆశ్రయమిస్తూ వారికి నచ్చిన దాంట్లో శిక్షణిప్పించి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేలా చేయడం ఉద్దేశం. భవనం ప్రస్తుతం నిర్మాణంలో ఉంది. సేవకు ఆటంకమని ఉద్యోగం మానేశా. పిహెచ్‌డి కూడా పూర్తైంది. మావారి సంస్థలో సాయం చేస్తున్నా. బదులుగా ఆయన్నుంచి కొంత తీసుకుంటా. వేడుకల సమయంలో ఆయనిచ్చినవీ, అమ్మావాళ్లు బంగారం కొనుక్కోమనిచ్చిన వాటినీ ట్రస్టుకే కేటాయిస్తా. డబ్బు, వస్తువులు, అన్నదానం.. ఇవే కాదు వృద్ధాశ్రమాలు, పేద అమ్మాయిల్లో ధైర్యం నింపుతుంటా. ఆత్మహత్యల వరకూ వెళ్లినవారిని కాపాడటం సంతృప్తినిచ్చే విషయం. మోటివేషనల్ క్లాసులూ తీసుకుంటుంటా. బ్లడ్ క్యాంప్‌లు నిర్వహించే పనిలోనూ ఉన్నా. ఇంత చదివీ.. ఇలాంటి కార్యక్రమాలెందుకు, ఉద్యోగం చేస్తే డబ్బులొస్తాయి కదా అంటుంటారు. వాళ్లతో.. నాకు ఒక్కడే బాబు. ఇంకొకరు పుడితే ఇద్దరికీ ఖర్చు చేయాలి. ఈ సేవా కార్యక్రమాలే నా రెండో బిడ్డని జవాబిస్తా. నా నుంచి సాయం పొందిన వారిని కోరేదొకటే తీసుకున్న సాయాన్ని వాళ్లకు వీలైనట్లుగా ట్యూషన్లు చెప్పడం, ఆశ్రమాలకు వెళ్లి గడపడం.. ఇలా తోచిన విధంగా సాయపడమనే !



# మెడ నొప్పికి నివారణోపాయం



**నలభై యేళ్లు దాటిన స్త్రీలలో చాలామంది మెడ, నడుము, తుంటి నొప్పులతో అవస్థ పడటం చూస్తుంటాం. ఇలాంటి సమస్యలుంటే శలభాసనాన్ని ప్రయత్నించి లబ్ధి పొందండి.**

**ఎలా చేయాలి...** బోర్లా పడుకోవాలి. ఊపిరి మెల్లగా తీసుకుని వదులుతుండాలి. పాదాలను వంచకుండా తిన్నగా ఉంచాలి. బరువును ఎక్కడో ఒకచోట కేంద్రీకరించకుండా శరీరమంతా పరచుకునేట్లు చూడండి. నుదురు కూడా కింద ఆనించి, రెండు కాళ్లూ దగ్గరగా పెట్టుకోవాలి. రెండు చేతులూ శరీరానికి దగ్గరగా తిన్నగా ఉంచి, అరచేతులను తొడల కింద పెట్టుకోవాలి. ఇప్పుడు మెల్లగా రెండు కాళ్లూ ఒకేసారి పైకి లేపాలి. కాళ్లను ఎంతవరకూ పైకి లేపగలిగితే అంతవరకూ లేపి, పది నుంచి ముప్పై క్షణాల వరకు అలాగే ఉండేందుకు ప్రయత్నించండి. ఇలా మూడు నుంచి ఆరుసార్లు చేయండి.

**ప్రయోజనాలు...** ఈ అసనం వల్ల నడుం కింది భాగానికి దృఢత్వం చేకూరుతుంది. నడుం నొప్పి రాదు. తొడల కండరాలకు బలం చేకూరుతుంది. తుంటి నొప్పి తగ్గుతుంది. ఈ నొప్పులు లేనివాళ్లు చేస్తే భవిష్యత్తులో రాదు. పొత్తికడుపు వద్ద చేరిన కొవ్వు తగ్గుతుంది. వెన్నెము దృఢమవుతుంది. కండరాలు బలపడతాయి. మెడ భాగానికి బలం చేకూరి మెడనొప్పి రాదు.

ఎవరు చేయకూడదు? నడుము, వెన్ను నొప్పులు మరీ ఎక్కువగా ఉన్నవారు, వెన్నెముక బెదిరినవారు శలభాసనం చేయకూడదు. ❑

# జీన్స్ వేస్తున్నారా ?



కొంతమంది అమ్మాయిలు ఏ సీజన్‌లోనైనా జీన్స్ ధరించడం మానరు. వారానికి నాలుగైదు రోజులు డెనిమ్ దగ్గరకు వెళ్లకుండా ఉండలేరు. ఇటువంటి డెనిమ్ గర్ల్స్ కోసంకొన్ని చిట్కాలు చెబుతున్నారు. నిపుణులు జీన్స్ ధరించినప్పుగడల్లా కొత్తగా కనిపించేదెలాగో వివరిస్తున్నారు.

**యాక్సరీస్..** జీన్స్‌తో జత కట్టే అవుట్‌ఫిట్‌కు యాక్సరీస్ మ్యాచింగ్ కుదరాలి. అప్పుడే అన్నీ కలిపి ప్రత్యేకంగా కనిపిస్తాయి. స్టైలిష్ బ్యాగు, నడుముకు మ్యాచింగ్ బెల్ట్, చెవులకు, చేతులకు ధరించే సింపుల్ సిల్వర్ జ్యువలరీ ఈ తరహా దుస్తులకు ఇట్టే నప్పుతాయి. మీ జీన్స్‌కు క్యాజువల్ లుక్ వచ్చేసినట్లే. బ్రాండెడ్ జీన్స్‌పూ తెలుపు లేదా లేతవర్ణం టాప్, దీనిపై బటన్స్ పెట్టకుండా వదులుగా వదిలేసే ప్రింటెడ్ సమ్మర్ షర్ట్ ధరించాలి. మెడలో సిల్వర్ లాకెట్ ఉన్న సన్నటి గొలుసు, టోట్ బ్యాగుతోపాటు సన్‌గ్లాసెస్ వేసుకొని చూడండి. దాంతోపాటు మీ షూస్ ముదురు వర్ణంలో ఉన్నా ఫరవా లేదు. మీకు గ్రాండ్ లుక్ వచ్చేసినట్లే.

**పాదరక్షల ఎంపికలో..** జీన్స్ ధరించేటప్పుడు పాదరక్షలు సాదాగా ఉన్నట్లే కనిపిస్తూ మిమ్మల్ని ప్రత్యేకంగా నిలపాలి. సందర్భానికి తగినట్టుగా బూట్ల ఎంపిక ఉండాలి. క్యాజువల్ లుక్ కనిపించాలంటే రెగ్యులర్ ఫిట్ జీన్స్‌తో లోఫర్స్ లేదా స్నీకర్స్ ఎంనిక బాగుంటుంది. ఇండో వెస్ట్రన్ లుక్ కోసం స్కిన్నీ బ్రాండెడ్ జీన్స్, ఖోలాపురీస్ నప్పుతాయి. ఆఫీస్‌కైతే స్లిమ్-ఫిట్ జీన్స్, బ్లాక్ మ్యూల్స్ సరిపోతాయి. సాయంకాలం పార్టీకి బూట్‌కట్ లేదా స్కిన్నీ బ్రాండెడ్ జీన్‌తో హీల్స్ అదిరిపోతాయి. నలుపు వర్ణ ఇష్టమైన వారికి బ్లాక్ జీన్స్‌పై గులాబీ లేదా లేత ఆకుపచ్చని వర్ణం టాప్ ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. కొందరికి టైట్ జీన్స్ వేసుకోవడం ఇష్టం ఇటువంటివారు ట్రెండీగా కనిపించాలంటే దీనిపై వదులైన టాప్ వేసుకోవాలి. నాజూకుగా ఉండాలంటే మాత్రం బిగుతైన టాప్‌ను మ్యాచింగ్ చేసుకుంటే చాలు. వీటిపై టైట్ బూట్లు సరిపోతాయి. ❑

# బరువు తగ్గించే అపరాజిత టీ



అపరాజిత పూలు.. వీటినే శంఖం పువ్వులు అంటారు. పీ ఫ్లవర్ టీ అని కూడా అంటారు. దీనిని ఆయుర్వేదంలో విరివిగా వాడుతుంటారు. వీటితో టీ కాచుకుని తాగడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయట. వాటిని మనం ఓసారి చూసేద్దామా..

❖ ఇది జీవక్రియను మెరుగుపరచ డంలో సాయపడుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

❖ రక్తంలోని చక్కెర స్థాయులను నియంత్రించ డంలో సాయ పడుతుంది. మధుమేహం ఉన్నవారికి, వచ్చే అవకాశంఉన్న వారికీ ప్రయోజనకరంగా ఉంటుంది.

❖ దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ని నిరోధిస్తాయి. ఒత్తిడిని కూడా తగ్గిస్తాయి.

❖ వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గిస్తాయి.

ఈ టీని తాగడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ❑

# సానుకూలంగామెలుగుతూ..

**ఉద్యోగినులకు ఇంటా బయటా పనిభారంతో ఇబ్బంది అన్న సంగతి తెలిసిందే. ఆ ఒత్తిడి ఆందోళనగా మారితే అది ప్రత్యక్షంగానో పరోక్షంగానో భాగస్వామితో విభేదాలకు దారితీసే ఆస్కారముంది. అలాకాకుండా ఉండాలంటే సానుకూలంగా మెలుగుతూ సమస్యలను పరిష్కరించుకోమని హితవు చెబుతున్నారు ఫ్యామిలీ కౌన్సెలర్లు. కొన్ని సూచనలు కూడా చేశారు. పాటించి చూడండి.**

❖ ముందుగా మీ పని సులువులేమిటో అన్వేషించి ఆచరణలో పెట్టండి. అప్పుడు త్వరగా అలసిపోరు. ఇక రెండోది భర్త నుంచి సాయం తీసుకోండి.



❖ ఇంటిపట్టునే ఉండే మహిళలు పనులన్నీ సొంతంగా చేసుకోవడమే తప్ప భర్త, పిల్లలకు చెప్పడం తక్కువ అందువల్ల మీ భర్తకు ఇంటి పనులు చేతకాకపోవచ్చు లేదా చేయాలనే ఆలోచన రాకపోవచ్చు.అలాంటప్పుడు నిష్టూరాలు, కోపతాపాలు పడేకంటే మీరొక్కరే చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా అలసిపోతున్న సంగతి విడమర్చి చెప్పండి. అందులోని కష్ట మేంటో తప్పకుండా అర్థమవుతుంది. అందాకా అలవాటు లేదు కనుక మొదట చిన్ని చిన్న పనులే అప్పగించండి.

❖ ఇంకొందరు పెళ్లయిన కొత్తలో మొహ మాటంతో పనులన్నీ ఒంటరిగా చేసుకుపోతారు. దాంతో అదే అలవాటుగా కొనసాగుతుంది. కనుక ముంగుతానే పనులను పంచుకుంటే సంసారం సాఫీగా సాగుతుంది.

❖ పనులు చేతకాకున్నా, చెడగొట్టినా విసుక్కుని లేదా వెక్కిరించి వదిలేయకుండా అర్థమయ్యేలా చెప్పండి. మీలా చేయలేదనో, మెల్లగా చేస్తున్నారనో వంకలు పెట్టొద్దు. సతమత మవుతూ ఒక్కరే చేసుకునే కంటే ఎంతో కొంత భారం తగ్గిందని సంతోషించండి. ❖ కూరగా యలు తరిగివ్వడం, పిల్లలకు తినిపించడం లాంటి నులు చేసినప్పుడు 'నేను చేయడం లేదా.. ఇది మామూలే' అనుకోకుండా మెచ్చుకోండి. కృతజ్ఞత తెలియజేయండి. అది మరింత చేసేలా ప్రేరేపిం స్తుంది.

❖ ఇంటా బయటా సమస్యలు ఎదురైతే మనసులోనే ఉంచుకుని కుమిలిపోయే బదులు భాగస్వామితో పంచుకోండి. ఒంటరిగా కంటే ఇద్దరు కలిసి ఆలోచించినప్పుడు పరిష్కారం సులువుగా లభిస్తుంది. అంత కంటే ముందు ఊరట, ఓదార్పు దొరుకుతాయి. ❑

# ఆందోళన పని పట్టేయండి !



తరచూ హార్మోనుల్లో వచ్చే మార్పులకు తోడు.. రోజువారీ పనుల్లో ఆలస్యం, అన్నింటినీ పక్కాగా చేయాలన్న తాపత్రయం.. మనకు ఆందోళన కలిగించే విషయాలెన్నో ! వాటికి బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు మంచి ప్రత్యామ్నాయమంటున్నారు నిపుణులు.

**1. దీర్ఘశ్వాస ...** రెండు చేతుల్నీ ఛాతిపై ఉంచండి. కాస్త తలపైకి ఎత్తి కళ్లు మూసుకొని ముక్కుతో దీర్ఘశ్వాస తీసుకొని నోటి ద్వారా వదలండి. ఇలా కొన్ని సార్లు చేస్తే చాలు. ఎక్కడైనా ఏ సమయంలోనైనా తేలిగ్గా చేయగలిగే ఈ వ్యాయామం ఆందోళన నుంచి త్వరగా ఉపశమనాన్ని కలిగిస్తుందట. కూర్చొని, నిల్చొని, పడుకొని ఎలాగైనా దీన్ని ప్రయత్నించొచ్చు.

2. ఫోకస్ చేస్తూ.. కడుపు ఉబ్బేలా గుండెల నిండా గాలిపీల్చాలి. నెమ్మదిగా నోటితో శ్వాసను బయటకు వదలాలి. ఆ సమయంలో మీ దృష్టంతా పొట్ట పరిమాణం మారడంపైనే ఉండాలి. వేరే ఆలోచనలైమైనా వస్తున్నా దీనిపైనే దృష్టి పెట్టాలి. మనసు తేలిక పడేంతవరకూ, గుండె వేగం సాధారణ స్థితికి చేరేవరకూ దీన్ని కొనసాగించాలి. దేనీమీదా ఫోకస్ పెట్టలేకపోతున్నా అనిపించినా దీన్ని ప్రయత్నించొచ్చు. దీన్ని కూర్చొనైనా, పడుకొనైనా చేయొచ్చు.

**3. రెండింటినీ..** నేలపై పడుకోవాలి. ఒక చేతిని గుండెపై, మరో చేతిన పొట్టపై ఉంచాలి. దీర్ఘశ్వాస తీసుకొని కొంచెంసేపు గాలిని బంధించి ఉంచాలి. తర్వాత నెమ్మదిగా వదులుతూ ఒకసారి పొట్ట కదలికలను గమనిస్తే, మరోసారి ఛాతి పొంగడం, సాధారణ స్థితికి రావడంపై దృష్టిపెట్టాలి. ఇది ఊపిరితిత్తుల సామర్థ్యాన్నీ మెరుగుపరుస్తుందట. ఒక్కోసారి అనుకోని భయం, ఆందోళన ఊపిరి ఆడనివ్వనట్లుగాచేస్తుంది. అప్పుడిది బాగా పనిచేస్తుంది. ఇవన్నీ సాధారణ ఆందోళనను దూరం చేస్తాయి. ఆ స్థాయి దాటి రోజువారీ కార్యకలాపాలు, నిద్రకు భంగం కలిగించడం, ప్రతికూల ఆలోచనలను పెంచడం వంటి తీవ్ర పరిస్థితులు కనిపిస్తే మాత్రం వైద్యులను సంప్రదించడం తప్పనిసరి. ❑

# ఈ కాలంలో ఆస్తమా సమస్యా?

వర్షకాలంలో చాలామందిని వేధించే సమస్య ఆస్తమా. వాతావరణంలో మార్పులతో శ్వాసకోశ వ్యాధులు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉబ్బసం అటాక్ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మారుతున్న సీజన్‌లో ఆస్తమా రోగులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు చెబుతారు. లక్షణాలను సకాలంలో గుర్తిస్తే ఆస్తమాను నివారించుకోవచ్చు.

**ఇలా చేస్తే దగ్గు, జలుబు ఈజీగా తగ్గుతుంది...**

చిటికెడు పసుపును నీళ్లలో వేసి మరిగించి ఆ ఆవిరిని రోజుకి పదిసార్లు పట్టాలి. పాలు, మిరియాలు పొడి పసుపు కలిపి మరిగించి రాత్రి పడుకునే ముందు తాగి, ముక్కు ముఖానికి విక్స్



వేపరబ్ పట్టించి దుప్పటి తలమీద వరకు కప్పుకుని పడుకుంటే ఉదయం లేవగానే ఎంతో రిలీఫ్‌గా ఉంటుంది. ఆకుల రసం తేనెతో కలిపి తీసుకుంటే జలుబూ గొంతు నొప్పి దగ్గు త్వరగా తగ్గుతాయి.


**జలుబు లేకపోయినా పొడి దగ్గు.. ఎందుకు? ....**

శరీరంలో నీరు సరిపోక ఒంట్లో వేడి చేసినప్పుడు ఇలా దగ్గు వస్తుంది. ఇలా వచ్చే దగ్గు వెంటనే తగ్గదు. కానీ ఉప్పు నీళ్ల గొంతుదాకా పుక్కిలించడం, మిరియాల కషాయం, లేదా వెచ్చటి తెనె, నిమ్మరసం కలిపిన నీరు లాంటివి కొంత ఉపశమనాన్ని కలిగించవచ్చు. ఇక దాహం వేసినప్పుడల్లా అశ్రద్ధ చేయకుండా శరీరానికి సరిపడా నీళ్ల తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**ఉబ్బసం వ్యాధిని అదుపులో పెట్టుకోవడం ఎలా... ?**

కొన్ని రకాల పండ్లు, కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఉబ్బసం వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు. విటమిన్ సి, ఈ, బెటాకెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, మెగ్నీషియం, సెలీనియం, ఒమేగా 2 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే ఆహారాలను తీసుకోవడం ద్వారా ఉబ్బసం వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు. కోడిగుడ్లు, పాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. వీటితో పాటు పాలకూర వంటి ఆకుకూరలను రోజువారి ఆహారంలో చేర్చుకోవాలి. ❑

## చెలి చిట్కా



కొన్ని చుక్కల వెనిగర్‌ను పొడివస్త్రం పై తీసుకొని ముఖం, మెడ, చేతులకు రుద్దండి దుమ్ము, ధూళి తొలగి చర్మం మృదువుగా మారుతుంది.



నగరిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీల ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న ఎపి మంత్రి రోజా

## నగరిలో తొలిసారిగా రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు శ్రీకారం: మంత్రి రోజా

**నగరి, అక్టోబరు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు క్రీడాకారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి రోజా అన్నారు. నగరి మంత్రి కార్యాలయంలో రాష్ట్ర స్థాయిలో తొలి సారిగా నిర్వహించనున్న 8వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల ఆహ్వాన పత్రికలను మంగళవారం మంత్రి రోజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించడంతో పాటు వారిని వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా నాలుగేళ్లుగా ఏపీ సీఎం కప్, జగనన్న క్రీడా సంబరాలు, సాప్ క్రీడా పోటీలు, రోజా ఛారిటబుల్ ట్రస్టు క్రీడా పోటీలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు అంటూ ఎన్నో పోటీలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. నగరిలోని కేవీకే మైదానంలో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను తొలి సారిగా ఈ నెల 22వ తేదీ నుంచి 24 తేదీ వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఈ పోటీలకు హాజరవుతారని అన్నారు. ఆంధ్ర, రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు ఇక్కడ నిర్వహించే పోటీల్లో ఎంపికయ్యే క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి.బాలాజీ, ఉపాధ్యక్షులు డి.గోపి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వి.సురేష్‌బాబు, నగరి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్, పీడీలు ఎన్.ఆర్.మణి, శ్రీనివాసతేజ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చేయడమే ఏకైక అజెండా

### కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆగమ్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చేయాలనే ఏకైక ఎజెండాతో తాము హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల బరిలో నిలిచామని కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమ్‌రావు తెలిపారు. ఈమేరకు మంగళవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫ్యానల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తరపున సెక్రటరీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన తమ ప్యానల్‌లోని మిగతా సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆగమ్‌రావు మాట్లాడుతూ సుమారుగా 90ఏళ్ల హెచ్‌సిఏ చరిత్రలో జిల్లాలకు చెందిన ఒక్కవ్యక్తికూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదని చెప్పారు. అలాంటిది తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు చెందిన తనకు సంఘంలో ముఖ్యమైన పదవికి పోటీ చేసే అవకాశం వచ్చిందన్నారు. హైదరాబాద్‌కు ధీటుగా జిల్లాల్లోనూ క్రికెట్ టోర్నమెంట్లు అభివృద్ధి చేయాలనేది తమ ప్యానెల్ ఆకాంక్ష అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో ప్రతిభావంతులు ఉన్నారని, వారిని వెలికి తీయాలంటే జిల్లాల్లో విరివిరిగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించాలని, అందులో గుర్తించి ప్రతిభావంతులకు నాణ్యమైన శిక్షణ అందించాలని, ఇవన్నీ చేయాలంటే జిల్లాల్లో క్రికెట్ మైదానాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.
ప్లేయర్ల ఎంపికలో నిష్పక్షపాతంగా వ్యవహరించడం, అక్రమాలు, అవినీతికి తావులేకుండా క్రికెటర్ల ప్రతిభకు పట్టం కట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న టోర్నమెంట్లు ఏమాత్రం సరిపోవడం లేదని, వర్థమాన క్రికెటర్లు ఎన్ని ఎక్కువ మ్యాచ్‌లు ఆడితే అంత రాటుదేలుతారని అందుచేత మరిన్ని క్రికెట్ టోర్నీలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. తమ ప్యానెల్‌ను గెలిపించి హెచ్‌సిఏ అభివృద్ధి చేసేందుకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న అనిల్‌కుమార్, దల్జిత సింగ్, బసవరాజు, మహేంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో మెరిసిన తెలుగు తేజం.. రియా

### జిమ్నాస్టిక్స్‌లో స్టేట్ ఛాంపియన్

### 3 బంగారు. 1 కాంస్య పతకంతో సత్తా



రియా అత్యుత్తమ ప్రదర్శన

**హిందూపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** కర్ణాటకలో మన తెలుగుతేజం రియా జిమ్నాస్టిక్స్‌లో విజయ దరహాసం చేసింది. జిమ్నాస్టిక్స్ స్టేట్ లెవల్ సిఎం కప్ ఛాంపియన్ షిప్ సాధించి విజయభేరి మోగించింది. కర్ణాటక రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ సిఎం కప్ ఛాంపియన్‌షిప్ 2023 పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ వైసిపి ముఖ్యనేత చల్లాపల్లి బాబురాజేంద్రప్రసాద్‌రెడ్డి (బాబురెడ్డి), ఉమాశ్రీల కుమార్తె 7వ తరగతి చదువుతున్న రియా ఈ అద్భుతమైన ఘనతను సాధించింది. జీవితంలో ఏదైనా సాధించాలన్న తపన, అంకితభావం వుంటే విజయం నీ వెంట వుంటుందనడానికి అత్యద్భుతమైన ఈ ప్రదర్శన ఉదాహరణగా చెప్పవచ్చు. బెంగుళూరులోని నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న రియా తన విద్యతో పాటు తనకెంతో ఇష్టమైన జిమ్నాస్టిక్స్‌పై ఎంతో ఆసక్తి పెంచుకుంది. దాదాపు మూడేళ్లుగా జిమ్నాస్టిక్స్-ఆర్టిస్టిక్‌లో శిక్షణ పొందుతోంది. గత ఏడాది నేషనల్ లెవెల్ సబ్ జూనియర్ అండర్-12 విభాగంలో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించగా అందులో కర్ణాటక తరుపున రియా ప్రాతినిథ్యం వహించడంతో ఆ రాష్ట్రం నేషనల్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది దసరా ఉత్సవాల సందర్భంగా మైసూరులో ఈనెల 11 నుండి 14వతేదీ వరకు చాముండి విహార్ స్టేడియంలో రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు నిర్వహించారు. ఓపెన్‌ఏజ్ క్యాటగిరి కింద జరిగిన ఈ పోటీల్లో బెంగుళూరు డివిజన్, కల్బుర్గి డివిజన్ తుంకూరు డివిజన్ తదితర డివిజన్ల నుండి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పోటీల్లో కల్బుర్గి డివిజన్ తరుపున మహిళల విభాగం నుండి బరిలో దిగిన రియా సీనియర్ క్రీడాకారుల కన్నా అత్యున్నత ప్రదర్శనతో పైచేయి సాధించి క్రీడా విశ్లేషకులను సైతం సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఆర్టిస్టిక్‌లో ఫ్లోర్, అనివాన్ బార్ విభాగాల్లో గోల్డ్ మెడల్లు, వాల్ట్ నందు కాంస్య పతకం సాధించింది. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలవడంతో మరో బంగారు పతకం కూడా ఆమె సొంతమైంది. 13 ఏళ్ల వయసులోనే ఈ ఘనత సాధించడం మన ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి కూడా ఎంతో గర్వకారణమని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



సాధించిన 4 పతకాలతో రియా

## రసవత్తరంగా హెచ్‌సిఏ ఎన్నికలు

### బరిలో నాలుగు ప్యానల్స్.. పోటీలో నిలిచిన హేమాహేమీలు

### జగన్మోహన్‌రావు ప్యానెల్‌కు కెటిఆర్, హారీష్‌రావు, కవితల మద్దతు




**హైదరాబాద్ :** ప్రతిష్టాత్మకైనమైన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలకు రంగంసిద్ధమైంది. అక్టోబర్ 20న హెచ్‌సిఏ ఎన్నికలు జరుగున్నాయి. సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ ఎల్.నాగేశ్వర్‌రావు ఏకసభ్యకమిటీ పర్యవేక్షణలో ఈఎన్నికలు జరగన్నాయి. ఈసారి ఆరుపోస్టులకోసం పోటీ జరగనుండగా నాలుగు ప్యానల్స్ బరిలో దిగాయి. భారత మూజీ క్రికెటర్లు శివలాల్- అర్షద్ ఆయూబ్ ,జగన్మోహన్‌రావు ప్యానెల్‌ల మధ్య గట్టిపోటీ ఉంది. బరిలో మరో రెండు ప్యానల్‌లు ఉన్నా ఈరెండింటిపైనే అందరి దృష్టి నిలిచింది. జగన్మోహన్‌రావుకు అధికార బిఆర్‌ఎస్ పార్టీనుంచి మంత్రుల కెటిఆర్, హారీష్‌రావు, ఎంఎల్‌సిత మద్దతు ప్రకటించారు. ఇక బిజెపి నేత వివేక్ వెంకటస్వామి ప్యానల్ కూడా హెచ్‌సిఏ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరిక్షించుకోనుంది. అలాగే శివలాల్ ప్యానల్‌కు హైదరాబాద్ క్రికెట్‌పై గట్టిపట్టుంది. శివలాల్, అర్షద్‌లు ఇప్పటికే హెచ్‌సిఏలో పలు కీలక పదవులు నిర్వహించారు. దీంతో ఈసారి కూడా తమఫ్యానెల్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**బరిలో నిలిచిన హేమాహేమీలు ..**

హెచ్‌సిఏ ఎన్నికల్లో మొత్తం ఆరు పదవులకోసం ఎన్నికలు జరుగుతుండగా ..నాలుగు ప్యానల్‌లు బరిలో నిలిచాయి. అధ్యక్ష పదవికోసం అరిసనపల్లి జగన్మోహన్‌రావు, అమర్‌నాథ్, డాక్టర్ కె.అనిల్‌కుమార్, పి.ఎల్ శ్రీనివాస్, ఉపాధ్యక్ష పదవికోసం సి.బాబురావు, గుండాల శ్రీనివాస్‌రావు, పి.శ్రీధర్, సర్దార్ దల్జీత్‌సింగ్, కార్యదర్శి పదవికోసం,దేవరాజ్, హరినారాయణరావు, భాస్కర్, ఆగమ్‌రావు, సంయుక్త కార్యదర్శి పదవికోసం చిట్టి శ్రీధర్, నోయల్ డేవిడ్, సతీష్ చంద్ర శ్రీనివాస్‌రావు, సంజీవ్‌రెడ్డి, గెరార్డ్‌కర్, మహేంద్ర కౌన్సిలర్ పదవికోసం వాల్టర్, అన్సార్, అహ్మద్ ఖాన్, సునీల్ కుమార్, వినోద్‌కుమార్‌లు పోటీ పడుతున్నారు.

**జగన్మోహన్‌రావుకే ఛాన్స్. ?**

హెచ్‌సిఏ ఎన్నికలోన్ల బిఆర్‌ఎస్ మద్దతుతో పోటీపడుతున్న జగన్‌మోహన్‌రావుకు గెలుపు అకకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. హెచ్‌సిఏలోని మెజార్టీ క్లబ్‌లు ఆయనే మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. మంత్రులు కెటిఆర్, హారీష్‌రావు, ఎంఎల్‌సి కవితకు ఇప్పటికే మద్దతు ప్రకటించడంతో ఆయన ధీమాతో ఉన్నారు. కాగా శుక్రవారం జరగనున్న ఎన్నికల్లో 173మంది తమ ఓటు హాకు వినియోగించుకోనున్నారు. సాధారణ మెజార్టీ సాధించాలంటే 87ఓట్లు అవసరం. హెచ్‌సిఏ ఓటర్ల జాబితాలో 40 ఇన్స్టిట్యూషన్స్, 9జిల్లాల అసోసియేషన్లు, 15మంది అంతర్జాతీయ క్రికెటర్లు ఉన్నారు. కాగా ప్రభుత్వ సూచనల మేరకు హెచ్‌సిఏ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే అనవాయితీ వస్తుంది. ఈసారి ఇనిస్టిట్యూషన్లు జగన్మోహన్‌రావుకే మద్దతుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. దీంతో అధ్యక్ష రేసులో జగన్మోహన్‌రావు అందరికంటే ముందంజలో ఉన్నారు.

## టిసిఎస్ ఉద్యోగులకు డ్రెస్ కోడ్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ఉద్యోగులు ఇంటి నుంచి పని చేసే విధానానికి ప్రముఖ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టిసిఎస్) స్వస్తి పలికింది. ఈ మేరకు ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా సమాచార మిచ్చింది. దీంతో సెప్టెంబర్ 1 నుంచి సిబ్బంది కార్యాలయాల నుంచి పనిచేయనున్నారు. ఈ తరుణంలో సిబ్బంది ధరించే దుస్తుల విషయంలో మరిన్ని ఆదేశాలు జారిచేసింది. వర్క్ ఫ్రం హోం ముగింపు పలికిన టిసిఎస్, తాజాగా ఉద్యోగులకు మరోసారి మెయిల్స్ పంపింది. ఆఫీస్‌కి వచ్చే ఉద్యోగులు ఎట్టి పరిస్థితుల్లో సంస్థ సంప్రదాయాన్ని మరువకూడదని గుర్తుచేసింది. ముఖ్యంగా వేషధారణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ (సిహెచ్‌ఆర్ఒ) మిలింద్ లక్కడ్ ఉద్యోగులకు పంపిన మెయిల్స్‌లో పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టిసిఎస్ వాటాదారులు సంస్థ సంప్ర దాయాలను గౌరవించేలా ఈ నిర్ణయం తీసుకుంటాం. డ్రెస్ కోడ్ పాలసీలో భాగంగా సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో సరైన వస్త్రధారణ ఉండేలా మార్గదర్శకత్వం చేస్తున్నట్లు లక్కడ్ తెలిపారు. ఈ సందర్భంగా నా సహచరు లు దాదాపు రెండేళ్ల పాటు ఇంటి వద్ద నుంచే పని చేశారు. ఇప్పుడు కార్యాలయాల నుంచి పనిచేయడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అదే సమయంలో క్లయింట్ల ఉద్యోగులు డ్రెస్ కోడ్ గురించి స్పష్టత ఇచ్చేలా లక్కడ్ ఉద్యోగులు మెయిల్స్ చేశా రంటూ పలు నివేదికలు వెలుగు లోకి వచ్చాయి. ఉద్యోగుల కోడ్ విషయానికి వస్తే పురుషులు తప్పనిసరిగా ఫుల్-స్లీవ్డ్ షర్టులతో టక్ చేసు కోవాలి. మహిళా ఉద్యోగులు సోమవారం నుంచి గురువారం వరకు సెమినార్‌లు, క్లయింట్ మీటింగ్‌లలో బిజినెస్‌ఫార్మల్స్ తప్ప నిసరి. శుక్రవారం హాఫ్ స్లీవ్ షర్టులు, టర్టిల్‌నెక్, ఖాళీ చొక్కాలు,




చినోలు, కుర్తీ, సల్వార్‌లను మాత్రమే అనుమతిస్తు న్నట్లు నివేదికలు హైలెట్‌చేశాయి. ఉద్యోగుల డ్రెస్ కోడ్ నిబంధనలపై టిసిఎస్ యాజమాన్యం అధికారిక ప్రకటన ఇవ్వాల్సి ఉంటుంది.

## నాలుగు బ్యాంకులకు ఆర్‌బిఐ ఫైన్




**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గత కొన్ని రోజులుగా నియమాలను అతిక్రమిస్తున్న బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడం, భారీ జరిమానా విధించడం వంటివి చేస్తోంది. ఈ నేపథ్యంలో భాగంగా తాజాగా మరో నాలుగు బ్యాంకులకు జరిమానా విధించింది. ఆర్‌బిఐ ఫైన్ వేసిన బ్యాంకుల జాబితాలో గుజరాత్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, నాగరిక్ సహకారి బ్యాంకు లిమిటెడ్, మరకపురా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ అండ్ ది సెవలియా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ఉన్నాయి. గుజరాత్‌లోని అహ్మదాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహి స్తున్న 'గుజరాత్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంకు' డిపాజిట్ ప్లేస్‌మెంట్స్‌కు సంబంధించి మాత్రమే కాకుండా, క్యాష్ రిజర్వ్ రేషియో మెయింటెనెన్స్‌కు సంబంధించి రూల్స్ పాటించనందుకు ఆర్‌బిఐ రూ.4.50 లక్షలు ఫైన్ వేసింది. గుజరాత్‌లోని బాబ్రా కేంద్రంగా పని చేస్తున్న నాగరిక్ సహకారి బ్యాంకుకు కూడా రూ.2 లక్షలు జరిమానా విధించింది. బ్యాంకింగ్ రెగ్యులేటరీ యాక్ట-1949 లోని కొన్ని ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉల్లంఘించిన కారణంగా ఈ ఫైన్ వేసినట్లు తెలుస్తోంది. ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉల్లంఘించడం, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌కు పంపాల్సిన నగదును పంపకపోవడం వల్ల మరకపురా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ది సెవాలియా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులకు ఆర్‌బిఐ రూ.50వేలు జరిమానా విధించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను పాటించకపోవడమే ఫైన్ వేయడానికి ప్రధాన కారణమని ఆర్‌బిఐ స్పష్టం చేసింది.

## ఎంఐయుఐకి షావోమి గుడ్‌బై

**చైనా, అక్టోబరు 17:** చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ షావోమీ ఫోన్లు వాడే వారందరికీ ఎంఐయుఐ సుపరిచితమే. ఎంఐ, రెడ్‌మీ, సిరీస్ ఫోన్లతో పాటు పోకో ఫోన్లలోనూ ఈ యూజర్ ఇంటర్‌ఫేస్ ఉంటుంది. యేళ్లుగా ఎంఐ ఫోన్లు వాడే వారు వేరే ఫోన్లకు షిఫ్ట్ అవ్వలేకపోవడానికీ ఓ విధంగా ఈ యూఐనే కారణమని అంటుం టారు. అలా దీనికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇప్పుడు ఎంఐయుఐకి షావోమి గుడ్‌బై చెప్తోంది. దాని స్థానంలో కొత్తగా హైపర్ ఓఎస్‌ను తీసుకొస్తోంది. షావోమి ఫోన్లలో ఇకపై హైపర్ ఓఎస్ తీసుకొస్తున్నట్లు కంపెనీ వ్యవస్థాపకుడు, సిఇఒ లీజున్ పేర్కొన్నారు. యేళ్ల శ్రమకు ఫలితమని ఈ హైపర్ ఓఎస్ అని చెప్పారు. త్వరలో తీసుకురాబోయే షావోమి 14 సిరీస్ స్మార్ట్‌ఫోన్లలో హైపర్ ఓఎస్‌ను అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి చైనాకు మాత్రమే పరిమితమైనప్పటికీ, భవిష్యత్‌లో చైనా వెలుపల కూడా ఈ ఓఎస్‌ను పరిచయం చేయను న్నారు. దశలవారీగా షావోమీ ఫోన్లలో వీటిని తీసుకు రానున్నారని తెలుస్తోంది. ఎంఐయుఐ స్థానే కొత్త ఓఎస్‌ను షావోమి డెవలప్ చేస్తోం దంటూ లీకులు వచ్చాయి. ఇప్పుడు పేరు ప్రకటించారు. షావోమి ఫోన్లలో ఎంఐయుఐను ఏళ్లుగా మెరుగుపరుస్తూ వస్తోంది. తొలి తరం యుఐతో పోలిస్తే ఇప్పటికీ ఎంతో తేడా కనిపిస్తుంది. అయితే కొన్నాళ్లుగా వస్తున్న అప్‌డేట్స్‌లో చెప్పుకోదగ్గ మార్పులు కనిపించడం లేదు. మరోవైపు ఒప్పో కలర్ ఓఎస్, వివో ఫన్‌టచ్ ఓఎస్ షావోమికి పోటీనిస్తు న్నాయి. శాంసంగ్ కూడా తన వన్ యుఐతో యూజర్ల ను ఆకట్టుకుంటోంది. దీంతో యుఐపరంగా భారీమార్పుల కు శ్రీకారం చుట్టేందుకు హైపర్ ఓఎస్‌తో షావోమి సిద్ధమైంది.

## జిసిసి కంపెనీలపై టెక్కీల ఫోకస్..

**ముంబై, అక్టోబరు 17:** ప్రస్తుతం దేశీయ టాప్ టెక్ కంపెనీలైన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ అతిపెద్ద ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు కష్టకాలంలో ఉద్యోగుల తీరు కూడా పెద్ద తలనొప్పిగా మారిందని దేశీయ ఐటి సేవల సంస్థలు వాపోతున్నాయి. ఇండియన్ టెక్ కంపెనీలు ప్రస్తుత గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జిసిసి) వల్ల కొత్త సమస్యలు ఎదుర్కొంటు న్నాయి. బహుళజాతి కంపెనీల భారతీయ డెలివరీ కేంద్రాల ఉనికి పెరుగుతోంది. అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉన్న సమయంలో భారతీయ ఐటి సేవల కంపెనీలు ఇటీవల జీతాల పెంపును ఆలస్యం చేయడం, వేరియబుల్ వేతనాలను తగ్గించడం, ప్రమోషన్లను నిలిపివేయ డం వంటి చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో టెక్కీలు వేరే ఉద్యోగాలు వెతుక్కుంటూ జిసిసి కంపెనీలకు చెక్కేస్తున్నారు. భారత్ టెక్ కంపెనీలు వ్యాపార పరిస్థితుల కారణంగా కొతనత నియామకాలను నిలిపివేసిన తరుణంలో ఉన్న టెక్కీ లు హ్యాండ్ ఇచ్చేస్తు న్నారు. ప్రస్తు తం భారత దేశంలోని జిసిసి కంపెనీల్లో 16.8 లక్షల మంది పని చేస్తున్నారు. ఈ సంఖ్య 2026 నాటికి రెట్టింపు అవుతుం దని అంచనాలు చెబు తున్నాయి. ఈ క్రమంలో కొత్త జిసిసి శాఖలు ప్రారంభంతో పాటు ఉన్న వాటి విస్తరణ కూడా కొనసాగు తోంది. ఈ అవకాశాన్ని దేశీయ టెక్కీలు సరైన సమయంలో అందిపుచ్చుకునేం దుకు ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థలకు స్వస్తి చెబుతున్నారు. ఈ క్రమంలో టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ లలో 4-10 యేళ్ల అనుభవం ఉన్న ఐటి ఉద్యోగులు 30-40శాతం జీతాల పెంపుతో జిసిసి కంపెనీలకు మారుతు న్నారు. దీంతో ఉద్యోగుల అట్రిషన్ రేటు పెరుగుతూ కొత్త ఉద్యోగుల నియామకానికి కంపెనీలు ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. హెచ్‌సిఎల్, ఇన్ఫోసిస్ డిసెంబర్ త్రైమాసికంలో తమ ఉద్యోగులకు జీతాల పెంపును అందిస్తామని చెప్పాయి. సెప్టెంబర్‌లో ఐటి సేవల కంపెనీల మొత్తం ఆదాయంలో జీతాల ఖర్చుల వాటా 56.6 శాతంగా ఉంది.



## వాణిజ్యం

## తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు

**ముంబై, అక్టోబరు 17:** గాజా సరిహద్దుల్లో కాల్పుల విరమణకు బాటలు పడిన వేళ ఆందోళనలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో 10 రోజుల వరుస ర్యాలీకి బ్రేక్ పడింది. 22 క్యారెట్ల పసిడి ధరలు 10 గ్రాములకు రూ.150 మేర తగ్గాయి. దీంతో చెన్నైలో రూ.55,150, ముంబైలో రూ.54,950, ఢిల్లీలో రూ.55,100, కోల్‌కతాలో రూ.54,950, బెంగళూరులో రూ.5,950, కేరళలో రూ.54,950, వడోదరలో రూ.55 వేలు, జైపూర్‌లో రూ.55,100, కోయంబత్తూరులో రూ.55,150, సూరత్‌లో రూ.55 వేలు, మంగళూరులో రూ.54,950, నోయిడాలో రూ.55,100, నాసిక్‌లో రూ.54,980 వద్ద కొనసాగుతున్నాయి. ఇక 24 క్యారెట్ల బంగారం ధరలు 10గ్రాములకు రూ.160తగ్గాయి. ఈ క్రమంలో చెన్నైలో రూ.60,160, ముంబైలో రూ.59,950, ఢిల్లీలో రూ.60,100, కోల్‌కతాలో రూ.59,950, బెంగళూరులో రూ.59,950, కేరళలో రూ.59,950, వడోదరలో రూ.60వేలు, జైపూర్‌లో రూ.60,100, కోయంబతూరులో రూ.60,160, సూరత్‌లో రూ.60వేలు, మంగళూరులో రూ.59,950, నోయిడాలో రూ.60,100, నాసిక్‌లో రూ.59,980గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్లు రూ.54,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,950గా ఉన్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల పసిడి ధర రూ.54,950గా ఉండగా, 24 క్యారెట్ల పసిడిధర రూ.59,950గా ఉన్నాయి. ఇక వెండి ధర రూ.500 తగ్గి కేజీకి రూ.77 వేలుగా కొనసాగుతున్నాయి.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూలసంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మరింత విస్తరించే అవకాశాలు లేవనే సంకేతాలు కూడా సూచీలకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 261.61 పాయింట్లు పెరిగి 66,428.09 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 79.75 పాయింట్లు పెరిగి 19,811.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.26 వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐటిసి, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటామోటార్స్, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేరు ఇంట్రాడేలో రెండు శాతానికి పైగా లాభపడింది. చివరికి 0.84 శాతం పెరిగి రూ.1,542 వద్ద నిలిచింది. సెప్టెంబరు త్రైమాసిక ఫలితాలను టాటా మెటాలిక్స్ మంగళవారం ప్రకటించింది. నికర లాభం మూడొంతులు పెరిగి రూ.44.16 కోట్లకు చేరింది. కంపెనీ షేరు 0.75శాతం పెరిగి రూ.958.10 వద్ద నిలిచింది. పెన్నంట్ టెక్నాలజీస్‌లో బజాజ్ ఫైనాన్స్ 26శాతం వాటాలను కొనుగోలు చేయనుంది. కంపెనీ షేరు 0.77శాతం పెరిగి రూ.8,097.50 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.